T-86

No. 23

# వ్యవసాయిక సమస్య

Nandyala Sreenivasa Reddy
EX- ... 9604121
P.P.O. No. M.H.A.F. ...
CAMP IN CHARGE & EX-...
Hyderabad Special Screening Committee
For Freedom Fighters
Constituted by the Govt of India

335.43
లెనిన్ - వ్యవసా
2234

లెనిన్
స్టాలిన్
మావో
చైనా కమ్యూనిస్టుపార్టీ

SC NED
09/01/2020

# వ్యావసాయిక సమస్య

★

లెనిన్, స్టాలిన్, మావో, చైనా కమ్యూనిస్టుపార్టీ

★

ప్రజాశక్తి బుక్‌హౌస్
కారల్‌మార్క్స్ రోడ్ (ఏలూరురోడ్), విజయవాడ - 2

ప్రచురణ నెం 146
తృతీయ ముద్రణ 1983 జూలై

వెల : రు. 3–75

ముద్రణ
ప్రజాశక్తి ప్రెస్,
విజయవాడ – 2

# విషయ సూచిక

లెనిన్ . 7

చైనా వ్యవసాయ సంస్కరణలు . 18

హునాన్ రైతు పోరాటం
— మావో . 59

మూడు ప్రధాన మూల వివాదాలు
— స్టాలిన్ . 94

Nandyala Sreenivasa Reddy
(EX M I
PPO No MHAFF 960412
CAMP IN CHARGE
Hyderabad Special Commission
Fo F
Constituted by

# ఉపోద్ఘాతం

'వ్యవసాయంలోనూ, పరిశ్రమల్లోనూ ఉత్పత్తిశక్తులకు సంకెళ్లుగా తయారైన ఫ్యూడల్, అర్థఫ్యూడల్ అవశేషాలను విశేషంగా తుడిచిపెట్టడానికిగాను రైతాంగ ప్రయోజనాలకు ఉపయోగపడే విధంగా తీవ్రమైన వ్యవసాయ సంస్కరణలను తీసుకొనిరావడమనే కర్తవ్యమే ఫ్యూడల్ వ్యతిరేక, సామ్రాజ్యవాద వ్యతిరేక జనతా ప్రజాస్వామిక విప్లవం నిర్వహించవలసిన ప్రప్రధానమైన ప్రథమ కర్తవ్యం దీనితోబాటు మన గ్రామాలను యుగయుగాలుగా వెనుకబడిన స్థితికి కట్టుబడివుండేట్లు చేసే పెట్టుబడిదారీ సమాజానికి ముందున్న అవశేషాలైన కులం తదితర సాంఘిక వ్యవస్థలను నిర్మూలించడంద్వారా మన సాంఘిక వ్యవస్థలో తీవ్రమైన సంస్కరణలను తీసుకొని రావడానికి పూనుకోవాలి. అయితే సాంఘికవ్యవస్థలో అలాంటి సమూలమైన సంస్కరణలను తీసుకొని రావాలంటే అది తప్పనిసరిగా వ్యవసాయ విప్లవాన్ని పూర్తిచేయడంతో పెనవేసుకొని వుంటుంది. ఎందువల్లనంటే వ్యవసాయ విప్లవం ప్రజాతంత్ర విప్లవానికే ఇరుసువంటిది. దీనిపూర్తి ప్రాధాన్యతనుగాని, అర్థాన్నిగాని గ్రహించలేకపోవడమంటే ప్రజాతంత్ర విప్లవం అసలు సారాంశాన్ని గ్రహించలేకపోవడమవుతుంది.

ఈ విధంగా నేటి జనతా ప్రజాతంత్ర విప్లవంలో వ్యవసాయిక విప్లవం వహించే కీలకపాత్రను గురించి మనపార్టీ కార్యక్రమంలో చెప్పబడింది

ఈ వ్యవసాయక విప్లవాన్ని ఏ విధంగా పెంపొందించి అభివృద్ధిచేయాలో పార్టీ కార్యక్రమంలోనూ, పార్టీ ఎత్తుగడల పంథాలోనూ స్పష్టంచేయబడింది ఈ విప్లవంలో రైతాంగంలోని వివిధ సెక్షన్ల పాత్ర ఏమిటో వివరించబడింది. "మన రైతాంగం నేడు ఏకాండమైన వర్గంకాదనీ, పెట్టుబడిదారీ విధానం మన రైతాంగ జీవనంలోకి కూడా చొరబడి, వారిలో వివిధ తరగతులను ఏర్పర్చిందనే విషయం అందరికీ తెలిసినదే రైతాంగంలో వున్న ఈ వివిధ తరగతులు విప్లవంలో వేర్వేరు పాత్రలను నిర్వహించుతాయి. గ్రామీణ కుటుంబాల్లో నూటికిడెబ్బదివంతులుగావుంటూ భూస్వాముల దోపిడీకి విశేషంగా గురౌతూవుండే వ్యవసాయ కార్మికులు, పేద

రైతులూ ఈనాటి సామాజిక వ్యవస్థలో వర్గరీత్యా వారికిగల స్థానాన్నిబట్టే కార్మిక వర్గానికి ప్రధాన మిత్రులుగా వుంటారు . . .. మధ్యతరగతి రైతులుకూడా ప్రజాతంత్ర సంఘటనలో కార్మికవర్గానికి నమ్మకమైన మిత్రులుగా వుంటారు ధనిక రైతాంగం .... జనతా ప్రజాస్వామిక సంఘటనలో వీరిని మిత్రులుగా వుంచుకో వచ్చు" అని పార్టీ కార్యక్రమం వివరించింది

అయితే సిద్ధాంతరీత్యా దీనిని అంగీకరించినా, కార్యాచరణలో అనేక పొర పాట్లు దొర్లుతూవున్నవి. ఇందుకు ప్రధాన కారణం వ్యవసాయదార్ల వర్గీకరణను గూర్చి స్పష్టంగా తెలుసుకొనకపోవడం వ్యవసాయ కూలీ ఎవరో, పేదరైతు ఎవరో, మధ్య తరగతి, ధనికరైతులెవరో, ఈ వర్గీకరణకు గీటురాళ్లు ఏవో తెలుసుకోవల సిన అవసరం వున్నది అప్పుడే చైతన్యంతో సరైన ఎత్తుగడలను అనుసరించటం, వుద్యమాన్ని సరైన పునాదులపై నిర్మించటం సాధ్యపడుతుంది

అందుచేత ఈ వర్గీకరణకు వుపయోగపడే మార్క్సిస్టు మహోపాధ్యా యుల రచనలను ఈ సంపుటంలో పొందుపరుస్తున్నాము అత్యంత ప్రతిభావంతంగా, మార్క్సిస్టు సిద్ధాంతం దృష్ట్యా లెనిన్ తన థీసిస్‌లో ఈ వర్గీకరణను వివరించారు. దీని నాధారం చేసుకొని చైనా కమ్యూనిస్టుపార్టీ తనదేశ పరిస్థితులలో రైతాంగ వర్గీ కరణను గావించింది అనేక సునిశిత విషయాలను గమనంలోకి తీసుకొని ఈ వర్గీ కరణ గావించటం ద్వారా కార్యాచరణలో తప్పులు దొర్లకుండా, భూ సంస్కరణలను ఆ దేశంలో అమలుజరపడం సాధ్యమైంది. మధ్యతరగతి రైతుయొక్క పాత్రను గూర్చి స్టాలిన్ వ్రాసిన అమూల్య వ్యాసం కూడా ఇందులో పొందుపర్చబడింది.

మన దేశంలో వ్యవసాయిక విప్లవ ప్రాధాన్యత గుర్తించి-రైతు, వ్యవ సాయ కార్మికోద్యమాలను నిర్మించటంలో పార్టీ తీసుకోవలసిన వైఖరికి ఈ వర్గీకరణ హెచ్చుగా తోడ్పడుతుంది కాబట్టి పార్టీ సభ్యులందరూ అతి ప్రామాణికమైన ఈ సిద్ధాంత వ్యాసాలను అధ్యయనం గావించగలరని ఆశిస్తున్నాము

విజయవాడ — ఆంధ్రప్రదేశ్ కమిటీ

30-10-1970 — భారత కమ్యూనిస్టుపార్టీ (మార్క్సిస్టు)

# 1

# వ్యవసాయ సమస్యను గురించి లెనిన్ కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ యొక్క 2వ సమావేశంలో ప్రవేశపెట్టిన ముసాయిదా తీర్మానం

1 పెట్టుబడిదారీ విధానం ఉన్నంత వరకూ తప్పనిసరిగా జరిగే సామ్రాజ్య వాద యుద్ధాల నుంచి, పెట్టుబడుదారులయొక్క— భూస్వాముల యొక్క దోపిడీ నుండి పల్లె ప్రాంతాల్లోని శ్రామికులను విముక్తి చేయగలిగినది కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం క్రింద నడుపబడే ఒక్క పట్టణ పారిశ్రామిక కార్మికవర్గమే. బూర్జువా వర్గం, భూస్వాములు కల్పించిన బానిస సంకెళ్ళను త్రెంచుకొని విముక్తి పొందాలంటే ఈ కమ్యూనిస్టు కార్మికులతో చేరి, వారి విప్లవ పోరాటానికి సంపూర్ణ సహకారం చేయుటతప్ప గ్రామ పేదలకు ప్రస్తుతం మరొక మార్గం లేదు.

కాని పారిశ్రామిక కార్మికులు, ఇతర ప్రపంచంతో జోక్యం లేకుండా ఏదో తమకున్న దానితో తృప్తిపడి, బూర్జువా నిర్మిత సంఘంలో తమ ఆర్థిక పరిస్థితిని నెమ్మదిగా అభివృద్ధి చేసుకుంటూ కాలం గడుపుదామనుకుంటే యుద్ధాల నుంచి, పెట్టుబడిదారుల దోపిడీ నుంచి మానవ సమాజాన్ని విముక్తి గావించే తమ చారిత్రాత్మక కర్తవ్యాన్ని నెరవేర్చలేరు.

పారిశ్రామికంగా అభివృద్ధి అయిన అనేక దేశాల్లోని కార్మిక నాయకుల విషయంలో నిజంగా జరుగుతున్నది ఇదే. 2 వ అంతర్జాతీయ సంస్థకు చెందిన "సోషలిస్టు" పార్టీలకు నాయకులైన వీరు ఈ విధంగా ప్రవర్తించటంవల్ల నిజంగా సోషలిజం యొక్క శత్రువులుగా తయారై కార్మికోద్యమంలో బూర్జువా ఏజెంట్లుగా ఉన్నారు కార్మికవర్గమే నిజమైన విప్లవవర్గం. దోపిడిగాండ్రను కూలద్రోయుటకు కష్టజీవులైన పీడిత ప్రజలందరూ సాగించే పోరాటంలో కార్మిక వర్గం ముందుండి నాయకత్వం వహించగల్గినప్పుడే నిజమైన సోషలిస్టు పంథాలో

పడుచుకొనగలదు. కాని, ఈ కృషి పూర్తిగా విజయవంతం కావాలంటే వర్గ పోరాట సిద్ధాంతాన్ని పల్లెప్రాంతాల్లోకి కూడా తీసుకొనిపోయి, పల్లె ప్రాంతాల్లోని వ్యవసాయ శ్రామికులనందరినీ పట్టణ కార్మికులయొక్క కమ్యూనిస్టుపార్టీ చుట్టూ సమీకరించి వారికి సరియైన శిక్షణను ఇవ్వాలి

2 పట్టణ కార్మికుల నాయకత్వం క్రింద పోరాటంలోకి తీసుకొని రాబడవలసిన - ఎట్టి పరిస్థితిలోనైనా కార్మికవర్గ పక్షంవైపు త్రిప్పుకొనవలసిన- గ్రామ పీడిత ప్రజలందరూ పెట్టుబడదారీ దేశాలన్నిటిలో క్రింది తరగతులలో ఉన్నారు

మొదటి రకం కూలిచేస్తూ పొట్టపోసుకునే వ్యవసాయ కూలీలు, రోజు కూలికి గాని, సాలువారీగా గాని లేక నియమిత కాలాలలో గాని, పెట్టుబడిదారీ భూకామందులవద్ద పాలేళ్ళుగాఉండి కాలం గడిపేవారు వీరు గ్రామాల్లోని ఇతర జనాభాతో సంబంధం లేకుండా వేరుగా వీరిని రాజకీయంగానూ, మిలిటరీ యూనిట్లలోనూ, కార్మిక సంఘాలలోనూ, సహకార సంఘాల్లోనూ, వైజ్ఞానికంగానూ ఆర్గనైజ్ చేయుట, తీవ్రమైన ప్రచారం ద్వారా వీరిని సోవియట్ ప్రభుత్వం వైపుకు, కార్మిక నియంతృత్వము వైపుకు త్రిప్పుకొనుటయే అన్ని దేశాల్లోని కమ్యూనిస్టు పార్టీల యొక్క ప్రధాన కర్తవ్యం

రెండవ రకం అర్ధశ్రామికులు లేక బహు చిన్న రైతులు తమకున్న కొద్దిపాటి భూములు మీద గాని, మకాతు భూములు తీసుకొని గాని పని చేస్తూ దానివల్ల తమ కుటుంబ పోషణకు సరిపోయేటంత ఆదాయం రాకపోవటం వల్ల పెట్టుబడిదారీ వ్యవసాయ క్షేత్రాలలోనూ, పరిశ్రమలలోనూ కూలి చేసుకొని బ్రతికే వారు వీరు ఇటువంటి గ్రామ శ్రామికులు అన్ని పెట్టుబడిదారీ దేశాల్లోను ఎక్కువగా ఉన్నారు ఇటువంటి అసంఖ్యాకమైన గ్రామ శ్రామికులు ఉన్నారనే విషయాన్ని బూర్జువా వర్గ ప్రతినిధులూ 2 వ అంతర్జాతీయ సంస్థకు చెందిన విద్రోహపు సోషలిస్టు పార్టీలు కప్పిపుచ్చి, మొత్తము రైతాంగముతో వీరిని గూడా కలిపేసే లెక్క వేస్తున్నాయి ఇటువంటి బూర్జువా దగా పద్ధతి ఎక్కువగా జర్మనీ, అమెరికా, ఫ్రాన్సు మొదలైన దేశాలలో కనిపిస్తుంది కమ్యూనిస్టు పార్టీ సరిగా నిర్మించబడి యున్న యెడల ఈ గ్రూపుకు చెందిన రైతులందరూ కమ్యూనిస్టు పార్టీ పక్ష వైపు తప్పక వస్తారు ఎందుకంటె దుర్భరమైన పరిస్థితులలో కుమిలిపోతున్న వీరందరికి సోవియట్ ప్రభుత్వం వల్ల, కార్మిక నియంతృత్వంవల్ల ఎక్కువ లాభం సమకూరగలదు

మూడవరకం - చిన్నరైతులు వీరు కూలీల నెవరినీ పెట్టుకోకుండా, తమకున్న కొద్దిపాటి భూములలో వ్యవసాయం చేస్తూ వచ్చే ఆదాయంతో సంసారం గడుపుకునే వారు. కార్మికవర్గం విజయంవల్ల ఈ చిన్న రైతుల దరూ ఎక్కువ లాభాన్ని పొందగలరు, 1 పంటలో కొంత భాగాన్ని భూస్వాములకిచ్చే పద్ధతులు

(ఇవి ఫ్రాన్స్, ఇటలీ మొదలైన దేశాల్లోగూడా ఉన్నాయి.) రద్దు అవుతాయి 2. తనఖాలు రద్దు చేయబడుతాయి 3 (అడవులను ఉపయోగించుకొనుట మొదలైన సౌకర్యాలకు) పెద్దపెద్ద భూస్వాములపై ఆధారపడుటవల్ల రైతుల మీద కలిగే అన్ని రకాల ఒత్తిడి నిర్మూలించబడుతుంది. 4 వారి పొలాలకు, వ్యవసాయానికి వెంటనే అవసరమైన సహాయ సౌకర్యాలన్నీ కార్మికవర్గ ప్రభుత్వం కలుగజేస్తుంది (భూస్వాములనుంచి, పెద్ద పెద్ద ఎస్టేటుదార్ల నుంచి, స్వాధీనం చేసుకొనబడిన వ్యవసాయపు పనిముట్లను, ఇండ్లను చిన్నరైతులపరం చేస్తుంది. పూర్వం పెట్టుబడిదారీ విధానంక్రింద ధనిక రైతుల, మధ్యతరగతి రైతుల ప్రయోజనమునకు ఉపయోగపడుతున్న సహకార సంఘాలు అసంఖ్యాకులైన పేద రైతులకు, వ్యవసాయ కూలీలకు ఉపయోగపడే సంఘాలుగా మార్చివేయబడతాయి)

మరొక ముఖ్యవిషయాన్ని కమ్యూనిస్టులు గుర్తించవలసి యున్నది పెట్టుబడిదారీ విధానం నుంచి కమ్యూనిస్టు సమాజాన్ని నిర్మించే మధ్యకాలంలో—అనగా కార్మికవర్గ నియంతృత్వదశలో ఈ చిన్న రైతులుసొంత ఆస్తిహక్కును, ప్రైవేట్ వ్యాపారాన్ని సాగించుకునే హక్కును అనుభవించుటకు ప్రయత్నిస్తారు పూర్వం నుంచి లాభంకొరకు కొద్దిపాటి వ్యాపారాన్ని సాగించే అలవాట్లు భూస్వాముల సాంప్రదాయాలు బాగా వీరిలో జీర్ణించుటయే దీనికి కారణం అయినప్పటికి కఠినమైన కార్మికవర్గ పంథాను అనుసరించి పెద్దపెద్ద భూస్వాములతోనూ, ధనిక రైతులతోనూ కార్మికవర్గం కనికరంలేకుండా ఖచ్చితంగా, విజయవంతంగా వ్యవహారాలను పరిష్కారం చేసుకునే పక్షంలో ఈ చిన్న రైతుల యొక్క ఊగులాట చాలావరకు తగ్గి, కార్మిక వర్గ విప్లవంవైపుకు మొగ్గుతారు

3 మొత్తంమీద యీ మూడు రకాల పల్లె ప్రజలూ కలిసి అన్ని పెట్టుబడిదారీ దేశాలలోను జనాభాలో అధిక సంఖ్యాకులుగా వున్నారు కాబట్టి పట్టణాల లోనేగాక గ్రామసీమల్లో గూడా శ్రామికవర్గ విప్లవం పూర్తిగా జయించే గ్యారంటీ వుంది అయితే దీనికి వ్యతిరేకమైన అభిప్రాయం కూడా విస్తృతంగా వుంది ఈ వ్యతిరేక అభిప్రాయానికి కారణాలు యివి.

ఒకటి బూర్జువా సిద్ధాంతాలు, బూర్జువా లెక్కలు గ్రామసీమలలో వుండే పైన చెప్పబడిన యీ వర్గాలకు, దోపిడీగాండ్రకు, భూస్వాములకు మధ్యగల పెద్ద అఖాతాన్ని, ఒక వైపున అర్ధ శ్రామికులకు, మరొకప్రక్క పెద్ద రైతులకు మధ్య గల పెద్ద అఖాతాన్ని కప్పిపెట్టడానికి తమ శక్తికొలది కృషిచేస్తూ బుద్ధిపూర్వకంగా మోసం జేయజూస్తున్నవి

రెండు. దుష్టమైన రెండవ ఇంటర్నేషనల్‌కు చెందిన వీరులూ, బాగా అభివృద్ధి పొందిన దేశాలలోని 'కార్మికప్రభువులూ' సామ్రాజ్యవాదం కల్పించే స్వాధి

కారాలవల్ల అవినీతికి లోనై గ్రామ పేదలలో ప్రచారం, ఆందోళన నిర్మాణములతో కూడి నిజమైన శ్రామిక విప్లవ కార్యాచరణకు పూనుకొనడానికి అశక్తులుకావడం,- అయిష్టులుకావడం, బూర్జువా ప్రభుత్వాన్ని, బూర్జువా వర్గాన్ని, విప్లవం ద్వారా కూల ద్రోయడానికిగాక, పెద్ద, మధ్యతరగతి రైతులు (వీరినిగూర్చి క్రిందచూస్తాం) బూర్జువా వర్గంతో సిద్ధాంతరీత్యానూ, ఆచరణరీత్యానూ రాజీపడేట్లు చేస్తానికిగానే అవకాశ వాదులు తమ ధ్యానాన్ని అంతటినీ పూర్తిగా నిమగ్నం చేయడం

మూడు మిక్కిలి అభివృద్ధిచెందిన దేశాలతోసహా అన్ని దేశాలలోను పైన చెప్పబడిన మూడు తరగతుల గ్రామప్రజలు విపరీతంగా అణచబడుతూ వుంటారు చీలికలతో సతమతమవుతూ వుంటారు. దాదాపు ఆటవిక పరిస్థితులకు నెట్ట బడుతూ వుంటారు వీరు ఆర్థికంగా, సాంఘికంగా, సాంస్కృతికంగా సోషలిస్టు విప్లవ విజయంలో ఆసక్తి కలిగివుంటారు అయినప్పటికి, శ్రామికవర్గం రాజ్యాధికారాన్ని గెలుచుకున్న తర్వాతనే, పెద్ద భూస్వాముల పైనా, పెట్టుబడిదారులపైనా ఖచ్చితంగా చర్యలు తీసుకున్న తర్వాతనే, తమకు సహాయంచేసి నాయకత్వం వహించగల, తమ కొక సరైన నాయకత్వాన్ని చూపగల బలమైన, దృఢమైన, నిర్మాణయుతమైన నాయ కత్వం ఉన్నదని, తమ ప్రయోజనాలను ఛాంపియన్ చేయగలశక్తి వున్నదని ఆచర ణలో ఈ పీడిత ప్రజలు తెలుసుకున్న తర్వాతనే, వారు విప్లవ శ్రామికవర్గానికి దృఢమైన తోడ్పాటు నివ్వగలిగివుంటారు. ఈ సత్యం మార్క్సిస్టు సిద్ధాంతంవల్ల ధృవ పడింది రష్యాలోసాగిన శ్రామికవర్గ విప్లవంవల్ల రుజువైంది అయినా యీసత్యాన్ని గుర్తించడానికి రెండవ యింటర్నేషనల్ వీరులు "కార్మిక ప్రభువులు" మొండిగా నిరాకరిస్తున్నారు, యీ మొండి నిరాకరణ నిజానికి ద్వేషంగా కూడా వుంటున్నది వాస్తవానికి యితర బూర్జువా ప్రజాస్వామిక గుడ్డిద్వేషాలవలెనే, పార్లమెంటరీ గుడ్డి ద్వేషంవలెనే యీ ద్వేషం కూడా వీరికి ఏర్పడింది

4. మధ్యతరగతి రైతులంటే ఆర్థికంగా ఎవరు? సొంత భూములుగాని కవులు భూములుగాని కలిగి, వ్యవసాయంవల్ల వారికుటుంబాలకు సరిపోయేఆదాయమే గాకుండా బాగా పండిన సంవత్సరాల్లో అదనంగా కొంత మిగిలి పెట్టుబడిగా మార్చు కొనుటకు అవకాశం కల్గి తరచుగా కూలీలను పెట్టుకొని వ్యవసాయం చేసేవారని చెప్పవచ్చును ఉదాహరణకు బాగా అభివృద్ధిఅయిన పెట్టుబడిదారీ దేశమైన జర్మనీలో 5 నుంచి 10 హెక్టార్ల వరకు పొలాన్ని కలిగిన రైతులు మధ్యతరగతి రైతులు. వీరి సంఖ్యలో 3వ వంతుకు సమానమైన వ్యవసాయకూలీలు వీరిక్రింద పనిచేస్తున్నా రని జర్మనీలో 1907లో తీసుకొనబడిన జనాభాలెక్కలు తెలియజేస్తున్నాయి కార్మికులు ఎక్కువ కావలసివచ్చే ద్రాక్షతోటలు మొదలైన ప్రత్యేక పంటలు పండించే ఫ్రాన్సు మొదలైన దేశాల్లో ఈ వ్యవసాయ కూలీల సంఖ్య ఇంకా ఎక్కువగా ఉంటుంది.

ప్రారంభ దశలో అనగా కార్మిక నియంతృత్వ కాలంలో ఈ మధ్య తరగతి రైతులను తమ వైపుకు (కార్మిక పక్షం వైపుకు) త్రిప్పుకొనుట అసాధ్యమైన పని అందువల్ల వారిని వ్యతిరేకం గాకుండా చేసుకొనుటకు కార్మికవర్గానికి, బూర్జువా వర్గానికి జరిగే పోరాటంలో మధ్యతరగతి రైతులు తటస్థంగా ఉండునట్లు చేయుటయే కార్మికవర్గ కర్తవ్యం. కార్మికవర్గం, బూర్జువా వర్గాల మధ్య ఊగులాడుతూ, ప్రథమ దశలో బూర్జువా వర్గం వైపుకు మొగ్గుట గూడా ఈమధ్యతరగతి రైతుల లక్షణమే. వీరి దృక్పథం, ప్రవర్తనలో అస్థిపరుల సాంప్రదాయాలే ఆధిక్యత వహిస్తాయి లాభాలను సంపాదించుట, యథేచ్ఛగా వ్యాపారం సాగించుట, సొంత ఆస్తి కలిగివుండుట-ఇవన్నీ వీరి ప్రధాన లక్షణాలు. కూలిపనిచేసే వారంటే వీరికి గిట్టదు విజయవంతమైన కార్మిక వర్గం శిస్తులను, తనఖాలను రద్దుచేసి వీరి పరిస్థితిని అభివృద్ధి చేస్తుంది. పెట్టుబడిదారీ దేశాల్లో చాలా వరకూ వెంటనే సొంత ఆస్తినంతనూ కార్మిక ప్రభుత్వం నిషేధించవలసిన అవసరంలేదు. ఇంతేగాదు. చిన్న రైతులకు, మధ్య తరగతి రైతులకు వారి పొలాలను గ్యారంటీ చేయుటయేగాక వారు పూర్వం మక్తాకు తీసుకొన్న భూములను ఇంకా కొంత భూమిని కలిపి కార్మిక ప్రభుత్వం వారి భద్రతకు హామీ పడుతుంది.

రైతులకు సహాయపడే ఇటువంటి కార్యాలు చేస్తూ బూర్జువా వర్గంతో నిర్దాక్షిణ్యమైన పోరాటం చేసినయెడల, మధ్య తరగతి రైతులందరూ తాటస్థ్య వైఖరిని తప్పనిసరిగా అవలంబిస్తారు. మధ్య తరగతి రైతులను ఏమాత్రం బలవంతపెట్టకుండా, ఆదర్శప్రాయమైన ఉదాహరణ ద్వారా కార్మికవర్గం నెమ్మదిగా క్రమేణా మెలకువతో సమిష్టి వ్యవసాయ విధానాన్ని ప్రవేశపెట్టాలి

5 ఇక పెద్దరైతులంటే ఎవరు? ఎక్కువమంది కూలీలను పెట్టి పెట్టుబడితో వ్యవసాయం సాగించేవారు వీరికి గల సాంప్రదాయక రైతు అలవాట్లవల్ల, రైతులకుండే విజ్ఞానవిహీనత వీరిలోకూడా వుండటంవల్ల, శరీరకష్టం కూడా చేసే అలవాట్లు ఉండుటవల్ల వీరుగూడా రైతాంగంలో ఒక భాగముగా ఉన్నారేగాని వేరు కాదు బూర్జువా వర్గంలో ఎక్కువభాగం ఇటువంటి పెద్ద రైతులే. విప్లవకరమైన కార్మికవర్గానికి- వీరికి బద్ధవైరం. పల్లె ప్రాంతాల్లో పని చేసే కమ్యూనిస్టుపార్టీల దృష్టి అంతా వీరితో తీవ్రమైన పోరాటం సాగించి వారి ప్రభావంనుంచి పల్లె ప్రజనందరిని విముక్తి గావించుటయందు కేంద్రీకరింపజేయాలి.

పట్టణాల్లో కార్మికవర్గం విజయం సాధించిన తరువాత, పెద్దరైతులందరూ విప్లవ వ్యతిరేకులుగా తయారై సాయుధ తిరుగుబాట్లు, విధ్వంసక కార్యాలు తప్పక చేస్తారు. అందువల్ల వీరిని నిరాయుధులు చేయుటకై అవసరమైన సిద్ధాంత నిర్మాణ కార్యక్రమాన్ని కట్టుబాటుతో ఇప్పటినుంచే కార్మికవర్గం సాగించాలి పారిశ్రామిక పెట్టుబడులను కూలద్రోయటంతోపాటు, మొదటిలోనే ఈ వర్గాన్ని గూడా

నిర్దాక్షిణ్యంగా కూలద్రోసి తీరాలి ఇందులకై గ్రామ శ్రామికులందరికి ఆయుధముల నిచ్చి, పీడిత ప్రజలందరు ఆధిక్యత వహించునట్లు, దోపిడిగాండ్రకు స్థానం లేకుండా గ్రామ సోవియట్లను ఆర్గనైజ్ చేయాలి

ఏమైనప్పటికి పెద్ద పెద్ద రైతుల యొక్క కమతాలను మొదటిలోనే ఎట్టి పరిస్థితులలో గూడా కార్మికవర్గం స్వాధీనం చేసుకొనగూడదు ఎందుకంటే అంత పెద్దకమతాలలో సోషలిస్టు పంథాలో వ్యవసాయాన్ని సాగించుట కవసరమైన యంత్ర పరికరాలు, సామాజిక పరిస్థితులు ఇంకా ఏర్పడలేదు కాని ప్రత్యేకంగా కొన్ని భూములను కొద్ది కొద్ది చిన్న చిన్న పొలాలుగా కవులుకు ఇవ్వబడినవిగాని లేక చుట్టూ వున్న చిన్న రైతులకు ఎక్కువ లాభదాయకంగా ఉండేవాటిని మాత్రం వెంటనే స్వాధీనం చేసుకొనవచ్చును పెద్ద రైతులకు చెందిన వ్యవసాయిక యంత్రాలను మాత్రం కొన్ని షరతుల మీద వుచితంగా చిన్న రైతులు వాడుకొనుటకై హామీ యివ్వాలి సాధారణంగా పెద్ద కమతాలను పెద్ద రైతుల చేతుల్లోనే వుంచి, కష్టజీవుల ప్రభుత్వానికి వారు విరుద్ధంగా ప్రవర్తించి నిరోధించే పక్షంలో వాటిని స్వాధీనం చేసుకోవాల్సి వుంటుంది రష్యాలోని ప్రత్యేక పరిస్థితుల వల్ల పెద్ద రైతులకు వ్యతిరేకంగా క్లిష్టమైన దీర్ఘ పోరాటం సాగించవలసివచ్చినప్పటికీ, ఏ కొద్ది నిరోధక సూచనలు చూపించినా వారికి కఠిన శిక్షలు విధించుటవల్ల, పెద్దరైతులందరూ కార్మిక ప్రభుత్వం యెడల విశ్వాసంతో ప్రవర్తిస్తూ మెల్లిగా ప్రభుత్వ ఆజ్ఞలను అతిక్రమించకుండానే గౌరవంగా కట్టుబడివున్నారని రష్యన్ విప్లవ అనుభవంవల్ల స్పష్ట పడుతున్నది

బూర్జువా వర్గాన్ని కూలద్రోసిన కార్మికవర్గం, రష్యాలోని పెద్దరైతులకు వ్యతిరేకంగా చేసిన పోరాటం నెమ్మదిగానూ, సూటిగా గాకుండా క్లిష్టంగా జరుగుటకు కారణమైన ప్రత్యేక పరిస్థితులు ఇవి 1917 నవంబరు 7వ తేదీన రష్యా విప్లవం జరిగిన తరువాత, విప్లవం ప్రధానంగా భూస్వాములకు వ్యతిరేకంగా రైతాంగమంతా చేసే పోరాటంగా అనగా బూర్జువా ప్రజాస్వామ్య విప్లవదశలోనే నడిచింది సంఖ్య లోనూ, వైజ్ఞానికంగానూ పట్టణ కార్మికులయొక్క బలహీనత, రహదారి మార్గములు రష్యాలో సరిగా లేకపోవుట, తదితర కారణాలు అభివృద్ధిఅయిన దేశాలలో ఈలోటు పాట్లు లేనందున యూరపుఅమెరికాల్లోని విప్లవకర కార్మికవర్గం ఇంకా త్వరగానూ,గట్టి గానూ ముందుగానే సన్నాహమై పెద్ద రైతుల ప్రతిఘటనకు అవకాశము లేకుండా చేసి, ఒకవేళ నిరోధించేపక్షంలో తీవ్రంగా యెదుర్కొనాలి. ఇది చేయుట అత్యావస రము. ఎందుకంటే పెద్ద రైతులమీద సంపూర్ణ విజయం సాధించనంత వరకూ కార్మిక వర్గ ప్రభుత్వం స్థిరపడిందని వ్యవసాయకూలీలు, అర్ధశ్రామికులు, చిన్నరైతులు విశ్వ సించజాలరు

6. భూస్వాములకు చెందిన భూములను, పెద్ద పెద్ద జమీందార్లకు చెందిన ఎస్టేట్లను అనగా పెట్టుబడిదారీ దేశాలలో సొంతంగా కాయకష్టంచేయకుండా చుట్టు

ప్రక్కల పేదరైతులను, వ్యవసాయ కూలీలను పనిలోపెట్టుకొని దోపిడీ చేసే జమీందారులయొక్క భూములను (రష్యా, జర్మనీ, హంగేరి దేశాల్లోని జమీందార్లు, ఫ్రాన్సులో తిరిగి అధికారంలోకి వచ్చిన ప్రభువులు, ఇంగ్లండులోని ప్రభువులు, అమెరికాలో పూర్వం బానిస యజమానులుగా ఉన్నవారు ఇటువంటివారు), గొప్పధని కులైన పెట్టుబడి దారులయొక్క భూములను, ఇతర సోమరిపోతులయొక్క దోపిడీ గాండ్రకు చెందిన భూములన్నింటిని కార్మికవర్గం వెంటనే ఏ మినహాయింపులు లేకుండా స్వాధీనం చేసుకోవాలి

కాని ఎట్టి పరిస్థితులలో గూడా స్వాధీనం చేసుకోబడిన భూములకు బదులుగా భూస్వాములకు నష్టపరిహారాన్ని చెల్లించే ప్రచారానికి కమ్యూనిస్టు పార్టీలో అవకాశం లేకుండా చేయాలి ఎందుకంటే ఈ విధంగా చేయుట యూరపు, అమెరికాలలో గత యుద్ధంవల్ల దుర్భరపరిస్థితులలోకి వచ్చిన ప్రజలమీద కొత్తపన్నులనువేసి సోషలిజానికి ద్రోహంచేసినట్లే అవుతుంది.

అయితే పెద్ద పెద్ద భూస్వాముల నుంచి స్వాధీనం చేసుకొనబడిన భూములలో ఎటువంటి వ్యవసాయ విధానాన్ని ప్రవేశపెట్టాలి అనే ప్రశ్న వుంది రష్యాలో వెనుకబడియున్న పరిస్థితులనుబట్టి, ప్రధానంగా ఈ భూములను రైతులకు పంపకం చేయవలసియుంటుంది. అరుదుగా ప్రభుత్వ సోవియట్ వ్యవసాయ క్షేత్రాలను ఆర్గనైజ్ చేసి వాటిలో పనిచేయుటకు వచ్చే పూర్వపు వ్యవసాయకూలీలందరిని ప్రభుత్వ కార్మికులుగా మార్చి రాజ్యాంగవ్యవహారాలను నిర్వహించే సోవియట్లలో సభ్యులుగా చేర్చాలి కాని అభివృద్ధియైన పెట్టుబడిదారీ దేశాల్లో ఈ విధంగా చేయనక్కరలేదని కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ అభిప్రాయపడుతున్నది రష్యా పద్ధతులను ఆ దేశాల్లో అనుసరించుట పొరపాటని కూడా భావిస్తున్నది

కాని ఈ నియమాన్ని బండసూత్రంగా వల్లిస్తూ ఎట్టి పరిస్థితిలోనైనా సరే, స్వాధీనం చేసుకొన్న భూములను పేద రైతులకు, కొన్ని సమయాలలో మధ్యతరగతి రైతులకు ఉచితంగా పంపకం చేయగూడదని చెప్పుట పొరపాటు.

(౨) సాధారణంగా పై అభిప్రాయాలకు వ్యతిరేకంగా చేయబడే వాదన ఏమిటంటే కొద్దిపాటి వ్యవసాయ విధానంకంటే, భారీ వ్యవసాయం సాగిస్తే ఉత్పత్తి పెరిగి లాభదాయకంగా ఉంటుదని వాదిస్తారు. ఈ విషయం నిజమైనప్పటికి ఇలా వాదించుట తరచు విప్లవానికి ద్రోహము చేయుటేగాని వేరుగాదు ఎందుకంటే విప్లవ విజయంకొరకై తాత్కాలికంగా ఉత్పత్తి పడిపోయి తగ్గుస్థాయిలో ఉండుటకైనా కార్మిక వర్గం అంగీకరించుటకు వెనుదీయగూడదు. బానిస విధానానికి వ్యతిరేకులైన ఉత్తర అమెరికా బూర్జువావర్గం 1863-65లో తాత్కాలికంగా ప్రత్తివంట ఉత్పత్తి తగ్గిపోవుటకు అంగీకరించినట్లే ఇదికూడా బూర్జువావర్గానికి ఉత్పత్తి కొరకే. దోపిడీగాండ్రను కూలద్రోసి, పెట్టుబడిదారులకు గాకుండా తమ స్వప్రయోజనములకై ఉత్పత్తి సాగిం

చుటకు పరిస్థితులను కలుగజేయుటయే పీడిత ప్రజలకు ప్రధానమైన విషయం. కార్మిక వర్గంయొక్క ప్రధాన కర్తవ్యం మధ్యతరగతి రైతులను తటస్థంగా ఉండేట్లుచేయకుండా, చిన్నరైతులలో కనీసం హెచ్చుమంది మద్దతులేకుండా కార్మికవర్గ అధికారానికి స్థిరత్వం కల్గించుట అసంభవం.

(బి) ఉత్పత్తి అధికంచేసే విషయం అలావుంచి ప్రస్తుతం అమలులోఉన్న భారీవ్యవసాయాన్ని నిలబెట్టుటకే కూలీలలో గొప్పవ్యవసాయ ట్రేడ్ యూనియన్ చైతన్యము, రాజకీయ నిర్మాణ చైతన్యం, శిక్షణ అభివృద్ధి కావలసియున్నది అటువంటి పరిస్థితులు లేనప్పుడు, తొందరపడి భారీ వ్యవసాయాన్ని ఎక్కువచేసి సామర్థ్యం, నైపుణ్యాలు లేనివారి చేతుల్లో పెట్టిన ఎడల కార్మికవర్గ ప్రభుత్వానికి అపకీర్తికూడా వస్తుంది అట్టి పరిస్థితులలో చాలా జాగ్రత్త తీసుకొని, ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రాలను స్థాపించబోయే ముందు అవసరమైన సన్నాహమంతా చేయాల్సిఉంటుంది

(సి) బాగా అభివృద్ధి అయిన అన్ని పెట్టుబడిదారీ దేశాల్లో ఇంకా మధ్యయుగంనాటి జమిందారీ బానిస పద్ధతులు అమలులోఉన్నాయి జర్మనీలో, ఫ్రాన్సులో, అమెరికా సంయుక్త రాష్ట్రాల్లో చిన్న చిన్న రైతులను పెద్ద భూస్వాములు అనేక విధములైన అన్యాయాలకు గురి చేస్తున్నారు. అమెరికా సంయుక్త రాష్ట్రాలలో ముఖ్యంగా దక్షిణ రాష్ట్రాల్లో నీగ్రోలనేగాక తెల్లవారిని గూడా భూస్వాములు యీ విధంగా దోపిడీ చేస్తున్నారు అటువంటి పరిస్థితులలో పూర్వం చిన్నరైతులు మక్తాకు తీసుకొన్న భూములను వారికి ఉచితంగా కార్మిక ప్రభుత్వం ఇచ్చివేయవలసియుంటుంది ఇంతకన్న మరొక ఆర్థిక సదుపాయాన్ని అకస్మాత్తుగా కలుగజేయుటకు సాధ్యపడదు.

పోతే పెద్దభూస్వాములకుచెందిన వ్యవసాయపుయంత్రాలను, పనిముట్లను ఏ మినహాయింపు లేకుండా పూర్తిగా స్వాధీనం చేసుకొని ప్రభుత్వ ఆస్తిగా మార్చాలి. వీటిలో ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రాలకు సరిపోగా మిగిలినవి ఉచితంగా – కార్మిక ప్రభుత్వం నిర్ణయించే నియమాల ననుసరించి–చిన్నరైతులకు ఇవ్వవలసియుంటుంది.

విప్లవం జరిగిన మొదటి రోజుల్లో పెద్ద భూస్వాముల ఎస్టేట్లను స్వాధీనపరచుకొనుటయేగాక విప్లవ వ్యతిరేక నాయకులైన వారికందరికి ప్రవాసశిక్ష విధించుటయో, లేక నిర్ణీత ప్రదేశాల్లో నిర్బంధించుటయో చేయుట గూడా అవసరం ఎందుకంటే వారందరు పల్లె ప్రజలనందరిని నిర్దాక్షిణ్యముగా దోపిడీ చేసేవారు గనుక కార్మికవర్గ అధికారం స్థిరపడినంతవరకూ, క్రమేణా గట్టి నమ్మకస్థులైన కమ్యూనిస్టు పార్టీ వర్కర్ల ప్రత్యేక కంట్రోల్ క్రింద వీరిలో నుంచి గొప్ప అనుభవం, నిర్మాణ సామర్థ్యం, జ్ఞానం కలవారినందరిని పెద్దపెద్ద సమష్టి వ్యవసాయక్షేత్రాలను నిర్మించుటకై వీరి ఉపయోగించుకొనుట గూడా అవసరం.

7. దోపిడీగాంగ్రయొక్క నిరోధ ప్రయత్నాల నన్నిటినీ పూర్తిగా నిర్మూలించి వారినందరిని కార్మికవర్గ ప్రభుత్వం క్రింద అణిగివడి వుండేట్లు చేసిన తరువాత, పరిశ్రమలన్నిటినీ బాహుళ్యమైన ఉత్పత్తి విధానం క్రిందకి తీసుకొని వచ్చినప్పుడే (జాతీయ ఆర్థిక ఉత్పత్తిఅంతా విద్యుచ్ఛక్తి సహాయంతో నడువ బడినప్పుడే) కార్మికవర్గ అధికారం స్థిరపడి, సోషలిస్టు విజయం చేకూరినదని చెప్పవచ్చును. ఇలా చేసినప్పుడే పట్టణ కార్మికులు చిందరవందరగా దేశ మంతా వెదజల్లబడి వెనుకబడియున్న పల్లె ప్రజలకు అవసరమైన సాంఘిక పారి శ్రామిక సహకారం చేసి వ్యవసాయ కూలీలయొక్క ఉత్పత్తిని అభివృద్ధిచేసి, ఆదర్శమైన ఉదాహరణల ద్వారా చిన్న రైతులను ఉత్సాహపరిచి బాహుళ్యమైన సమష్టి వ్యవసాయ పద్ధతి తమ మేలు కొరకే అవసరమనే సంగతి గ్రహింపచేయ గల్గుతారు ఈ యదార్థ సత్యాన్ని అన్ని దేశాల్లోని 2వ అంతర్జాతీయ సంస్థకు చెందిన జర్మన్, బ్రిటిష్, ఫ్రెంచి నాయకులందరూ పేరుకు మాత్రం అంగీకరించి ఆచరణలో పెడత్రోవలలో పెట్టిన అవకాశవాదులుగా తయారైనారు ఎప్పుడో భవిష్యత్తులో నిర్మింపబోయే స్వర్గరాజ్యంమీదనే దృష్టి పెట్టుకొని, అటువంటి భవిష్యత్తును సాధించు టకై మధ్య వున్న క్లిష్ట కాలంలో వెంటనే నెరవేర్చవలసిన కర్తవ్యాల మీద దృష్టిని కేంద్రీకరించకపోవుటవల్ల ఇటువంటి సంకుచిత అభిప్రాయం కలుగుతున్నది ఆచర ణలో ఈ అభిప్రాయం బూర్జువావర్గంతో 'సమాజ శాంతి' కొరకు రాజీపడే మార్గా లకు దారితీస్తుంది. యుద్ధ ఫలితంగా కొద్దిమంది కోటీశ్వరులు యింకా ఎక్కువగా బలిసి, మదించి ఉన్నప్పుడు ఎప్పుడూ కనీవినీ ఎరుగని దరిద్రమునకు లోనయి ప్రజలందరూ క్రుంగిపోతున్న పరిస్థితులలో బూర్జువా వర్గంతో రాజీకి దారితీసే పంథా కార్మికవర్గానికి ద్రోహం చేసే మార్గమే అవుతుంది

సోషలిస్టు విజయమునకై జయప్రదమైన పోరాటము సాగించుటకు ముఖ్యంగా ఈ పల్లె ప్రాంతాల్లోనే కమ్యూనిస్టుపార్టీలు కృషిచేసి, బూర్జువా వర్గాన్ని కూలద్రోయుటకై కార్మికవర్గం బ్రహ్మాండమైన త్యాగమునకు తయారగునట్లు కార్మిక వర్గానికి గొప్ప చైతన్యాన్ని కలుగజేయవలసియున్నది. ఈ త్యాగమువల్లనే కార్మిక వర్గ అధికారానికి స్థిరత్వం రాగలదు ఎందుకంటే పీడిత ప్రజలనందరిని ఆర్గనైజ్ చేసి నడుపగల సామర్థ్యం, కార్మికవర్గానికి కలిగినప్పుడే, నాయకత్వం వహించవలసిన కార్మికవర్గం అద్భుతమైన ధైర్య సాహసములను త్యాగదీక్షను ప్రదర్శించగలిగి నప్పుడే కార్మికవర్గ నియంతృత్వం సాధ్యపడుతుంది రెండవ విషయం . విజయం రావాలంటే దోపిడీ గాంగ్రకు దెబ్బతగిలి, పీడిత ప్రజలైన పల్లెలలోని కష్టజీవుల పరిస్థితులు కొంతవరకైనా అభివృద్ధి చేయవలసి వుంటుంది అప్పుడే పల్లెప్రజలందరూ పారిశ్రామిక కార్మికులను బలపరచి, పట్టణాలకు అవసరమైన ఆహార పదార్థములను సప్లయి చేస్తారు.

8. ఎంతకాలంనుంచో పెట్టుబడిదారీ విధానం క్రింద దుర్భర పరిస్థితులలో ఉంచబడిన అనైక్యత, బానిసత్వములతో క్రుంగిపోయిన వ్యవసాయ కూలీలను ఆర్గనైజ్ చేసి విప్లవ పోరాటాలకు తయారు చేయాలంటే, పల్లె ప్రాంతాల్లో అన్ని వైపులనుంచి బయలుదేరే సమ్మె పోరాటాలను బలపరచుటకు ప్రత్యేక శ్రద్ధ వహించవలసి వుంటుంది. రష్యాలో 1906, 1917 విప్లవాలు ఈ విషయాన్ని స్పష్ట పరుస్తున్నవి. జర్మనీలోనూ ఇతర పెట్టుబడిదారీ దేశాల్లోని అనుభవాలు గూడా ఈ విషయాన్ని రూఢి పరుస్తున్నాయి. పల్లె ప్రాంతాల్లో వచ్చే సమ్మె పోరాటాల ద్వారానే (కొన్ని పరిస్థితులలో చిన్న రైతులు తప్పనిసరిగా ఈ పోరాటములను చేయవలసియుంటుంది గూడా) పల్లె జనంలోని సోమరితనాన్నుంచి నిద్రమేల్కొల్పి, వారికి వర్గ చైతన్యం కలిగించి వర్గ సంఘటన ఎందుకు అవసరమో గ్రహించునట్లు చేసి, పట్టణ కార్మికులతో వారు ఎందుకు ఐక్యం కావాలో కూడా స్పష్టపరచగలదు.

ఈ విషయాన్ని అంగీకరించని 2వ అంతర్జాతీయ సంస్థలోని సోషలిస్టులను కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ తీవ్రంగా ఖండిస్తుంది. వీరినేకాదు. ఈ అంతర్జాతీయ సంస్థనుంచి ఉపసంహరించుకున్న 8 యూరోపియన్ పార్టీలలోని సోషలిస్టులనుగూడా ఖండిస్తుంది. ఎందుకంటే వీరు పల్లె ప్రాంతాల్లో వచ్చే వ్యవసాయ కూలీల పోరాటములయందు తటస్థ వైఖరి, ఉపేక్ష వహించుటయేగాక, కాట్స్కీవలె ఈ పోరాటములను ఉత్పత్తి ధ్వంసమవుతుందనే పేరుతో వ్యతిరేకిస్తారు గూడా. కాని ఎన్ని కార్యక్రమాలైనాసరే, మిత్ర వాగ్దానాలైనాసరే ఆచరణలో ప్రత్యక్ష కార్యాలు జరగనప్పుడు ఎందుకూ పనికిరాకుండాపోతాయి. అందువల్ల కమ్యూనిస్టు నాయకులు, కార్మిక నాయకులు ప్రపంచంలో అన్నిటికంటే కార్మిక విప్లవమును వృద్ధి చేయుటయే అతీతమైన విధిగా భావించి మహత్తర త్యాగములను చేయుటవల్లనే ఈ విషయం రుజువు కాగలదు. నాశనము నుంచి, సామ్రాజ్యవాద యుద్ధం నుంచి, దరిద్రం, ఆకలి మంటి తప్పించుకొనుటకు ఇంతకంటే మరొక ముక్తిమార్గం లేదు.

ముఖ్యంగా ఒక విషయాన్ని గుర్తుంచుకోవలసివుంటుంది. అదేమంటే, కమ్యూనిజంపట్ల నోటిమాటద్వారా మాత్రమే అనుకూలత వ్యక్తం చేసే, లేదా శ్రామికప్రజల్లో తమ ప్రతిష్ఠను నిలబెట్టుకొనే ఉద్దేశంతో నామమాత్రంగా కమ్యూనిజాన్ని బలపరచే పాత సోషలిస్టు ఉద్యమ నాయకులూ, "కార్మికలోకంలో పెత్తందార్లు"గా వుండేవారూ ఇప్పుడు త్వరితగతిని విప్లవకారులుగా మారుతున్నారు. అందువలన విప్లవ చైతన్యమూ, విప్లవపోరాటాలు ప్రధానంగా అభివృద్ధి చెందుతున్న రంగాల్లో వారికి పని అప్పగించే సందర్భంలో శ్రామికవర్గంపట్ల వారి విధేయతను పరీక్షకు పెట్టవలసి వుంటుంది. అలాగే, బాధ్యతాయుత స్థానాల్లో వారిని నియమించే సందర్భంలోకూడా అందుకు వారు అర్హులో కారో పరిశీలించుకోవలసివుంటుంది. ఈ పరీక్ష, ఈ పరిశీలన ముఖ్యంగా భూస్వాములూ, బూర్జువా వర్గం (బడా రైతులు-కులక్కులు) యొక్క ప్రతిఘటన అత్యంత భీషణంగావుండే పరిస్థితుల్లో మరీ అవసరం. అలాగే

రాజీ వాదులైన సోషలిస్టులకూ, కమ్యూనిస్టు విప్లవకారులకూ మధ్య విభేదాలు కొట్టవచ్చేంత తీవ్రంగా వున్నప్పుడు కూడా వారిపట్ల ఇలాంటి పరీక్షలూ, పరిశీలనలు చేయడం అవసరం.

9. పల్లెప్రాంతాల్లో వీలైనంత త్వరగా సోవియట్లను, మొదటగా వ్యవసాయ కూలీలయొక్క, అర్ధశ్రామికుల యొక్క ప్రతినిధులతో గూడిన సోవియట్లను నిర్మించుటకు కమ్యూనిస్టుపార్టీ పూనుకోవాలి. ప్రజాబాహుళ్యపు సమ్మె పోరాటాల లోనూ, మిక్కిలి అణచబడివుండే వర్గంతోనూ సోవియట్లు సంబంధాలు కలిగి వున్నప్పుడే అవి తమ విధ్యుక్త ధర్మాలను నిర్వర్తించ గలుగుతాయి. చిన్న రైతులపై ప్రభావం కల్గజేసే విధంగా (తర్వాత వారిని విలీనం చేసుకొనే విధంగా) దృఢపడ గలుగుతాయి. కాని, భూస్వాములయొక్క, పేద రైతులయొక్క పీడన చాలా తీవ్రంగా వున్నప్పుడూ, పారిశ్రామిక కార్మికులయొక్క, వారి సంఘాలయొక్క మద్దతు లేనప్పుడు వ్యవసాయ కార్మికుల సమ్మె పోరాటాలు వృద్ధికాకుండా, నిర్మాణ బలం తక్కువగా వుంటుంది. అటువంటప్పుడు చాలా చిన్నవైనా కమ్యూనిస్టు కణాలను ఏర్పర్చటం ద్వారానూ, కమ్యూనిస్టు కోర్కెలను మిక్కిలి సులభమైన పద్ధతిలో ప్రచారంచేస్తూ దోపిడీ, పీడనలగూర్చి కొట్టవచ్చినట్లు కన్పడే ఉదాహరణల వివ్వటం ద్వారా తీవ్ర ప్రచారం చేయటంద్వారానూ, పారిశ్రామిక కార్మికులు పల్లెప్రాంతాలకు క్రమరీతిలో వచ్చిపోతూ వుండటం ద్వారానూ, ఇతర విధానాల ద్వారానూ గ్రామ సీమలలో సోవియట్ల నేర్పర్చటానికి దీర్ఘకాల సన్నాహాలు చేయవలసి వుంటుంది.

# 2

# చైనా వ్యవసాయ సంస్కరణలు

## చైనాలో గ్రామీణ ప్రజల వర్గీకరణ; వ్యవసాయ సంస్కరణ

### లియో - లూ - యెన్

చైనాలో వ్యవసాయ సంస్కరణ ప్రధాన లక్ష్యం భూస్వాముల భూమిని స్వాధీనం చేసుకొని దాన్ని భూమిలేని వ్యవసాయ కూలీలకు, బహుకొద్దిగా మాత్రమే భూమివున్న పేదరైతులకు పంచిపెట్టడం వివిధతరగతులకు చెందిన గ్రామీణప్రజలను సరిగా వర్గీకరణ చేస్తేనే — అనగా భూస్వాములెవరో, ధనిక రైతులెవరో, మధ్య తరగతి రైతులెవరో, వ్యవసాయ కూలీలెవరో ఖచ్చితంగా నిర్ణయిస్తేనే - భూస్వాముల భూమిని స్వాధీనం చేసుకొని దాన్ని వ్యవసాయ కూలీలకు, పేద రైతులకు పంచిపెట్టే కార్యక్రమాన్ని సవ్యంగాను, న్యాయంగాను అమలు జరపగలుగుతాం. భూస్వాములు కాని వారి భూమిని స్వాధీనం చేసుకోవడంగాని, రిక్విజిషన్ చేయడం గాని చేసినట్లయితే 'అతివాద' పెడమార్గంలో పడటం జరుగుతుంది అంటే, శత్రువుకూ మిత్రునికీ చూపవలసిన వ్యత్యాసం సన్నగిల్లిపోతుంది విప్లవశక్తులు ప్రజలనుంచి దూరమయిపోతాయి లేదా, నిజంగా భూస్వాములయిన వారి భూమిని స్వాధీనం చేసుకోకుండా, లేక రిక్విజిషన్ చేయకుండా విడిచిపెట్టినట్లయితే "మితవాద" పెడమార్గంలో పడటం జరుగుతుంది భూస్వామ్య విధానాన్ని నిర్మూలించే చారిత్రక కర్తవ్యాన్ని సమగ్రంగా నెరవేర్చలేకపోతాం అందువల్ల గ్రామీణ ప్రజల వర్గీకరణ వ్యవసాయ సంస్కరణకు కీలకమని చెప్పవచ్చు.

కనుకనే, చైనా ప్రజారిపబ్లిక్ యొక్క వ్యవసాయ సంస్కరణ చట్టంలో 31వ నిబంధన ఈ క్రింది విధంగా ఆదేశిస్తూంది.

"గ్రామీణ ప్రజల వర్గీకరణ కేంద్ర ప్రజాప్రభుత్వం చేసిన నిర్ణయాలననుసరించి జరగాలి. గ్రామ రైతుల సభలతోనూ, రైతు ప్రతినిధుల సమావేశాలతోనూ ప్రజాతంత్ర సూత్రాల ప్రకారం వేయబడే అంచనాలమబట్టి, తీసుకోబడే నిర్ణయాలనుబట్టి ఈ వర్గీకరణ ఆధారపడి ఉంటుంది ఇందుకవలంబించవలసిన పద్ధతి – స్వకీయ అంచనా, బహిరంగచర్చ.

ఇందుకు సంబంధించిన ఏ వ్యక్తి అయినా రైతు సంఘంలో సభ్యుడు కాకపోతే, అట్టి వ్యక్తిని యిలాంటి సభలకు ఆహ్వానించి అతని వాదన ఏమిటో చెప్పుకోనివ్వాలి

ఈ విధంగా తీసుకున్న నిర్ణయాలను, అంచనాలను, చూ(అంటే జిల్లా) ప్రజాప్రభుత్వ నిర్ణయానికి పంపవలసియుంటుంది. ఇందుకు సంబంధించిన ఏ వ్యక్తి అయినా, లేక ఏ యితర వ్యక్తి అయినా ఈ నిర్ణయంపై అప్పీలు చేసుకొనగోరితే కౌంటి ప్రజాకోర్టుకు అప్పీలు చేసుకోవచ్చు ఆ కోర్టు తన అంతిమ నిర్ణయాన్ని తెలియజేసి, దాన్ని అమలుజరుపుతుంది."

అందువల్లనే, కేంద్ర ప్రజా ప్రభుత్వపు పరిపాలనా సంఘం 1950 ఆగస్టు 4వ తేదీన "గ్రామీణ ప్రజల వర్గీకరణను గూర్చిన నిర్ణయాల"ను జారీచేసింది

## క్రొత్త నిర్ణయాలు

1933లో జూషిన్ కేంద్ర ప్రజాతంత్ర ప్రభుత్వం (దీన్ని ఆ రోజులలో చైనా సోవియట్ రిపబ్లిక్ యొక్క కేంద్ర ప్రభుత్వమని పిలిచేవారు – అను) తయారు చేసిన రెండు డాక్యుమెంట్లను కొన్ని మార్పులతోను, వివరణలతోను సంస్కరించిన ఫలితంగా ఈ కొత్త నిర్ణయాలు జారీచేయబడ్డాయి 1948లో ఆ పాత డాక్యుమెంట్లకు కొన్ని కొత్త విషయాలు చేర్చబడ్డాయి. ఇప్పుడు ప్రభుత్వ పరిపాలనా సంఘం వాటికి మరికొన్ని కొత్త నిర్ణయాలను చేర్చింది ఆ రెండు డాక్యుమెంట్ల పేర్లు.

## 1. గ్రామసీమలలోని ప్రజలను ఎలా వర్గీకరణ చేయాలి

## 2. వ్యవసాయ సంస్కరణకు సంబంధించిన కొన్ని సమస్యలు; వాటిపై నిర్ణయాలు

1933 నాటి డాక్యుమెంట్లను ఇప్పుడు తిరిగి కొత్తగా జారీ చేయడానికి కారణమేమిటి? ఎందుకంటే, అవి చైనా గ్రామసీమలలోని పరిస్థితుల కనుగుణంగా ఉన్నాయి. వ్యవసాయ సంస్కరణ కార్యక్రమానికవి అవసరం. భూములను పరిశీలించి పంచిపెట్టే విషయంలో అప్పుడనేక సమస్యలు వచ్చేవి వాటిని పరిష్కరించడానికి, అంటే భూమికోసం రైతులు జరిపే పోరాటాన్ని అభివృద్ధి చేయటానికీ,

భూమి సమస్యను సరిగా పరిష్కరించడానికి ఆనాటి ప్రజామంత్రివర్గం 1933 లో పై రెండు డాక్యుమెంట్లను ప్రచురించింది ఆనాడు వ్యవసాయ సంస్కరణలు అమలుజరపడంలో "అతివాద" పెడమార్గాలు తొక్కకుండా, సరియైన విధానమవ లంబించడానికవి చాలా ఉపయోగపడ్డాయి

1946-47 సంవత్సరాల మధ్య వ్యవసాయ సంస్కరణలు అమలుజరిపే టప్పుడు గ్రామీణ ప్రజలను వర్గీకరణ చేయడంలో మళ్ళీ కొన్ని "అతివాద" పెడ ధోరణులు, పొరపాట్లు తలయెత్తాయి వాటిని సరిచేయడానికి చైనా కమ్యూనిస్టుపార్టీ కేంద్రకమిటీ 1948లో పాత డాక్యుమెంట్లలో నిరుపయోగమైన కొన్ని అంశాలను సంస్కరించి, కొత్తవాటిని ప్రచురించింది వర్గీకరణ విషయంలో అవలంబించవలసిన సాధారణ మూలసూత్రాలపైనే యివికూడా ఆధారపడి ఉన్నాయి "అతివాద" పెడ ధోరణులను సరిచేయడంలోను, పాత విముక్త ప్రాంతాలలో వ్యవసాయసంస్కరణలు అమలుజరపడంలోను (1948 వేసవిలో) యివి చాలా ప్రధానపాత్ర వహించాయి

ఇప్పుడు ప్రభుత్వ పరిపాలనా సంఘం 1950 చట్టంలోని కొత్తపాలసీ కనుగుణంగా పై రెండు డాక్యుమెంట్లను కొద్దిగా సంస్కరించింది వాటిని అమలు పరచడంలో లభించిన అనుభవాన్ని ఆధారంగా చేసుకొని కొన్ని కొత్త అంశాలను కూడా వాటికి చేర్చింది ఈ కొత్త అంశాలలో కొన్ని 1933 నాటి డాక్యుమెంట్లలోనే ఆయా సెక్షన్ల చివర "ప్రభుత్వ పరిపాలనా సంఘపు అనుబంధ నిర్ణయాలు" అనే శీర్షికగా చేర్చబడ్డాయి మిగతావి 1933 నాటి డాక్యుమెంట్లకు కొత్తఅనుబంధంరూపంలో 'ప్రభుత్వ పరిపాలనా సంఘపు కొత్త నిర్ణయాలు' అనే శీర్షికతో చేర్చబడ్డాయి ఈ విధంగా ఆ నిర్ణయాలలో విషయసంపద చాలా వుంది కొద్దిరోజులలో అమలుజరగ బోయే వ్యవసాయ సంస్కరణల కవి ఎంతో ఉపయోగిస్తాయి

## గ్రామీణ ప్రజల్లో వివిధ వర్గాలు – వారి సంబంధాలు

ఈ రోజున చైనా గ్రామీణ ప్రజలలో వివిధ వర్గాలమధ్య ఎలాంటి సంబంధాలున్నాయో ఈ కొత్త "నిర్ణయాలు" వ్యక్తం చేస్తాయి

అనేక వేల సంవత్సరాల నుంచి చైనా గ్రామసీమలు భూస్వామ్య విధానం (ఫ్యూడలిజం) క్రింద నలిగిపోతున్నాయి లోగడ కొన్ని శతాబ్దాలుగా భూస్వామ్య విధానం సామ్రాజ్యవాదంతోను, బడాబూర్జువా వర్గంతోను చేతులుకలిపి గ్రామీణ ప్రజల్ని కొల్లగొట్టుకోవడంలో సహాయంచేసింది వ్యవసాయ సంస్కరణవల్ల దెబ్బ తినే ప్రధాన శత్రువు యీ భూస్వామ్య విధానమే

చైనా గ్రామసీమలలో నివసించే ప్రజల్ని యీ క్రింది విధంగా వర్గీకరణ చేయవచ్చు. భూస్వాములు, ధనిక రైతులు, పేద రైతులు, వ్యవసాయ కూలీలు

## భూస్వాములు

భూస్వాములు గ్రామీణ ప్రజలలో 100కి 4 గురు కంటే కొంచెం ఎక్కువగా వుంటారు వారి చేతులలో భూమి చాలా వుంది. భూమిపై యాజమాన్యం బాగా కేంద్రీకరింపబడివున్న ప్రాంతాలలో 100 కి 70 నుండి 80 వంతుల వరకు భూమి వీరి చేతులలో వుంటుంది భూస్వాములు స్వయంగా వ్యవసాయ పనులలో పాల్గొనరు తమ భూమిని రైతులకు కౌలుకిచ్చి, వారివద్ద శిస్తులు వసూలు చేయడం ద్వారా వారిని దోచుకుంటారు (శిస్తురేటు సాధారణంగా రైతు పండించే పంటలో సగం వరకూ వుంటుంది)

## ధనిక రైతులు

ఇక ధనిక రైతులు గ్రామ జనాభాలో 100 కి 5 నుంచి 6 వరకూ వుంటారు వారి చేతులలోకూడా చాలాభూమి, యితర ఉత్పత్తి సాధనాలు వుంటాయి. (ధనిక రైతులలో సొంత భూమి లేనివారు చాలా తక్కువ) వీరి క్రింద మొత్తం భూమిలో 100 కి 10 నుంచి 15 వరకూ వుంటుంది ధనిక రైతులు స్వయంగా వ్యవసాయ పనులలో పాల్గొంటారు కాని పాలేళ్ళశ్రమను దోచుకుంటారు (సాధారణంగా వీరు యిద్దరు లేక ముగ్గురు పాలేళ్ళను నియమించుకుంటారు. కొద్ది జిల్లాలలో తప్ప మిగతా ప్రాంతాలలో చాలామంది పాలేళ్ళను పెట్టుకొనే ధనికరైతులు బహుతక్కువ). తమ భూమిలో కొంతభాగాన్ని రైతులకు కౌలుకిచ్చి వారిని దోచుకునే ధనికరైతులు కూడా చాలా మంది వున్నారు

ఈ భూస్వాములు, ధనికరైతులు కలిసి గ్రామీణ జనాభాలో 100 కి. దాదాపు 10 మందివరకు ఉంటారు పాత చైనాలో వీరే గ్రామ పరిపాలకులు ఇంతంత భూమి వీరి చేతులలో ఉండటం వల్ల — వ్యవసాయంలో భూమి ప్రధానమైన ఉత్పత్తి సాధనం – ఆర్థికంగా వీరు రైతుల్ని దోచుకోగలిగేవారు. విపరీతమైన వడ్డీలకు వీరు అప్పులిచ్చేవారు; గ్రామసీమల్లో ప్రధానంగా వర్తకం చేసేది వీరే. వర్తకానికి, భూస్వామ్య విధానానికీ చాలా దగ్గర సంబంధం ఉండడంవల్ల భూస్వాములు రైతుల్ని మరీ తీవ్రమైన ఆర్థిక దోపిడీకి గురిచేయగలిగేవారు.

రాజకీయంగా వీరిని "స్థానిక చక్రవర్తు"లని పిలువవచ్చు. రైతుల ఆస్తిని స్వాధీనం చేసుకోవడం, వారి భార్యల్నీ, కూతుళ్ళనీ బలవంతంగా తీసుకుపోవడం, అన్ని రకాలైన నీచవృత్తుల్లోను, హత్యాకాండల్లోను పాల్గొనడం వీరికి సర్వసామాన్యం. పాత చైనాలో ఈ "గ్రామీణ చక్రవర్తులు" అంత పైశాచికంగా వ్యవహరించేవారు. అయితే ఈ విషయంలో భూస్వాములకూ, ధనిక రైతులకూ కొంత వ్యత్యాసం వుంది సాధారణంగా ప్రధాన నేరస్తులు భూస్వాములు ధనిక రైతులు వారికి భాగస్వాములు.



2234

ఈ రెండు తరగతులనూ మినహాయిస్తే రైతాంగ ప్రజా సామాన్యం గ్రామీణ జనాభాలో 100 కి 90 వంతులుంటారు వీరు భూస్వాములు, ధనిక రైతుల దోపిడీ క్రింద నలిగిపోతూ వుంటారు సంవత్సరం పొడుగునా వీరు కష్టపడి పనిచేసి నప్పటికీ తిండికిగాని, గుడ్డకుగాని మిగిలేదేమీ వుండదు ప్రజాతంత్ర హక్కులు గాని, స్వేచ్ఛగాని వీరికి శూన్యం ఇంచుమించు వీరు బానిసల జీవితం గడపవలసి వచ్చేది

## మధ్య తరగతి రైతులు

ఈ రైతాంగ ప్రజా సామాన్యంలో మధ్య తరగతికి చెందిన రైతులు గ్రామీణ జనాభాలో *100 కి 20* మొదలు *30* వరకు వుంటారు. ఆర్థికంగా వారిని స్వతంత్ర కష్టజీవులని పిలవవచ్చు అంటే వారికి సాధారణంగా కొంత భూమి, కొన్ని ఉత్పత్తి సాధనాలు వుంటాయి (మధ్య తరగతి రైతులలో సొంత భూమి లేనివారు చాలా కొద్దిమంది) వారు తమ సొంత భూమి మీద సొంత పరికరాలతో పనిచేస్తారు. స్వయంగా వ్యవసాయ పనులుజేస్తారు. సాధారణంగా వారు యితరుల శ్రమను దోచు కోరు సంపన్న మధ్యతరగతి రైతులు మాత్రం ఇతరుల శ్రమను కొంతవరకు దోచుకుంటారు అయితే చాలా మంది మధ్యతరగతి రైతులు అధిక శిస్తుల ద్వారాను, అప్పుల ద్వారాను యితరులచే దోచుకోబడతారు.

## పేద రైతులు — వ్యవసాయ కూలీలు

తర్వాత పేద రైతులు, వ్యవసాయ కూలీలు వున్నారు వీరు గ్రామీణ జనాభాలో 100కి 60 మొదలు 70 వరకు ఉంటారు. కాని మొత్తం భూమిలో 100కి 10 వంతులు మాత్రమే వీరికుంటుంది. పేద రైతులలో కొందరికి బహం కొద్దిగా సొంతభూములుంటాయి మిగతావారికి భూములేమీ ఉండవు సొంత ఉత్పత్తి సాధ నాలు కూడా తగినన్ని ఉండవు. అంతేకాదు, ముఖ్యమైనవీ, పెద్దవీ అయిన పరికరాలు కొనుక్కోడానికి వారివద్ద డబ్బువుండదు అందువల్ల వారు ఇతరులనుంచి భూమినీ, పశువుల్నీ, పరికరాలనూ అద్దెకు తీసుకోవలసివస్తుంది. అంతేకాదు, వ్యవసాయ ఖర్చులకయ్యే పెట్టుబడికోసం వారు అప్పులు చేయవలసిఉంటుంది. ఈ విధంగా పేద రైతులు శిస్తుల రూపంలోను, పశువులు, పరికరాలు, మొదలయిన వాటికి చెల్లించవల సిన అద్దె రూపంలోను, వడ్డీ రూపంలోను దోచుకోబడేవారు. సాధారణంగా వారు పండించే పంట పొట్టపోసుకోడానికి చాలదు గనుక, ఇతరులవద్ద కూలిపనికి కూడా వెళ్ళవలసి వుంటుంది అ విధంగా కూడా వీరు దోచుకోబడతారన్న మాట

ఇక వ్యవసాయ కూలీల విషయం : సర్వసాధారణంగా వీరికి భూమి గాని, వ్యవసాయ పనిముట్లుగాని ఉండవు. తమ శ్రమను అమ్ముకొని పొట్టపోసు

కోవాలి. వీరిలో కొద్దిమందికి మాత్రం బహుస్వల్పంగా సొంతభూమి ఉంటుంది ఉత్పత్తి పరికరాలుకూడా కొద్దిగా ఉంటాయి. కాని ప్రధానంగా తమ శ్రమను అమ్ముకోవడం ద్వారానే వీరి పొట్ట గడుస్తుంది.

## చేతి వృత్తులవారు – మూటల వర్తకులు

గ్రామసీమల్లో యింకా చేతివృత్తులవారు, మూటల వర్తకులు మొదలైన వారున్నారు వీరప్పుడప్పుడు వ్యవసాయం చేసుకుంటారు కాలం బాగులేనప్పుడు వ్యవసాయం చేతివృత్తులమీదనో, మూటల వర్తకం మీదనో ఆధారపడతారు సొంత భూమిలేని యీ రైతులు యితరులవద్ద భూమిని కౌలుకు సంపాదించగలిగితే కౌలుదార్లుగా ఉంటారు. తమ్ము జీతానికి కుదుర్చుకొనేవారు దొరికితే వారిక్రింద పాలేర్లుగా పనిచేస్తారు లేదా అన్నివిధాలైన పనులుచేసే రోజు కూలీలుగా ఉంటారు. భూమిగాని, పాలేరుపనిగాని, కూలిపనిగాని దొరక్కపోతే చేతివృత్తులకో, మూటలవర్తకానికో దిగుతారు పూర్తిగా చేతివృత్తులపైగాని, మూటలవర్తకంమీదగాని ఆధారపడుతూ వ్యవసాయంతో బొత్తిగా సంబంధంలేనివారు బహు తక్కువ.

చైనా విముక్తి పొందకముందు, వ్యవసాయసంస్కరణలు అమలుజరక్కపూర్వం గ్రామీణ ప్రజలలో వివిధ వర్గాలమధ్య సంబంధాలు పైవిధంగా ఉండేవి ప్రభుత్వ నిర్ణయాలలోను, సంస్కరింపడిన రెండు డాక్యుమెంట్లలోనూ యీవిషయాలే వివరింపబడ్డాయి

## ఉత్పత్తి సాధనాల యాజమాన్యమే ప్రజల వర్గీకరణకు ప్రధాన సూత్రం

ఈ క్రొత్త "నిర్ణయాలు" ప్రస్తుత వ్యవసాయ సంస్కరణల విధానాల క్రమగుణంగా ఉన్నాయి

మొదటి విషయం · గ్రామీణ ప్రజలను దేన్నిబట్టి వర్గీకరణ చేయాలి? ఆయా వర్గాల జీవిత పరిస్థితులను బట్టిగాని, అలాంటి యితర విషయాలను బట్టిగాని కాకుండా "ప్రజలు ఉత్పత్తి విధానాలపై ఎట్టి యాజమాన్యాన్ని కలిగియుంటారో-ఏ విధంగా వస్తూత్పత్తి చేస్తారో" దాన్నిబట్టి వర్గీకరణ చేయాలి

"ఉత్పత్తి సాధనాలపై ఎట్టి యాజమాన్యాన్ని కలిగివుంటారు – ఏవిధంగా వస్తూత్పత్తి చేస్తారు" అంటే అర్థం ఏ పరిస్థితుల్లో ప్రజలు ఉత్పత్తి సాధనాలపై యాజమాన్యాన్ని కలిగియుంటారు, ఏ పరిస్థితుల్లో ఉత్పత్తిసాధనాలను ఉపయోగిస్తారు అని.

"ఏ పరిస్థితుల్లో ప్రజలు ఉత్పత్తి సాధనాలపై యాజమాన్యాన్ని కలిగియుంటారు?" అంటే అర్థం వారికి ఉత్పత్తి సాధనాలున్నాయా, లేవా? ఉంటే ఎన్ని

ఉన్నాయి ? అవి ఏవేవి ? అవి. (ఉదాహరణకు, భూస్వాములకు భూమి ఉంటుంది. పెట్టుబడిదార్లకు పెట్టుబడి ఉంటుంది. స్వతంత్ర కార్మికులకు చేతివనిముట్లుఉంటాయి.)

"ఏ పరిస్థితుల్లో ప్రజలు ఉత్పత్తి సాధనాలను ఉపయోగిస్తారు" అంటే అర్థం వారు తమ సొంత ఉత్పత్తి సాధనాలతో, సొంతశ్రమతో ఉత్పత్తిని సాగిస్తారా-లేక సొంత ఉత్పత్తి సాధనాలతోనే యితరుల శ్రమతో, అంటే అట్టి ఉత్పత్తిసాధనాలు లేనివారి శ్రమతో ఉత్పత్తిని సాగిస్తారా ? ఆ విధమైన యితరుల శ్రమను ఏ పద్ధతుల్లో దోచుకుంటారు ? (ఉదాహరణకు ఫ్యూడల్ పద్ధతిలోనా, పెట్టుబడిదారీ పద్ధతిలోనా ? మరే పద్ధతిలో ?)

ప్రజల్ని వివిధ వర్గాలుగా విడదీసేటప్పుడు మార్క్సిస్టులవలంబించే పద్ధతి యిది ఈ పద్ధతి ప్రకారమే ప్రభుత్వ "నిర్ణయాల"లో వర్గీకరణ జరిగింది ఈ విధంగా గ్రామసీమలలో నివసించే ప్రతి వ్యక్తిని వివిధ వర్గాలుగా విడదీసినట్లయితే, వ్యవసాయ సంస్కరణయొక్క ప్రధాన భారం భూస్వాములమీద పడుతుంది. అంటే ఎక్కువ భూములు కలిగి తాము స్వయంగా వ్యవసాయ పనులలో పాల్గొనకుండా, సొంత భూములు లేని రైతుల శ్రమను దోచుకోవడం ద్వారా భూమిని సాగుచేసే వారిమీద పడుతుంది. వర్గ విభజన చేసేటప్పుడు ఒక్కొక్క వర్గాన్ని తప్పుగా నిర్వచించకూడదు. వ్యవసాయ సంస్కరణయొక్క భారం యితరులమీద, అంటే పడకూడని వారిమీద పడకూడదు. వ్యవసాయ సంస్కరణలు అమలుజరిపేటప్పుడు జ్ఞాపకముంచుకోవలసిన ముఖ్య విషయం ఇదే. ఈ కర్తవ్యాన్ని నెరవేర్చడానికే కొత్త "నిర్ణయాలు" చేయబడ్డాయి

రెండవ ప్రధానవిషయమేమంటే, భూస్వామ్య విధానంయొక్క నిర్మూలన జాగ్రత్తగా జరగాలి భూస్వామ్య విధానంతోబాటు, భూస్వాములతోబాటు, ధనిక రైతుల వ్యవస్థనుకూడా నిర్మూలించకూడదు మధ్యతరగతి రైతుల్ని భూస్వాములుగాగాని, ధనిక రైతులుగాగాని వర్గీకరణచేసి, వారిపై దాడిచేయటం అసలే పనికిరాదు కొత్త "నిర్ణయాల"లో భూస్వాములకూ - ధనిక రైతులకూ మధ్య, ధనిక రైతులకూ - మధ్యతరగతిరైతులకూ మధ్య. చూపబడిన వ్యత్యాసాన్ని గురించి నొక్కి చెప్పడానికి కారణం యిదే.

ఇలాగే కొద్దిపాటి భూమిని కౌలుకిచ్చే వారిని భూస్వాముల క్రింద జమ కట్టకూడదు మరోవైపు అనేక వేషాలు వేసుకొనే నిజమైన భూస్వాములు వ్యవసాయ సంస్కరణ యొక్క భారాన్ని తప్పించుకోనీయకూడదు. ఉదాహరణకు, కొందరు

భూస్వాములు తమ కుటుంబాల్లో యితర వృత్తులు చేసుకొనే వారున్నారనే సాకుతో, కొద్దిపాటి భూమినే కౌలుకిచ్చామని చెప్పుకొని తప్పించుకోజూస్తారు. ఇలాంటి మోసాలు జరక్కుండా చూడ్డానికే కొత్త 'నిర్ణయాల'లో భూస్వాములకూ-కొద్దిపాటి భూమిని కౌలుకిచ్చేవారికీ మధ్య చూపవలసిన వ్యత్యాసాన్ని గురించి నొక్కి-చెప్పడం జరిగింది భూస్వాములకూ, ఇతర వర్గాలకూ మధ్యగల వ్యత్యాసాన్ని గురించి అంత స్పష్టంగా చెప్పడానికి కారణమిదే.

వ్యవసాయ సంస్కరణలు అమలు జరిపేటప్పుడు మరో ముఖ్య విషయం జ్ఞాపకముంచుకోవాలి. ఫ్యూడల్ దోపిడీకి సాధనాలుగా వినియోగపడే భూమినీ, ఇతర ఆస్తుల్నీ స్వాధీనం చేసుకొనే సందర్భంలో భూస్వామి యొక్క పారిశ్రామిక సంస్థలనుగాని, వర్తక ప్రయోజనాలుగాని స్వాధీనం చేసుకోకూడదు వాటితో ప్రత్యక్ష సంబంధమున్న భూములనూ, ఆస్తిని కూడా ముట్టుకోకూడదు. ఈ విషయంలో పొరపాట్లు జరక్కుండా చూడ్డానికి కొత్త 'నిర్ణయాల'లో కొన్ని ఖచ్చితమయిన నిర్వచనాలు చేయబడ్డాయి ఏకకాలంలో పరిశ్రమలు నడిపే, లేదా వ్యాపారంచేసే భూస్వాములెవరో, ఏకకాలంలో భూస్వాములుగా వుండే వర్తకులూ పారిశ్రామిక వేత్తలు ఎవరో, ఫ్యూడల్ భూస్వాములవర్గంలోకి రాకుండా మరొక వర్గంలోకివచ్చే భూస్వాములెవరో, ఏకకాలంలో భూస్వాములుగా వుండే యితర వర్గాలవారెవరో స్పష్టంగా నిర్వచింపబడింది.

చారిత్రక పరిణామదృష్ట్యా చూచినట్లయితే పాతచైనా సమాజం పరివర్తన దశలో ఉంది. అది పెట్టుబడిదారీ సమాజమూకాదు; పూర్తిగా ఫ్యూడల్ సమాజమూ కాదు అర్ధఫ్యూడల్ సమాజంగా దాన్ని నిర్వచించవచ్చు, లేక 100కి 30 వంతులు పెట్టుబడిదారీ లక్షణాలు, 70 వంతులు ఫ్యూడల్ లక్షణాలూ, గలిగిన సమాజంగాదాన్ని పరగణించవచ్చు. అందువల్ల ఆర్థికంగా పరివర్తన దశలో ఉన్నవారు చైనాలో చాల మంది ఉన్నారు అంటే ఏకకాలంలో ఒకటికంటే ఎక్కువ వర్గాల లక్షణాలున్నవారు చాలమంది వున్నారు. వ్యవసాయ సంస్కరణలు అమలు జరిపేటప్పుడు ఇలాంటి వారికీ- భూస్వాములకూ మధ్య సరైన వ్యత్యాసాన్ని చూపాలి. అనేక సైజుల "ఫ్యూడల్ తోకలు" కొందరి కున్నప్పటికీ, వారు మరో వర్గం క్రిందికి రావచ్చు అట్టి భూస్వాములయెడ ఇంకొక వైఖరి నవలంబించాలి. అన్నిటికంటే పెద్దతోకను వెంటనే కత్తిరించగలిగితే కత్తిరించివేయాలి అంతకంటే చిన్న 'తోకల'ను ప్రస్తుతం విడిచిపెట్టగలిగితే వాటిని వెంటనే కత్తిరించడంవల్ల చెడు ఫలితాలు కలిగే టట్లుంటే వాటినలా విడిచిపెట్టాలి. సున్నిత చర్యల ద్వారా అవి వుండిపోయేటట్లు

చూడాలి. అలాగే, అనేక ప్రత్యేక సందర్భాలలో ఏ విధమైన విచక్షణ చూపాలో వివరింపబడింది

మూడవ విషయమేమంటే, వ్యవసాయ సంస్కరణ యొక్క అంతిమ లక్ష్యం వ్యవసాయోత్పత్తిని అభివృద్ధిచేయడం,ఉత్పత్తినీ శ్రమనూ ప్రోత్సహించడం. ఈ ప్రధానోద్దేశంతోనే యీ 'నిర్ణయాలు' జారీ చేయబడ్డాయి గ్రామీణ ప్రజల్ని వర్గీకరణ చేయడంలో ప్రజలు ఏ విధంగా వస్తూత్పత్తి చేస్తారు అనే సూత్రాన్ని అన్వయించేటప్పుడు ప్రత్యేక సమస్యలను జాగ్రత్తగా పరిష్కరించవలసి ఉంటుంది. ఉదాహరణకు, భూస్వాముల కుటుంబాలలో కొందరు వ్యవసాయపనుల్లో పాల్గొంటూ ఉండవచ్చు అట్టివారిని మిగతా కుటుంబ సభ్యులతో సమానంగా చూడకూడదు వారి పట్ల ప్రత్యేక దృక్పథ మవలంబించాలి అట్టి వ్యక్తిపై మిగతా కుటుంబ సభ్యులు పెత్తనం చెలాయిస్తుంటే అతన్ని కష్టజీవిగా వర్గీకరణ చేయాలి కొంతమంది భూస్వాములు ప్రజా ప్రభుత్వం యొక్క చట్టాలను, నిర్ణయాలను ఎన్నడూ ధిక్కరించని వారయియుండవచ్చు వ్యవసాయ సంస్కరణ అమలులోకి వచ్చాక వరుసగా అయిదు సంవత్సరాల వరకు వారు స్వయంగా వ్యవసాయ పనులలోను, ఉత్పత్తి లోను పాల్గొన్నవారై వుండవచ్చు అప్పుడు వారి పేర్లను భూస్వాముల జాబితానుంచి తొలగించవలసి వుంటుంది. వ్యవసాయ సంస్కరణలను అమలుజరిపేటప్పుడు భూస్వాములలో కొందరు మరొకవర్గం క్రిందికి కూడా రావచ్చు అలాంటి వారిని ఆ ఇతరవర్గాల క్రిందికే తీసుకురావాలి ఈ నిబంధనలన్నీ, అధికోత్పత్తికనుగుణంగా వ్యవసాయ సంస్కరణ వుండాలనే నిర్ణయాన్ని పురస్కరించుకొని చేయబడ్డాయి.

ఈ నిర్ణయాలు చైనా గ్రామసీమల్లో వివిధవర్గాల మధ్యగల సంబంధాలను వున్నవివున్నట్లు ప్రతిబింబిస్తున్నాయి ప్రస్తుత వ్యవసాయ సంస్కరణ విధానానికవి ఎంతో సహాయకారిగా వుంటాయి, దాని కనుగుణంగా అవి తయారు చేయబడ్డాయి. గత వ్యవసాయ సంస్కరణ అనుభవంలో అనేక పరీక్షలకవి నిలబడ్డాయి అలాంటి మార్గదర్శి సహాయంతో వ్యవసాయ సంస్కరణ కొత్త విముక్త ప్రాంతాల్లో సరియైన నాయకత్వంక్రింద క్రమపద్ధతిలో అమలుజరిగి తీరుతుందని ధైర్యంగా ఆశించవచ్చు.

— 'పీపుల్స్ చైనా' ప్రత్యేక అనుబంధం 1950 అక్టోబరు 16

# గ్రామీణ ప్రజల వర్గీకరణ

## (చైనా కేంద్ర ప్రజాప్రభుత్వపు పరిపాలనా సంఘం 1950 ఆగస్టు 4వ తేదీన ఆమోదించిన నిర్ణయాలు)

1. చైనా కేంద్ర ప్రజాప్రభుత్వం 1950 జూన్ 30వ తేదీన వ్యవసాయ సంస్కరణచట్టాన్ని సవ్యంగా అమలుజరవడానికి ఈ నిర్ణయాలు చేయబడ్డాయి.

2. కేంద్ర ప్రజాప్రభుత్వపు పరిపాలనాసంఘం అభిప్రాయమేమంటే వ్యవసాయ సమస్యలకు సరియైన పరిష్కారమార్గం చూపడానికి 1933లో జూషిన్ కేంద్ర ప్రజాతంత్ర ప్రభుత్వం రెండు కరపత్రాలు జారీచేసింది. వాటిలో మొదటిది 'గ్రామసీమల్లోని ప్రజల నెలా వర్గీకరణ చేయాలి ' రెండవది 'వ్యవసాయ సంస్కరణ లకు సంబంధించిన కొన్ని సమస్యలు, వాటిపై నిర్ణయాలు ' వీటిలో అంతగా ప్రాధా న్యతలేని కొన్ని సెక్షన్లు ఇప్పుడు పాతబడిపోయినా, మిగతావన్నీ ప్రస్తుత వ్యవసాయ సంస్కరణకు ప్రధానంగా వర్తిస్తాయి ఆ రెండు డాక్యుమెంట్లను చైనా కమ్యూనిస్టు పార్టీ కేంద్రకమిటీ తిరిగి 1948 మే 25 వ తేదీన బహిరంగపరచింది అవి వ్యవ సాయ సంస్కరణలను ప్రవేశపెట్టేటప్పుడు అమలు జరపబడ్డాయి. ప్రస్తుత వ్యవ సాయ సంస్కరణల్లో కూడా వాటిని అమలుజరుపవచ్చునని రుజువయింది అందు వల్ల కేంద్ర ప్రజాప్రభుత్వపు పరిపాలనా సంఘం ముందుముందు చైనా వ్యవసాయ సమస్యలను సవ్యంగా పరిష్కరించేటందుకు ఆ రెండు డాక్యుమెంట్లను కొద్దిపాటి మార్పులతోను, కొత్త అంశాలతోను తిరిగి ప్రచురిస్తోంది ఈ కొత్త అంశాలలోకొన్ని పాత డాక్యుమెంట్లలోనే ఆయా సెక్షన్ల చివర 'ప్రభుత్వపరిపాలనా సంఘపు అను బంధ నిర్ణయాలు' అనే శీర్షికగా చేర్చబడ్డాయి మిగతావి కొత్త అనుబంధ రూపంలో 'ప్రభుత్వ పరిపాలనా సంఘపు కొత్త నిర్ణయాలు' అనేశీర్షికగా చేర్చబడ్డాయి

3 ఈ 'నిర్ణయాల'లోని నిబంధనల్లో దేని వ్యాఖ్యానమైనా వ్యవసాయ సంస్కరణ చట్టంతో భేదించినట్లయితే, అప్పుడు వ్యవసాయ సంస్కరణ చట్టమే వర్తిస్తుంది

4. వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు విభిన్నప్రాంతాల, పరిస్థితుల కనుగుణంగా యీ డాక్యుమెంట్లలోని మూలసూత్రాలకు కట్టుబడియుంటూ, గ్రామీణ ప్రజల వర్గీ కరణను గురించి అనుబంధ నిర్ణయాలను జారీచేయవచ్చు. అయితే అట్టి అనుబంధ నిర్ణయాలు ప్రభుత్వ పరిపాలనా సంఘంయొక్క అనుమతిని పొందాలి.

# గ్రామసీమల్లో ప్రజలనెలా వర్గీకరణచేయాలి ?

## 1. భూస్వామి

ఒకవ్యక్తి సొంతభూమిని కలిగియుంటూ తాను స్వయంగా ఎట్టి శ్రమ చేయకుండా, లేదా అనుబంధ శ్రమమాత్రమేచేస్తూ, యితరుల శ్రమను దోచుకోవడం ద్వారా జీవిస్తూవుంటే అట్టి వ్యక్తిని భూస్వామిగా వర్గీకరణ చేయాలి. భూస్వాముల దోపిడీ ప్రధానంగా శిస్తుల రూపంలోను, అప్పుల రూపంలోను, కూలీలచేత పని చేయించుకొనే రూపంలోను, లేదా ఏకకాలంలో పరిశ్రమలనుగానీ వ్యాపారంగాని నడిపేరూపంలోను వుంటుంది వీటన్నిటిలోను రైతులనుంచి శిస్తులు వసూలుచేసే పద్ధతి అన్నిటికంటే ప్రధానమైనది. పబ్లిక్ సంస్థల భూములను మేనేజిమెంటుచేయడం, విద్యాలయాల భూమినుంచి * శిస్తులు వసూలు చేయడంకూడా శిస్తువసూళ్ళద్వారా దోపిడీచేసే పద్ధతే

భూస్వాముల్లో కొందరు దివాళాతీసిన వారుంటారు వారికి పని చేయగల దారుఢ్యం వున్నప్పటికీ, ఎట్టి శ్రమ చేయరు. వారి జీవిత విధానం సాధారణమైన మధ్యతరగతి రైతుకంటే ఉచ్ఛస్థాయిలో ఉంటుంది ఇలాంటివారందరినీ భూస్వాములు గానే పరిగణించాలి

స్వతంత్ర సేనా నాయకులు, నిరంకుశాధికారులు, స్థానిక ప్రజాశత్రువులు, దుర్మార్గులైన గ్రామ పెత్తందార్లు - వీరు భూస్వామ్యవర్గానికి రాజకీయ ప్రతినిధులని వీరు భూస్వాములందరిలోను ఎక్కువ దుర్మార్గులు, క్రూరులు. (ధనిక రైతుల్లోకూడా ప్రజాశత్రువులు, చిన్న గ్రామ పెత్తందార్లు ఉంటారు )

ఏ వ్యక్తి అయినా భూస్వాములు భూమిని మేనేజిమెంటు చేస్తూ, రైతుల వద్ద శిస్తులు వసూలుచేస్తూ, రైతుల్ని భూస్వాములుచేసే దోపిడీమీదనే ప్రధానంగా ఆధారపడుతూ, సామాన్యమైన మధ్యతరగతి రైతుకంటే ఉన్నతస్థాయిలో జీవితం గడుపుతూంటే అట్టి వ్యక్తిని భూస్వాముల్ని చూచినట్లే చూడాలి

(ప్రభుత్వ పరిపాలనా సంఘపు అనుబంధ నిర్ణయాలు)

---

* ఇట్టి భూములనుంచి వచ్చే ఆదాయం విద్యాలయాల పోషణకు ఉపయోగపడుతుంది.

ఎ) ఏ వ్యక్తి అయినా భూస్వాములవద్ద పెద్ద పెద్ద భూములు కౌలుకు తీసికొని, తాను స్వయంగా ఎట్టి శ్రమ చేయకుండా ఆ భూములను యితరులకు కౌలుకిస్తూ, సాధారణమైన మధ్యతరగతి రైతుకంటే ఉన్నత స్థాయిలో జీవితం గడుపుతూ వుంటే, అట్టి వ్యక్తిని చిన్న భూస్వామిగా పరిగణించాలి చిన్న భూస్వాముల్ని ఇతర భూస్వాములందరి మాదిరిగానే చూడాలి అయితే చిన్న భూస్వామి కొంత భూమిని సాగుచేస్తుంటే మాత్రం అతన్ని ధనిక రైతుగా పరిగణించాలి.

బి) విప్లవ సైనికులుగాని, వీర మరణం చెందినవారిపై జీవనానికి ఆధారపడేవారుగాని, కార్మికులుగాని, ఉద్యోగులుగాని, వృత్తులకు చెందినవారు గాని, మూటల వర్తకులుగానీ, తదితరులు గాని తదితర సమస్యల్లో పాల్గొంటూన్న కారణం చేత, ఏ పనీ చేయలేకపోవడం వల్ల, తనభూమిని యితరులకు కౌలుకిస్తే, అట్టి వారిని భూస్వాములుగా వర్గీకరణ చేయకూడదు వారివృత్తినిబట్టి వర్గ విభజన చేయాలి, లేదా వారినీ కొద్దిపాటి భూములను కౌలుకిచ్చేవారి తరగతిలో చేర్చాలి. అలాంటివారి భూ సమస్యను వ్యవసాయ సంస్కరణ చట్టంయొక్క 5వ నిబంధన ప్రకారం పరిష్కరించాలి *

సి) ఏ వ్యక్తి అయినా మరొక వృత్తి చేసుకుంటూ, తన సొంత భూమిని ఇతరులకు కౌలుకిస్తే ఆ భూమియొక్క వైశాల్యం ఒక్కొక్క భూస్వామికుటుంబం యొక్క సగటు భూమికంటే అధికంగా వుంటే, అతనికి దేనివల్ల ఎక్కువ ఆదాయం వస్తుందో లెక్క కట్టి, దాన్నిబట్టి ఆ వ్యక్తిని వర్గీకరణ చేయాలి. అలాంటి వ్యక్తిని మరో మార్గానికి చెందియుంటూ భూస్వామిగా ఉండే వ్యక్తిగానైనా పరిగణించాలి

---

* వ్యవసాయ సంస్కరణ చట్టంలో 5 వ నిబంధన · విప్లవ సైనికులుగాని, వీర మరణం చెందినవారి డిపెండెంట్లుగాని, కార్మికులుగాని, వుద్యోగులుగాని వివిధ వృత్తులకు చెందినవారుగాని, మూటల వర్తకులుగాని, తదితరులుగాని వ్యవసాయేతర పనుల్లో పాల్గొంటున్నా లేక పనిచేయడానికి తగినంత శ్రమశక్తి లేకపోయినా అట్టివారు తమ భూములను యితరులకు కౌలుకిస్తే వారిని భూస్వాములుగా వర్గీకరణ చేయకూడదు. ఆ ప్రాంతంలో ఒక్కొక్క రైతు కుటుంబానికి సగటున ఎంత భూమి వుంటుందో లెక్క కట్టి, అంతకంటే సగటున రెండు రెట్లు అధికంగా పై కుటుంబాల వారికుంటే, ఆ భూమిని ముట్టుకోకూడదు. (ఉదాహరణకు ఆ ప్రాంతంలో ఒక్కొక్క రైతు కుటుంబానికి సగటున రెండేసి "మౌ"లకు మించకుండా ఉండాలి); ఆ పరిమితిని దాటినట్లయితే అదనపు భూమిని స్వాధీనం చేసుకోవచ్చు కానీ, యజమాని సొంతంగా శ్రమచేసి ఆ భూమిని కొనుక్కున్నట్లయితే, లేదా ఒంటరిగా నివసించే ముసలాలుగాని, తల్లిదండ్రులు లేనివారుగాని, వ్యాధిగ్రస్తులుగాని యీ భూమిపైనే ఆధారపడుతూన్నట్లయితే, ఆయా సందర్భాలనుబట్టి రెండురెట్లకుమించి ఉన్నప్పటికీ ఆ భూమిని విడిచిపెట్టవచ్చు.

లేదా భూస్వామిగా వుంటూ మరో వర్గానికి చెందిన వ్యక్తిగా అయినా పరిగణించాలి. అతని భూమి ఆ యితర వృత్తులకు ప్రత్యక్షంగా ఉపయోగ పడుతుంటె దాన్ని స్వాధీనం చేసుకోకూడదు.

డి) వివిధ ప్రాంతాల్లో ఒక్కొక్క భూస్వామి కుటుంబంయొక్క సగటు భూమిని నిర్ణయించేటప్పుడు ఒక కౌంటీని, లేదా అనేక కౌంటీలను ఒక యూనిటుగా తీసుకోవాలి ఒక ప్రత్యేకమైన జిల్లా ప్రజా ప్రభుత్వం, లేదా కౌంటీ ప్రభుత్వం, రాష్ట్ర ప్రజా ప్రభుత్వపు అనుమతిని తీసుకున్న తర్వాతనే ఒక్కొక్క భూస్వామి కుటుంబంయొక్క సగటు భూమిని నిర్ణయించాలి.

## 2. ధనిక రైతు

సాధారణంగా ధనిక రైతుకు సొంత భూమి ఉంటుంది. కాని కొంతమంది ధనికరైతులకు సొంత భూమి కొంత, ఇతరులవద్ద కౌలుకు తీసుకున్నది కొంత ఉండ వచ్చు. మరికొందరు పూర్తిగా యితరులవద్ద భూమిని కౌలుకు తీసుకోవచ్చు. సాధార ణంగా ధనికరైతులకు ఇతరులకంటె మంచి ఉత్పత్తి సాధనాలు, కొంత పెట్టుబడి ఉంటాయి. వారు స్వయంగా శ్రమచేస్తారు. కాని వారిఆదాయంలో అధికభాగం ఇతరుల శ్రమను ఎడతెగకుండాదోచుకోవడంద్వారానే వస్తుంది ధనికరైతులుచేసేదోపిడీ ప్రధా నంగాపాలేళ్ళశ్రమను దోచుకోడంలోఉంటుంది. ఇదికాక,వారు కొంతభూమిని ఇతరులకు కౌలుకీయవచ్చు.లేదా వడ్డీవ్యాపారంచేయవచ్చు లేదా పరిశ్రమలునడవడమో,వ్యాపారం చేయటమో చేయవచ్చు. ధనిక రైతుల్లో చాలమంది పబ్లిక్ సంస్థల భూములను కూడా మేనేజిమెంటు చేస్తారు. ధనిక రైతుల్లో కొందరికి సారవంతమైన భూమి చాల ఉంటుంది. అట్టివారు స్వయంగా శ్రమచేస్తూ పాలేళ్ళను నియమించుకోరు. కాని అట్టి వారు యితర రైతుల్ని శిస్తుల రూపంలోను, వడ్డీ రూపంలోను దోచుకుంటారు. అలాంటి వారందరినీ ధనిక రైతులుగానే పరిగణించాలి. ధనిక రైతులు చేసే దోపిడీ ఎడతెగకుండా ఉంటుంది. అనేక సందర్భాలలో అట్టి దోపిడీల వల్ల వచ్చే ఆదాయమే అధికంగా ఉంటుంది.

(ప్రభుత్వ పరిపాలనా సంఘపు అనుబంధ నిర్ణయాలు)

(ఎ) ఒక ధనిక రైతు యితరులకు కౌలుకిచ్చిన భూమి తానూ, తన పాలేళ్ళు కలిసి సాగుచేసే భూమికంటే ఎక్కువగా ఉంటే, అతనిని అర్ధ భూస్వామి లక్షణాలుగల ధనికరైతుగా పరిగణించవలసి యుంటుంది. ధనికరైతుల భూమినీ, అర్ధ

భూస్వామి లక్షణాలుగల ధనిక రైతుల భూమినీ వ్యవసాయ సంస్కరణ చట్టంలోని 6 వ నిబంధన ప్రకారం పరిష్కారం చేయాలి *

(బి) ఒక భూస్వామి కుటుంబంలో కొందరు సభ్యులు సంవత్సరం పొడుగునా ప్రధాన వ్యవసాయ పనుల్లో పాల్గొంటూ ఉండవచ్చు. లేదా కూలీలను నియమించి కొంత భూమిని సాగుచేస్తూ ఉండవచ్చు అట్టి కుటుంబానికున్న మొత్తం భూమిలో అధిక భాగాన్ని కౌలుకిచ్చినట్లయితే, అలా కౌలుకిచ్చిన భూమి సొంతంగా సాగయ్యే భూమికన్న మూడు రెట్లు అధికంగా ఉన్నట్లయితే అట్టి కుటుంబాన్ని భూస్వామి కుటుంబంగా పరిగణించాలి (ఉదాహరణకు 150 'మా'ల భూమిని కౌలుకిచ్చి 50 'మా'ల భూమిని స్వయంగాగాని, కూలీల సహాయంతోగాని చేసుకొంటూన్నట్లయితే లేదా ఎక్కువ విస్తీర్ణం గలిగిన భూములుండి, సొంతంగాగాని కూలీల సహాయంతోగాని సాగుచేయబడు భూమికంటే రెట్టింపు భూమిని, లేక అంతకంటే ఎక్కువ భూమిని కౌలుకిస్తే కూడా అట్టి కుటుంబాన్ని భూస్వామి కుటుంబంగానే పరిగణించాలి

(ఉదాహరణ 200 మా' లను కౌలుకిచ్చి 100 'మా'లను స్వయంగా గాని, కూలీల సహాయంతోగాని సాగుచేసుకుంటే) అట్టి కుటుంబంయొక్క భూమిని ఇతర ఆస్తులను వ్యవసాయ సంస్కరణ చట్టంలోని 2 వ నిబంధన ప్రకారం స్వాధీనం చేసుకోవాలి •

---

* ఆరవ నిబంధన ధనికరైతులు తమ సొంతభూమిని స్వయంగాగాని, కూలీలను నియమించిగాని సాగుచేసుకొంటుంటే ఆ భూమిని ఎవరూ స్వాధీనంచేసుకోకూడదు వారి యితర ఆస్తుల విషయంకూడా ఇంతే

"ధనికరైతులు కౌలుకిచ్చే కొద్దిపాటి భూముల్నికూడా ముట్టుకోకూడదు. అయితే కొన్ని ప్రత్యేక ప్రాంతాలలోమాత్రం అలాంటి భూమిని పూర్తిగాగాని, కొంతభాగంగానీ రాష్ట్ర ప్రభుత్వాల అనుమతితో లేదా అంతకంటె పై సంస్థల అనుమతితో స్వాధీనంచేసుకోవచ్చు."

"అర్ధభూస్వామి లక్షణాలుగల ధనికరైతులు తమ భూమిలోకొంత యితరులకు కౌలుకిస్తే, అలాంటి భూమి సొంతంగాగాని, కూలీల సహాయంతోగాని సాగుచేసే భూమికంటే ఎక్కువగావుంటే దాన్ని రిక్విజిషన్ చేయవచ్చు.

ధనిక రైతులు కొంతభూమిని కౌలుకిచ్చి కొంత కౌలుకు తీసుకుంటే, ఏది యెక్కువో లెక్కకట్టి వారి భూమి విస్తీర్ణాన్ని నిర్ణయించాలి."

• 2వ నిబంధన "భూస్వాముల భూమిని, పశువుల్ని, వ్యవసాయ పరికరాలను, అదనపు ధాన్యాన్ని, గ్రామసీమల్లో వారికున్న అదనపు యిండ్లను స్వాధీనం చేసుకోవాలి. వారికి చెందిన యితర ఆస్తులను స్వాధీనం చేసుకోకూడదు."

అయితే ఆ కుటుంబం సొంతంగా శ్రమచేసి సాగుచేసే భూమిని మాత్రం తగువిధంగా సర్దుబాటుచేసి ప్రధానంగా ఆ కుటుంబానికి విడిచిపెట్టాలి. ఆ కుటుంబంలో స్వయంగా శ్రమచేసే సభ్యుల స్థానం పైచేయిగా కాకుండా క్రింది చేయిగా వుంటే అట్టివారిని ఇతర కుటుంబసభ్యులతో కలిపి వర్గీకరణ చేయకూడదు; వారిని తగువిధంగా కష్టజీవులుగా పరిగణించాలి.

## 3. మధ్యతరగతి రైతు

చాలమంది మధ్యతరగతి రైతులకు సొంతభూమి వుండేది. కొందరికి సొంత భూమి కొంత, యితరులనుంచి కౌలు తీసుకున్న భూమి కొంత ఉంటుంది. కొందరికి సొంత భూమి అసలే వుండదు; అంత భూమినీ యితరుల నుంచి కౌలుకు తీసుకుంటారు. సర్వసాధారణంగా మధ్యతరగతి రైతులకు కొన్ని వ్యవసాయ పరికరాలుంటాయి. వారు పూర్తిగాగాని, ప్రధానంగాగాని సొంత శ్రమమీద ఆధారపడి పొట్టపోసుకుంటారు. సాధారణంగా మధ్యతరగతి రైతులు యితరుల శ్రమను దోచుకోరు. చాలమంది శిస్తుల రూపంలోను, వడ్డీ రూపంలోనూ యితరులచే కొద్దిగా దోచుకోబడతారు. సర్వసాధారణంగా వారు తమ శ్రమ శక్తిని అమ్ముకోరు. (అంటే ఇతరులవద్ద కూలికి పనిచేయరు—సం.) కొందరు మధ్యతరగతి రైతులు యితరుల్ని కొద్దిగా దోచుకుంటారు. (ఇట్టివారు సంపన్న మధ్యతరగతి రైతుల క్రిందికి వస్తారు) అయితే యితరుల్ని వీరు ఎడతెగకుండా దోచుకోరు: ఆ దోపిడీవల్ల లభించే ఆదాయంకూడా వారి ప్రధానమైన జీవనాధారంకాదు. ఇట్టివారినికూడా మధ్యతరగతి రైతులుగానే పరిగణించాలి.

## 4. పేదరైతు

పేదరైతుల్లో కొందరికి సరిపోని వ్యవసాయ పరికరాలు, సాగుచేసే భూమిలో కొంతభాగం ఉండవచ్చు. కొందరికి సొంతభూమి ఏమీ లేకుండా, సరిపోని వ్యవసాయ పరికరాలుమాత్రం ఉంటాయి. సాధారణంగా వారు యితరులవద్ద భూమిని కౌలుకు తీసుకొని దున్నుకుంటారు. శిస్తుల రూపంలోను, వడ్డీ రూపంలోను, కొంత వరకు కూలిరూపంలోను యితరులచే దోచుకోబడతారు. ఇట్టివారి నందరినీ పేదరైతులుగా వర్గీకరణ చేయాలి.

సర్వసాధారణంగా మధ్యతరగతి రైతులు తమ శ్రమ శక్తిని యితరుల కమ్ముకోనవసరం లేదు. పేదరైతులుమాత్రం కొన్ని సమయాలలో తమ శ్రమశక్తిని అమ్ముకోవలసివుంటుంది. మధ్య తరగతి రైతులకూ, పేద రైతులకూగల వ్యత్యాసానికి మూలం యిదే.

## 5. వ్యవసాయ కూలీ

వ్యవసాయ కూలీలకూ (పాలేర్లుకూడా వీరి క్రిందకే వస్తారు) సాధారణంగా సొంత భూమిగాని, వ్యవసాయ పరికరాలుగాని ఉండవు. కొందరికి మాత్రం బహు కొద్దిగా భూమి, వ్యవసాయ పరికరాలు ఉంటాయి వారు పూర్తిగా గాని, ప్రధానంగా గాని తమ శ్రమ శక్తిని యితరుల కమ్ముకొని పొట్టపోసుకుంటారు వీరందరినీ వ్యవసాయ కూలీలుగా వర్గీకరణ చేయవలసి యుంటుంది.

# చైనాలో వ్యవసాయ సంస్కరణకు సంబంధించిన కొన్ని సమస్యలు వాటిపై నిర్ణయాలు

రైతులకు భూమిని పంచిపెట్టే విషయంలోనూ, భూమిని గురించి పరిశోధనలు చేసే విషయంలోనూ అనేక సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. ఇట్టి సమస్యలపై పాత డాక్యుమెంట్లలో తగినంత స్పష్టంగా నిబంధనలు లేకపోవడంవల్ల గానీ, వున్న నిబంధనలు వ్యాఖ్యానించడంలోగాని ప్రభుత్వ ప్రతినిధులు తప్పుడు మార్గమవలంబించడంవల్ల గానీ, వ్యవసాయ సంస్కరణలు అమలు జరిపేటప్పుడు కొన్ని పొరబాట్లు జరుగుతున్నాయి. ప్రభుత్వ పరిపాలనా సంఘం రైతాంగ పోరాటాన్ని సక్రమంగా అభివృద్ధి చేసేందుకూ, యిలాంటి సమస్యలపై జరిగే పొరబాట్లను సరిదిద్దేటందుకూ "గ్రామీణ ప్రజలనెలా వర్గీకరణ చేయాలి" అనే డాక్యుమెంటును (భూస్వాములనీ, ధనిక రైతులనీ, మధ్య తరగతి రైతులనీ, పేదరైతులనీ, వ్యవసాయ కూలీలనూ నిర్వచించడంలో అనుసరించవలసిన సూత్రాలు అందులో వున్నాయి) ఆమోదించటంతోబాటు ఈ క్రింది నిర్ణయాలు కూడా చేసింది.

## 1. శ్రమ – అనుబంధ శ్రమ

సాధారణ పరిస్థితిలో, ఏ కుటుంబంలోనైనా ఒక సభ్యుడు సంవత్సరంలో నాలుగు నెలలు ప్రధానశ్రమ చేసేవాడయితే అట్టి కుటుంబం శ్రమచేసే కుటుంబంగా పరిగణింపబడుతుంది. ఏ కుటుంబంలోనైనా ఒక సభ్యుడు సంవత్సరంలో నాలుగు నెలలకంటే తక్కువ కాలం ప్రధానశ్రమ చేసేవాడయితే లేదా సంవత్సరంలో నాలుగు నెలల ప్రధాన శ్రమ కాకుండా మామూలు శ్రమ చేసేవాడయితే అట్టి కుటుంబం అనుబంధ శ్రమ చేస్తూన్నట్లు పరిగణింపబడుతుంది.

వివరణ : ఈ సందర్భంలో క్రింది విషయాలు గుర్తుంచుకోవాలి.

1. ధనిక రైతులు శ్రమచేస్తారు. కాని భూస్వాములు శ్రమచేయరు. లేదా అనుబంధ శ్రమ మాత్రమే చేస్తారు. అంటే ధనిక రైతుకూ, భూస్వామికీ మధ్య వ్యత్యాసం చూపేటప్పుడు శ్రమను ప్రధాన విషయంగా తీసుకోవాలన్నమాట.

2. ఏ కుటుంబంలోనైనా శ్రమచేసే వ్యక్తి ఒక్కడైనా వుండాలని విధింపబడింది. ఒక కుటుంబంలో చాలామంది సభ్యులుండి, వారిలో ఒకరు శ్రమ చేస్తున్నట్లయితే, అట్టి కుటుంబం శ్రమచేసే కుటుంబంగా పరిగణింపబడుతుంది. కొందరు దీన్ని అంగీకరించరు. ఒక కుటుంబంలో ఇద్దరుగాని, అంతాగాని శ్రమచేస్తున్నప్పుడే ఆ కుటుంబాన్ని శ్రమచేసే కుటుంబంగా పరిగణించాలని వారంటారు. ఇది సరికాదు.

3. ఏ వ్యక్తి అయినా శ్రమ చేయవలసిన కాలపరిమితి నాలుగు నెలలని విధింపబడింది. శ్రమకూ, అనుబంధ శ్రమకూ వ్యత్యాసం (అనగా ధనిక రైతులకూ, భూస్వాములకూ వ్యత్యాసం) ఒక వ్యక్తి సంవత్సరంలో నాలుగు నెలలు అనుబంధ శ్రమ చేస్తున్నాడా లేక అంతకంటే తక్కువ కాలం అనుబంధ శ్రమ చేస్తున్నాడా అనే విషయం మీద ఆధారపడి వుంటుంది. కొందరు దీన్ని అంగీకరించరు. ఏ వ్యక్తి ఐనా సంవత్సరంలో ఆరు నెలలు ప్రధాన శ్రమ చేసివుంటేనే ఆ వ్యక్తి అనుబంధ శ్రమ చేస్తూన్నట్లు పరిగణించాలని వారంటారు. ఇది పొరబాటు.

4. ప్రధాన శ్రమ కంటే, వ్యవసాయోత్పత్తికి ప్రధానంగా అవసరమైన శ్రమ దున్నటం, విత్తులు నాటడం, కోయడం మొదలైన ఉత్పత్తి పద్ధతులన్నీ దీని క్రిందకు వస్తాయి.

5. అప్రధాన శ్రమ అంటే అనేక రకాలైన చిల్లర పనులు. వ్యవసాయోత్పత్తిలో వీటి ప్రాధాన్యత తక్కువ. కలుపుతీత, కూరగాయల పెంపకం, గొడ్లను కాయటం మొదలైన పనుల్లో సహాయం చేయడం వీటి క్రిందకి వస్తాయి.

6. ధనిక రైతులకూ, భూస్వాములకూ మధ్య వ్యత్యాసాన్ని నిర్ణయించడంలో శ్రమను ప్రధాన విషయంగా తీసుకోవాలి గనుక, యే వ్యక్తి ఐనా ప్రధాన శ్రమ చేయకుండా పాలేర్లచేత పనులు చేయించుకొంటూంటే, ఉత్పత్తిపై అతడు అజమాయిషీ చేసే బాధ్యత తీసుకొంటూన్నప్పటికీ కౌలు రూపంలోగాని, వడ్డీ రూపంలోగాని, తదితర విధాలుగా గాని అతడు దోపిడీ చేయకపోయినప్పటికీ అట్టి వ్యక్తిని భూస్వామిగానే పరిగణించవలసి వుంటుంది.

7. భూస్వాముల్ని వర్గీకరణ చేయడంలో కొంతకాల వ్యవధిని దృష్టిలో వుంచుకోవాలి. ఒక ప్రాంతం యేసంవత్సరంలో విముక్తి చేయబడిందో ఆ సంవత్సరాన్ని ఆధారంగా తీసుకొని, అంతకుముందు వరుసగా మూడు సంవత్సరాలు యేవ్యక్తి అయినా భూస్వామి జీవితం గడిపివున్నట్లయితే అతన్ని భూస్వామిగా పరిగణించాలి.

రైతులకు భూమిని పంచిపెట్టేటప్పుడు, భూమిని గురించి పరిశీలనలు చేసేటప్పుడు శ్రమకూ-అనుబంధ శ్రమకూ సంబంధించిన సమస్యల విషయంలో అనేక పొరబాట్లు జరిగాయి. శ్రమ అంటే అనుబంధ శ్రమ అనుకొని కొందరిని పొరబాటుగా భూస్వాముల క్రింద వర్గీకరణ చేయడం, అనుబంధ శ్రమ అంటే శ్రమ అనుకొని కొందరిని పొరబాటుగా ధనికరైతుల క్రింద వర్గీకరణ చేయడం జరిగింది. కారణమేమంటే, యింతకుపూర్వం భూస్వాములకూ - ధనిక రైతులకూ మధ్య స్పష్టమైన పరిమితులు నిర్ణయింపబడలేదు. ఇకనుండి పై నిబంధనలను అమలు జరిపితే అలాంటి పొరబాట్లు రావు

ఐతే యీ నిబంధనలు సాధారణ పరిస్థితులకు మాత్రమే వర్తిస్తాయి. ప్రత్యేక పరిస్థితుల్లో ప్రత్యేక విధానాలు అవలంబించాలి. ఈ ప్రత్యేక పరిస్థితులు రెండు రకాలు

మొదటి రకం ఒక పెద్ద భూస్వామి కుటుంబంలో వొక వ్యక్తి వ్యవసాయోత్పత్తిలో పాల్గొంటూ వుంటాడు కాని కౌలు రూపంలోనూ, వడ్డీ రూపంలోనూ యితరుల్ని అధికంగా దోచుకుంటూ వుంటాడు కౌలు రూపంలో అతడు 100 పికల్స్ ధాన్యం వసూలుచేసి, 1000 వెండి డాలర్లను అప్పుగా యిస్తాడనుకొందాం. అట్టి భూస్వామియొక్క కుటుంబ ఖర్చులు తక్కువగా వున్నట్లయితే ఆ కుటుంబంలో ఒక వ్యక్తి సంవత్సరానికి 4 నెలలకంటె ఎక్కువగా ప్రధానశ్రమ చేస్తున్నప్పటికి ఆ కుటుంబంయొక్క యజమానిని భూస్వామిగానే పరిగణించాలి ధనికరైతుగా పరిగణించకూడదు అయితే అతని కుటుంబమూ, ఖర్చులు ఎక్కువగా వుంటేమాత్రం ధనికరైతుగా పరిగణించాలి అతడు కౌలురూపంలో 100 పికల్సు ధాన్యం వసూలు చేస్తూ 1000 వెండి డాలర్లను అప్పుగా ఇస్తున్నప్పటికీ ప్రధానశ్రమ చేస్తుంటే ఆ కుటుంబ యజమాని ధనికరైతు క్రిందికే వస్తాడు.

రెండవరకం ఒక వ్యక్తి దోపిడీకి సంబంధించినంతవరకు భూస్వామి క్రిందకే వస్తాడు కాని అతని జీవన పరిస్థితుల్ని బట్టి అలా పరిగణించడానికి వీలు లేదు. ఉదాహరణకు ఒక వ్యక్తి పూర్వం ధనికరైతుగానో, మధ్యతరగతి రైతుగానో వుండేవాడనుకుందాం కాని స్వాతంత్ర్యానికి చాలా సంవత్సరాలు ముందు అతని కుటుంబంలో ప్రధాన శ్రమ చేసే వ్యక్తి వ్యాధిగ్రస్తుడు కావడంవల్లనో, చనిపోవడము వల్లనో తన భూమినంతటినీ కౌలుకీయవలసి వచ్చింది లేదా పాలేర్లను పెట్టుకొని వ్యవసాయం చేసుకోవల్సి వచ్చింది అంటే ఆ కుటుంబం ఎట్టి శ్రమ చేయకుండా జీవితం గడుపుతోందన్నమాట. అలాంటి కుటుంబ యజమానిని భూస్వామిగా వర్గీకరణ చేయడం పొరపాటు. పూర్వం అతనెట్టి జీవితం గడిపేవాడో చూచి దాన్నిబట్టి వర్గీకరణ చేయాలి.

మరొక ఉదాహరణ ఒక వ్యక్తి ఇప్పటికీ భూస్వామిగానే వుంటూ

తన భూమిని ఇతరులకు ట్రాన్స్ఫరు చేశాడనుకుందాం అతడు కొద్దిగా ఇతరుల శ్రమను దోచుకుంటాడు స్వయంగా అనుబంధ శ్రమ చేస్తాడు సాధారణ రైతు కంటే హీనమైన జీవితం గడుపుతుంటాడు అట్టి వ్యక్తిని రైతుగా పరిగణించవలసి వుంటుంది

పై విధమైన ప్రత్యేక పరిస్థితుల్ని దృష్టిలో వుంచుకోకుండా కొన్ని ప్రాంతాల్లో భూమిని పంచిపెట్టడం, భూమిని గురించి పరిశీలనలు చేయడం జరిగింది. అది పొరపాటు

( ప్రభుత్వ పరిపాలనా సంఘం యొక్క అనుబంధ నిర్ణయాలు )

(ఎ) ఒక పెద్ద కుటుంబంలో 15 మంది సభ్యులు వున్నారనుకుందాం వారిలో కాయకష్టం చేయగలవారిలో మూడవవంతు సంవత్సరానికి నాలుగునెలలు ప్రధానశ్రమ చేసేవారైతేనే అట్టి కుటుంబం శ్రమచేసే కుటుంబంగా పరిగణించ బడుతుంది

(బి) పైన చెప్పిన విధంగా ప్రధాన శ్రమ అంటే అర్థం వ్యవసాయోత్పత్తికి సంబంధించిన పెద్దపనులన్న మాట. సాధారణ పరిస్థితుల్లో భూస్వాముల్ని, ధనిక రైతుల్ని వర్గీకరణ చేసేటప్పుడు గుర్తుంచుకోవలసిన ప్రధానవిషయ మిదే అయితే భూస్వామి కుటుంబంలో ఒకవ్యక్తి మరోవిధమైన వృత్తి చేసుకుంటూ వున్నప్పటికీ, ఆ కుటుంబాన్ని ప్రధాన శ్రమచేసే కుటుంబంగానే పరిగణించాలి ఆ వ్యక్తియొక్క స్వభావాన్నిబట్టి, పరిస్థితినిబట్టే ఆ వ్యక్తిని వర్గీకరణ చేయాలి ఆ వర్గం యెడల చూపే వైఖరినే అతని యెడలకూడా చూపాలి ఉదాహరణకు భూస్వామి కుటుంబంలో ఏ వ్యక్తి అయినా రెగ్యులర్‌గా వైద్య వృత్తిగాని, ఉపాధ్యాయ వృత్తిగాని చేసుకుంటుంటే అతన్ని మెడికల్ ప్రాక్టీషనర్‌గానో, స్కూలు టీచర్‌గానో పరిగణించాలి

## 2. సంపన్న మధ్యతరగతి రైతు

మధ్యతరగతి రైతుల్లో సంపన్న మధ్యతరగతి రైతులు ఒక భాగం వారి జీవిత పరిస్థితులు మామూలు మధ తరగతి రైతుకంటే బాగుంటాయి సర్వసాధారణంగా వారు యితరుల శ్రమను కొద్దిగా దోచుకోవడంద్వారా లభించే ఆదాయం ఆ కుటుంబంయొక్క ఆదాయంలో 100 కి 15 శాతం మించదు

కొన్ని సందర్భాలలో మధ్యతరగతి రైతుకు దోపిడీవల్లలభించే ఆదాయం మొత్తం ఆదాయంలో 100 కి 15 మంచి 30 వరకూ కూడా వుండవచ్చు. అట్టి సందర్భాలలో ప్రజలు అభ్యంతరం చెప్పకపోతే ఆ వ్యక్తిని సంపన్న మధ్యతరగతి రైతుగానే పరిగణించాలి.

ప్రజా పరిపాలనలో మామూలు మధ్యతరగతి రైతులకిచ్చే రక్షణ సంపన్న మధ్యతరగతి రైతులకుకూడా యివ్వబడుతుంది

వివరణ ఈ సందర్భంలో క్రింది విషయాలు గుర్తుంచుకోవాలి

1 సంపన్న మధ్యతరగతి రైతులు మామూలు మధ్యతరగతి రైతుల్లోనే ఒక భాగం, ఐతే మామూలు మధ్యతరగతి రైతులకంటె వారు మంచి జీవితం గడుపుతారు సాధారణంగా వారు యితరుల శ్రమను కొద్దిగా దోచుకుంటారు మామూలు మధ్యతరగతి రైతులలా దోచుకోరు ఇదే వారిద్దరి మధ్యగల వ్యత్యాసం

2 సంపన్న మధ్యతరగతి రైతులకూ, ధనిక రైతులకూ భేదమేమంటే, సంపన్న మధ్యతరగతి రైతులకు దోపిడీవల్ల వచ్చే ఆదాయం మొత్తం కుటుంబ ఆదాయంలో 100కి 15 కంటే మించదు ధనిక రైతు ఆదాయం మాత్రం అంతకంటె మించుతుంది రైతుల్ని వర్గీకరణ చేసేటప్పుడు యీ వ్యత్యాసాన్ని గుర్తించవలసి వుంటుంది

3 సంపన్న మధ్యతరగతి రైతు యితరుల శ్రమను కొద్దిగా దోచుకోవడమంటే అర్థం పశువుల కాపరుల్నిగాని, రోజు కూలీలనుగాని, నెలవారి కూలీలనుగాని పెట్టుకోవడం కొద్దిగా ధనాన్ని అప్పుగా యివ్వడం, లేక తనఖా భూములమీద కొద్దిపాటి ధనాన్ని అప్పుగా యివ్వడం, స్కూళ్ళ భూమిమీద కొద్దిపాటి శిస్తు వసూలు చేయడం, లేక చిన్న చెక్కలను కౌలుకివ్వడం వగైరా ఏ రూపంలో అతడు యితరుల శ్రమను దోచుకుంటూన్నప్పటికీ ఆ దోపిడీవల్ల అతనికి వచ్చే ఆదాయం మాత్రం మొత్తం కుటుంబం ఆదాయంలో అధిక భాగంగా వుండకూడదు అంటే 100 కి 15 కంటే మించకూడదు అట్టి కుటుంబం ప్రధానంగా సొంత శ్రమ మీదనే ఆధారపడాలి.

4 ఏ ప్రాంతమైనా విముక్తిచేయడానికి కొద్దిరోజులకుముందు ఒక వ్యక్తి ధనిక రైతులతో సమానమైన దోపిడీ చేస్తున్నట్లయితే అట్టివానిని సంపన్న మధ్యతరగతి రైతుగా పరిగణించాలి అయితే అట్టి దోపిడీ రెండు సంవత్సరాల కంటె మించి వుండకూడదు

5 కొన్ని సంవత్సరాల్లో ఒక కుటుంబానికి దోపిడీవల్ల లభించే ఆదాయం 100 కి 15 కంటే ఎక్కువగాను 100 కి 30 కంటేతక్కువగాను వుండవచ్చు అప్పుడు ప్రజలకెట్టి అభ్యంతరం లేకపోతే, ఆ కుటుంబాన్ని ధనిక రైతు కుటుంబంగా పరిగణించవలసి వుంటుంది ఆ 'కొన్ని సందర్భాలు' యేవంటే దోపిడీవల్ల లభించే ఆదాయం 100 కి 15 కంటె మించి వున్నప్పటికీ, ఆ కుటుంబం చాలా పెద్ద కావటంవల్లా, కాయకష్టం చేయగలవారు చాలా కొద్దిమంది వుండడంవల్ల లేదా కరువు, వరదలు, అనావృష్టి, వ్యాధులు, మరణాలు మొదలైన వాటివల్ల అది సంపన్న కుటుంబం క్రిందకి రాదు అలాంటి సందర్భాలలో ఆ కుటుంబాన్ని మధ్యతరగతి రైతు కుటుంబంగా

పరిగణించాలి అయితే దోపిడీవల్ల వచ్చే ఆదాయం 100 కి 30 కంటె మించి వుండ కూడదు

అలాంటి సందర్భాలేవీ లేనప్పుడు ఆ కుటుంబానికి దోపిడీవల్ల లభించే ఆదాయం 100 కి 15 కంటె మించివున్నట్లయితే ధనిక రైతు కుటుంబంగా పరిగ ణించాలిగాని సంపన్న మధ్యతరగతి రైతు కుటుంబంగా పరిగణించకూడదు ఇలాంటి సందర్భాలలోనూ సరియైన నిర్ణయం తీసుకోవాలి.

సంపన్న మధ్యతరగతి రైతులు మొత్తం గ్రామీణ ప్రజలలో గణనీయ మైన సంఖ్యలో వుంటారు. అనేక ప్రాంతాల్లో రైతులకు భూమిని పంచిపెట్టేటప్పుడు, భూమిని గురించి పరిశీలనలు చేసేటప్పుడు మధ్యతరగతి రైతుల్ని ధనిక రైతులుగా పరిగణించటం జరిగింది ఇది పొరపాటు అనేక సందర్భాలలో సంపన్న మధ్య తరగతి రైతుల హక్కులను సంకుచిత పరచడం జరిగింది. దీన్ని వెంటనే సరిదిద్దు కోవాలి

## ఉ దా హ ర ణ లు

1. ఒక కుటుంబంలో 8 గురు సభ్యులుంటారు వారిలో యిద్దరు శ్రమ చేసేవారు ఆ కుటుంబానికున్న భూమిపై 50 పికల్స్ ధాన్యం పండడానికవకాశం వుంది కాని 35 పికల్స్ మాత్రమే పండుతున్నాయి. ప్రస్తుత ధరలనుబట్టి అంటే ఒక్కొక్క పికల్ నాల్గేసి వెండి డాలర్ల చొప్పున ఆ 35 పికల్స్ ధాన్యం మీద 140 వెండి డాలర్లు లభిస్తాయి మొత్తం భూమిని ఆ కుటుంబ సభ్యులే పూర్తిగా సాగుచేసు కుంటున్నారు. ఐదు గదులు గల ఇల్లు, ఒక యెద్దు, సంవత్సరానికి 13 వెండి డాలర్లు లభించే ఒక కుంట ఆ కుటుంబానికి వున్నాయి ఇదిగాక ఆ ప్రాంతాలలో పండే ప్రధానమైన ఆహారధాన్యాలుకాకుండా మిగతా ఆహారధాన్యాలమీద, పందుల పెంపకం మీద సంవత్సరానికి 300 వెండి డాలర్లు లభిస్తున్నాయి ఆ కుటుంబం నాలుగు సంవత్స రాల నుంచీ 3 పికల్స్ ధాన్యాన్ని 100 కి 50 రేటు చొప్పున అప్పు ఇస్తుంది (అంటే 1 ½ పికిల్స్ ధాన్యం, లేదా 6 వెండి డాలర్లు అన్నమాట)

అంతేగాక ఐదు సంవత్సరాలుగా ఆ కుటుంబం 100 వెండి డాలర్లను 100 కి 25 చొప్పున (అంటే 25 డాలర్లు అన్నమాట) అప్పు యిస్తోంది.

నిర్ణయం : ఈ కుటుంబం సొంత శ్రమ మీదనే ప్రధానంగా ఆధారపడు తోంది సొంత శ్రమలవల్ల వచ్చే ఆదాయం 250 వెండి డాలర్లు అప్పుల రూపంలో యితరుల్ని దోచుకోవడం ద్వారా వచ్చే ఆదాయం 21 డాలర్లు మొత్తం ఆదాయంలో యిది 100కి 15 కంటే తక్కువే. కుటుంబ ఖర్చులు కూడా తీసివేస్తే కొద్దిగా మిగులు తుంది. ఆ కుటుంబంలోని సభ్యులందరూ కొంచెం బాగానే జీవిస్తారు. వారు యితరు లను ఎక్కువగా దోచుకోరు గనుక ఆ కుటుంబాన్ని సంపన్న మధ్య తరగతి రైతు

కుటుంబంగా పరిగణించవలసి వుంటుంది ధనికరైతు కుటుంబంగా వర్గీకరణ చేయ కూడదు.

2 ఒక కుటుంబంలో 5గురు సభ్యులుంటారు వారిలో ఒక వ్యక్తి అన్ని రోజులూ శ్రమ చేస్తాడు మరొక వ్యక్తి సగం రోజులే శ్రమ చేస్తాడు ఆ కుటుంబానికున్న భూమి మీద 25 పికల్స్ ధాన్యం పండటానికి అవకాశం వుంది. కాని 17 పికల్స్ మాత్రమే పండుతోంది. ఇతరులవద్ద ఆ కుటుంబం కౌలుకు తీసుకున్న భూమి మీద 75 పికల్స్ ధాన్యం పండడానికి అవకాశం వుంది. కాని 42 పికల్స్ మాత్రమే పండుతోంది సంవత్సరానికి 25 పికల్స్ చొప్పున పది సంవత్సరాలుగా ఆ కుటుంబం ఇతరులకు కౌలు చెల్లిస్తోంది ఆ ప్రాంతంలో పండే ప్రధానమైన ఆహార ధాన్యాలు కాకుండా మిగతా ఆహార ధాన్యాలమీద, పందుల పెంపకంమీద ప్రతి సంవత్సరం 50 వెండి డాలర్లు ఆదాయం లభిస్తోంది మూడు సంవత్సరాలుగా ఒక గొడ్ల కాపరి కూడా వున్నాడు నాలుగు సంవత్సరాలనుంచి ఆ కుటుంబం 60 వెండిడాలర్లు 100 కి 30రేటు చొప్పున (అంటే 18 వెండిడాలర్లు) అప్పుగా యిస్తోంది. 5 గదుల యిల్లు, ఒక ఎద్దు సంఖకి 30 పికల్స్ ప్రత్తిగింజలు లభించే చేను ఆ కుటుంబానికున్నాయి.

నిర్ణయం • ఈ కుటుంబం కూడా సొంత శ్రమ మీదనే ప్రధానంగా ఆధార పడుతోంది ఇతరుల శ్రమను కొద్దిగామాత్రమే సుమారు 20వెండి డాలర్లు మాత్రమే (గొడ్ల కాపరి, అప్పువడ్డీ కలుపుకొని) లభిస్తోంది పైగా ఆ కుటుంబం కౌలురూపంలో 225 వెండి డాలర్ల వరకూ ఇతరులచే దోపిడీ చేయబడుతోంది కుటుంబ ఖర్చులు పోతే యిక మిగిలేది చాలా కొద్దిమాత్రమే అందువల్ల యీ కుటుంబాన్ని మామూలు మధ్య తరగతి రైతుకుటుంబంగా పరిగణించవలసివుంటుంది సంపన్న మధ్యతరగతి రైతు కుటుంబంగా పరిగణించకూడదు.

## 3. ధనికరైతుల దోపిడీ : దాని స్వభావం, కాలపరిమితి

ఒక ప్రాంతం ఏ సంవత్సరంలో విముక్తి చేయబడిందో ఆ సంవత్సరాన్ని ఆధారంగా తీసుకుని, అంతకుముందు మూడు సంవత్సరాలు వరుసగా ఒక వ్యక్తి స్వయంగా వ్యవసాయోత్పత్తిలో పాల్గొంటూ తన కుటుంబం యొక్క మొత్తం ఆదాయంలో కొంతభాగంగాని, అధిక భాగంగాని దోపిడీ ద్వారా లభిస్తూ, ఆ ఆదాయం 100 కి 15 కంటె మించివున్నట్లయితే ఆ వ్యక్తిని ధనికరైతుగా పరిగణించాలి.

కొన్ని సందర్భాలలో ఒక వ్యక్తి ఇతరుల శ్రమను దోచుకోవడం ద్వారా సంపాదించే ఆదాయం నూటికి 15 కంటె ఎక్కువగాను, 30 కంటె తక్కువగాను ఉన్నట్లయితే అట్టి వ్యక్తిని సంపన్న మధ్య తరగతి రైతుగా పరిగణించవచ్చు. అయితే స్థానిక ప్రజలు యెట్టి ఆక్షేపణలు చెప్పకుండా వుండాలి.

వివరణ. ఈ సందర్భంలో క్రింది విషయాలు గుర్తుంచుకోవాలి.

1 దోపిడీయొక్క కాలపరిమితిని విముక్తి చేయబడిన రోజునుంచి వెనక్కు లెక్క గట్టాలి. మరో విధానం అవలంబించకూడదు. కొందరు ఇందుకంగీకరించరు. వారు పాత జమాఖర్చులన్నీ తేల్చుకోవాలంటారు. చాలకాలంక్రితం జరిగిన దోపిడీని ఆధారం చేసుకుని వర్గీకరణ చేయాలంటారు. ఇది సరికాదు.

2 ధనిక రైతును వర్గీకరణ చేయడంలో వరుసగా మూడు సంవత్సరాలకంటే తక్కువకాల దోపిడీ చేసినట్లయితే (లేదా మూడు సంవత్సరాలూ వరుసగా దోపిడీ చేయకపోయినట్లయితే) అట్టి వ్యక్తి ధనిక రైతుతో సమానంగా దోపిడీ చేస్తున్నప్పటికీ సంపన్న మధ్యతరగతి రైతుగానే పరిగణించాలి

ఒక వ్యక్తి ఇతరుల్ని దోచుకోవడం ద్వారా సంపాదించే ఆదాయం మొత్తం సంవత్సర కుటుంబ ఆదాయంలో 100కి 15 కంటే యెక్కువ వుంటేనే ఆ వ్యక్తి ధనిక రైతుక్రిందకు వస్తాడు. అంతకు తక్కువ ఆదాయం వస్తూన్నట్లయితే. అతడు వరుసగా మూడు సంవత్సరాలకంటే యెక్కువకాలం దోపిడీ చేస్తున్నప్పటికీ ధనిక రైతుగాగాక సంపన్న మధ్యతరగతి రైతుగానే పరిగణింపబడాలి

4 'మొత్తం సంవత్సర కుటుంబ ఆదాయం' అంటే అర్థం ఆ కుటుంబానికి ఉత్పత్తివల్ల లభించే మొత్తం ఆదాయమే కాకుండా, యితరుల్ని దోచుకోవడం ద్వారా వచ్చే ఆదాయం కూడా చేరుతుంది. ఉదాహరణకు ఒక కుటుంబానికి సంవత్సరములో ఉత్పత్తివల్ల 400 వెండిడాలర్లు లభిస్తాయనుకుందాం అప్పుడు ఆ కుటుంబం యొక్క మొత్తం ఆదాయం 500 వెండి డాలర్లు దోపిడీవల్ల వచ్చే ఆదాయం మొత్తం ఆదాయంలో 100కి 20 వంతులు కనుక ఆ కుటుంబం ధనికరైతు కుటుంబంక్రిందకు వస్తుంది.

## ఉ దా హ ర ణ లు

1 ఒక కుటుంబంలో 11 మంది సభ్యులుంటారు. వారిలో యిద్దరు శ్రమ చేసేవారు ఆ కుటుంబానికున్న భూమిమీద 160 పికల్స్ ధాన్యంపండే అవకాశం వుంది కాని యిప్పుడు 120 పికల్స్ మాత్రమే పండుతోంది (అంటే 480 వెండి డాలర్లు) రెండు తేయాకు తోటలమీద సంవత్సరానికి 30 వెండి డాలర్లు, ఒక కుంట మీద 15 వెండి డాలర్లు కూడా ఆ కుటుంబానికి లభిస్తున్నాయి. ఆ ప్రాంతంలో పండే ప్రధాన ఆహార ధాన్యాలు కాకుండా యితర ఆహార ధాన్యాలమీద దాదాపు 150 వెండి డాలర్ల ఆదాయం వస్తోంది స్వాతంత్ర్యానికి ముందు వరసగా 7 సంవత్సరాల నుంచి ఆ కుటుంబం ఒక పాలేరును నియమిస్తూ వచ్చింది. అతని అదనపు శ్రమను దోచుకోవడం ద్వారా సంవత్సరానికి 60 వెండి డాలర్లు సంపాదిస్తోంది. అంతేగాక, విముక్తి కావటానికి ముందు 5 సంవత్సరాలనుంచి 250 వెండి డాలర్లకు 100కి 30 రేటు చొప్పున వడ్డీ లభిస్తోంది. (అంటే 75 వెండి డాలర్లన్నమాట.)

నిర్ణయం ఈ కుటుంబం స్వయంగా శ్రమచేస్తోంది కాని ఒక పాలేరు చేత పనిచేయించుకుంటూంది పెద్దపెద్ద మొత్తాలు అప్పుగా యిస్తోంది దోపిడీవల్ల ఆ కుటుంబానికి వచ్చే ఆదాయం మొత్తం కుటుంబ ఆదాయంలో 100కి 15 కంటే హెచ్చు ఆ కుటుంబం పెద్దదే ఐనప్పటికీ కుటుంబ ఖర్చులన్నీ పోను మిగిలేది చాల యెక్కువగానే వుంటుంది అందుచేత ఆ కుటుంబాన్ని ధనికరైతు కుటుంబంగా పరిగణించాలి

2. ఒక కుటుంబంలో ముగ్గురు సభ్యులుంటారు వారిలో ఒకవ్యక్తి సంవత్సరంలో నాలుగునెలలు ప్రధాన శ్రమచేస్తాడు ఆ కుటుంబానికున్న భూమిమీద ప్రతియేడు 60 పికల్స్ ధాన్యంపండే అవకాశం వుంది అందులో 30 పికల్స్ ధాన్యం పండే అవకాశమున్న భూమిని వారు సొంతగా సాగు చేసుకుంటున్నారు కాని దాని మీద ప్రతియేడు 18 పికల్స్ ధాన్యం మాత్రమే లభిస్తోంది సంవత్సరానికి 30 పికల్స్ చొప్పున పండే అవకాశంగల మిగతా భూమిని ఆ కుటుంబం కౌలుకిస్తోంది. దానిమీద 12 పికల్స్ ధాన్యం కౌలు రూపంలో లభిస్తోంది ప్రతి సంవత్సరం ఆ కుటుంబం 20 రోజులు ఒక కూలీ చేత పనిచేయించుకొంటోంది ఒక యెద్దును ఇతరుల కద్దెకివ్వడం ద్వారా సంవత్సరానికి రెండు పికల్స్ ధాన్యం సంపాదిస్తోంది. వరుసగా మూడు సంవత్సరాలనుంచి ప్రతియేడూ 120 వెండి డాలర్లను 100 కి 20 రేటుచొప్పున వడ్డీకిస్తుంది (అంటే 36 వెండి డాలర్లు)

నిర్ణయం సొంతశ్రమవల్ల ఈ కుటుంబం సంపాదించే ఆదాయం యెక్కువ కాని ఆకుటుంబంలో వొకవ్యక్తి సంవత్సరంలో నాలుగునెలలు ప్రధాన శ్రమ చేస్తాడు కనుక, ఆ కుటుంబాన్ని ధనిక రైతు కుటుంబంగా పరిగణించాలి

(ప్రభుత్వ పరిపాలనా సంఘపు అనుబంధ నిర్ణయాలు)

ఎ) పై నిబంధనలనుబట్టి ధనికరైతుకూ సంపన్న రైతుకూ, మధ్య తరగతి రైతుకూ గల వ్యత్యాసం దోపిడీవల్ల వచ్చే ఆదాయం మొత్తం ఆదాయంలో 100కి 15 కంటే తక్కువా, ఎక్కువా అనేవిషయంపై ఆధారపడిఉంటుంది కానియిప్పుడది మార్పుచేయబడింది దోపిడీవల్ల వచ్చే ఆదాయం మొత్తం ఆదాయ లో 100కి 25 కంటే తక్కువా అనే విషయంమీద యీ వ్యత్యాసం ఆధారపడివుంటుంది ఒకవ్యక్తి యితరుల శ్రమను దోచుకోవడం ద్వారా సంపాదించే ఆదాయం మొత్తం కుటుంబ ఆదాయంలో 100కి 25 కంటే మించకపోతే, ఆ వ్యక్తి సంపన్న మధ్యతరగతి రైతుకిందకు వస్తాడు.

బి) లెక్కలు తయారుచేయడంలో సౌలభ్యంకోసం యీ క్రింది సూత్రాలవలంబించవలసి యుంటుంది

1. ఒక వ్యక్తి రెగ్యులర్‌గా ఒక పాలేరుచేత పనిచేయించుకుంటున్నా లేక ఆ పాలేరుచేత పనిచేయించుకోవడంవల్ల వచ్చేఆదాయంతో సమానమైన ఆదాయం

వచ్చే యితర పద్ధతులద్వారా దోపిడీచేస్తున్నా అట్టి వ్యక్తిని ధనిక రైతుగా పరిగణించకూడదు

2. ఒక వ్యక్తి రెగ్యులర్‌గా యిద్దరు పాలేర్లచేత పని చేయించుకొంటున్నా, లేక ఆ యిద్దరిపనివల్ల వచ్చే ఆదాయంతో సమానమైన ఆదాయంగాని, అంతకంటే యెక్కువ ఆదాయంగాని వచ్చే యితర పద్ధతులద్వారా దోపిడీచేస్తున్నా అట్టి వ్యక్తిని సాధారణంగా ధనిక రైతుగా పరిగణించాలి అయితే అలాంటి కుటుంబంలో ఎక్కువమంది ఉండి, సుఖజీవనం గడపలేకుండా వుంటే, ఆ కుటుంబాన్ని ధనిక రైతు కుటుంబంగా వర్గీకరణ చేయాలి.

3 ఇతర దోపిడీ పద్ధతులవల్ల వచ్చే ఆదాయం ఒక పాలేరును పెట్టుకోవడంవల్ల వచ్చే ఆదాయం కంటే ఎక్కువగాను,ఇద్దరు పాలేర్లవల్ల వచ్చే ఆదాయం కంటే తక్కువగాను వుంటే అట్టి కుటుంబంయొక్క మొత్తం ఆదాయంలో దోపిడీ వల్ల 100 కి 25 కంటే ఎక్కువగా లభిస్తోందో లేదో నిర్ణయించడానికి జాగ్రత్తగా లెక్కలు తయారుచేయాలి దోపిడీవల్ల వచ్చే ఆదాయం 100 కి 25 కంటే ఎక్కువగా ఉంటే ఆ కుటుంబాన్ని ధనిక రైతు కుటుంబంగాను, తక్కువగా వుంటే సంపన్న మధ్యతరగతి రైతు కుటుంబంగాను పరిగణించాలి.

4. ఒక వ్యక్తి సంవత్సరంలో 120 రోజులు రోజు కూలీలచేతగాని, నెలవారీ కూలీలచేతగాని పని చేయించుకుంటూంటే ఆ వ్యక్తి ఒక పాలేరుచేత పని చేయించుకొన్నట్లు పరిగణించాలి.

5. ఒక కుటుంబం యితరుల శ్రమను ఎంతవరకు దోచుకుంటుందో అంచనా కట్టేటప్పుడు ఆ కుటుంబం యితరుల శ్రమను దోచుకోవడంద్వారా సంపాదించే ఆదాయాన్ని యితరులు ఆ కుటుంబాన్ని దోచుకోవడంవల్ల ఆ కుటుంబం కోల్పోయే ఆదాయంతో జాగ్రత్తగా పోల్చిచూడాలి.

## 4. అభివృద్ధి నిరోధక ధనిక రైతు

స్వాతంత్ర్యానికి ముందు, ముఖ్యంగా స్వాతంత్ర్యం తర్వాత, ఒక ధనిక రైతు ప్రమాదకరమైన విప్లవ ప్రతిఘాతుక చర్యలలో పాల్గొన్నట్లయితే అతన్ని అభివృద్ధి నిరోధక ధనిక రైతుగా పరిగణించాలి అట్టివాని భూమిని, యితర ఆస్తిని స్వాధీనం చేసుకోవాలి అట్టి విప్లవ ప్రతిఘాతుక చర్యల్లో పాల్గొన్న యితర కుటుంబ సభ్యుల భూమినీ,ఆస్తినీకూడా స్వాధీనం చేసుకోవాలి. ఇదే అభివృద్ధి నిరోధక పెట్టుబడిదార్లకుకూడా వర్తిస్తుంది.

వివరణ: ఈ సందర్భంలో క్రింది విషయాలు గుర్తుంచుకోవాలి.

1 ప్రమాదకరమైన విప్లవ ప్రతిఘాతుక చర్యలలో పాల్గొన్న ధనిక రైతుల్ని మాత్రం అభివృద్ధి నిరోధక ధనిక రైతులుగా పరిగణించాలి. ఉదాహరణకు

విప్లవం జరుగుతున్నప్పుడు రైతుల్ని, కార్మికుల్ని చిత్రవధ చేయించటంలో రక్షణ దళాలకు నాయకత్వం వహించినవారు, ప్రజాతంత్ర ప్రభుత్వాన్ని గట్టిగా ప్రతిఘటించినవారు- ముఖ్యంగా స్వాతంత్ర్యం తర్వాత విప్లవ ప్రతిఘాతుక ముఠాలను, సంస్థలను ఆర్గనైజ్ చేయడంలో ఇతరులకు నాయకత్వం వహించినవారు, లేదా ప్రమాదకరమైన విప్లవ ప్రతిఘాతుక చర్యలలో స్వయంగా పాల్గొన్నవారు-అంటే హత్యలలోను, శత్రువుకు రహస్యంగా వార్తలను చేరవేయడంలోనూ, యిష్టపూర్వకంగా శత్రుసైనికులకు దారులు చూపడంలోనూ పాల్గొన్నవారు, కొమింటాంగ్ ముఠాకు సహాయంచేయడానికి శత్రుపక్షంలోకి పారిపోయినవారు, లేదా భూమిపంపకవిధానాన్ని-ఆర్థిక పునర్నిర్మాణాన్ని తీవ్రంగా, ఎడతెగకుండాను భగ్నం చేసినవారు ఈ తరగతి క్రిందకు వస్తారు. విప్లవ ప్రతిఘాతుక చర్యలలో పాల్గొన్నప్పటికీ నాయకత్వంగాని, ప్రధాన పాత్రగాని వహించని ధనిక రైతుల భూమిని, యితర ఆస్తిని స్వాధీనం చేసుకోకూడదు.

2. అభివృద్ధి నిరోధక రైతు కుటుంబంలో సభ్యులు ప్రమాదకరమైన విప్లవ ప్రతిఘాతుక చర్యల్లో పాల్గొంటే వారి భూమినీ, ఇతర ఆస్తులనూస్వాధీనం చేసుకోవాలి.

3. జీవనాధారం కోసం తాత్కాలికంగా శత్రుపక్షంతో చేరిన ధనిక రైతుల్ని అభివృద్ధి నిరోధక ధనిక రైతులుగా పరిగణించకూడదు.

4. అభివృద్ధి నిరోధక పెట్టుబడిదార్లను నిర్బంధించడంలోనూ, వారిమీద చర్య తీసుకునే విషయంలోకూడా పైసూత్రం పూర్తిగా వర్తిస్తుంది.

ప్రమాదకరమైన విప్లవ ప్రతిఘాతుక చర్యల్లో పాల్గొనని ధనిక రైతుల భూమినీ, యితర ఆస్తులనూ యిదివరకు అనేక ప్రాంతాల్లో స్వాధీనం చేసుకోవడం జరిగింది. అంతేగాక అలాంటి చర్యలలో పాల్గొనిన యితర కుటుంబ సభ్యులభూమినీ ఆస్తులనుకూడా స్వాధీనం చేసుకున్న సందర్భాలున్నాయి. ఇది పొరపాటు. ఈ పొరపాట్లకు కారణం భూమిని స్వాధీనం చేసుకొని రైతులకు పంచిపెట్టే విషయంలో కియాంగ్సీ రాష్ట్రప్రభుత్వం జారీచేసిన వుత్తరువులలోని 3వ నిబంధనే కారణం. అందులో ఇలా వుంది :

"విప్లవ ప్రతిఘాతుక సంస్థల్లో చేరిన ధనికరైతు కుటుంబాల ఆస్తినంతటినీ పూర్తిగా స్వాధీనంచేసుకోవాలి." విప్లవ ప్రతిఘాతుకచర్యల్లో నాయకత్వం వహించిన వారికీ, అనుచరులకూ మధ్య ఆ నిబంధన ఎట్టి విచక్షణ చూపలేదు. కుటుంబసభ్యుల విషయమై ఆ నిబంధన చివరిభాగంలో ఇలావుంది. విప్లవ ప్రతిఘాతుకసంస్థల్లో చేరని లేదా ప్రతిఘాతుక చర్యలలో పాల్గొనని కుటుంబసభ్యులు యితరులతో సంబంధాలను త్రెంచుకున్నట్లయితే అట్టివారి భూమిని వారికి తిరిగి యివ్వవచ్చు. అయితే యిందుకు స్థానిక ప్రజలు ఆక్షేపణ చెప్పకుండా వుండాలి. ఈ విధంగా ఆ కుటుంబంయొక్క ఆస్తి

సంతటినీ మొదట స్వాధీనం చేసుకొని తరువాత అందులో కొంతభాగాన్ని తిరిగి యివ్వడం సరియైన పద్ధతికాదు. అందువల్ల ఆ నిబంధనను ప్రస్తుత నిర్ణయాలకు అను గుణంగా వుండేటట్లు మార్చవలసి వుంది. అంతేగాక, యిదివరలో అభివృద్ధి నిరోధక పెట్టుబడిదారుల్ని గురించి చేయబడిన నిర్వచనాన్ని కొన్ని సందర్భాలలో హద్దులుమీరి అన్వయించడం, తత్ఫలితంగా కొన్ని వ్యాపారసంస్థల ఆస్థిని అక్రమంగా స్వాధీనం చేసుకొనటం జరిగింది. ఇదికూడా సరిగాదు.

## ఉదాహరణ

ఒక కుటుంబంలో 9 మంది సభ్యులుంటారు. వారిలో ఒక వ్యక్తి శ్రమ చేస్తాడు. ఆ కుటుంబానికున్న భూమిమీద సంవత్సరానికి 160 పికల్స్ ధాన్యం పండే అవకాశంవుంది. అందులో 80 పికల్స్ పండేదాని కవకాశంవున్న భూమిని ఆ కుటుంబం సాగుచేస్తుంది. కాని యేటా 56 పికల్స్ మాత్రమే ఆ భూమిమీద పండు తోంది పది సంవత్సరాలనుండీ ఆ కుటుంబం మిగతా భూమిని అంటే 80 పికల్స్ ధాన్యంపండే అవకాశంగల భూమిని కౌలుకిస్తోంది. తత్ఫలితంగా కౌలురూపంలో 30 పికల్సు ధాన్యం లభిస్తోంది. ఇదిగాక సంవత్సరానికి 70 వెండి డాలర్లు ఆదాయం వచ్చే ఒక చెక్కకూడా కొండప్రాంతంలో ఆ కుటుంబానికుంది ఒకపాలేరుచేత ఆ కుటుంబం రెగ్యులర్‌గా పని చేయించుకొంటుంది. 3 సంవత్సరాల నుండి ప్రతియేడు ఆ కుటుంబం 425 వెండి డాలర్లు అప్పుగాతీసుకొంటూంది. దానిమీదవడ్డీ 100కి 25. కాని యితరులకు యేటా 380 వెండిడాలర్లు అప్పు యిస్తోంది. దానిమీద వడ్డీ 100కి 30. ఆ కుటుంబంలో ఒక వ్యక్తి రెండు సంవత్సరాలుగా "రక్షణ దళం"లో కంపెనీ కమాండరుగా పని చేశాడు. ఎర్ర సైనికులతో జరిగిన 5 పోరాటాల్లో అతడు పాల్గొన్నాడు. ఆ కుటుం బములోనే మరొక వ్యక్తి "బోల్షివిక్ వ్యతిరేకదళం"లో సంవత్సరకాలం సభ్యుడుగా పని చేశాడు. ఐతే యిందులో అతడు ప్రధాన పాత్రగాని, నాయకత్వంగాని వహించ లేదు. ఇతర కుటుంబ సభ్యులెవరూ విప్లవ ప్రతిఘాతుక చర్యలలో పాల్గొన్నట్లు సాక్ష్యం లేదు.

నిర్ణయం : ఈ కుటుంబాన్ని ధనికరైతు కుటుంబంగా వర్గీకరణ చేయాలి. ఒకసభ్యుడు ప్రమాదకరమైన విప్లవ ప్రతిఘాతుక చర్యలలో పాల్గొన్నాడు అందుచేత అతడు అభివృద్ధి నిరోధక రైతు. అతని ఆస్తిని పూర్తిగా స్వాధీనం చేసుకోవలసి వుంటుంది. కాని యితర కుటుంబ సభ్యుల ఆస్తిని స్వాధీనం చేసుకోకూడదు. ఇంకొక కుటుంబ సభ్యుడు "బోల్షివిక్ వ్యతిరేక దళం"లో చేరినప్పటికీ అతడు ప్రధాన పాత్రగాని, నాయకత్వంగాని వహించలేదు. అందుచేత అతని ఆస్తినికూడా స్వాధీనం చేసుకోకూడదు.

(ప్రభుత్వ పరిపాలనా సంఘపు అనుబంధ నిర్ణయం)

ఈ సెక్షన్‌లోని నిబంధనలు భూస్వాములలోగాని, యితర వర్గాలలోగాని ఉన్న నేరస్థులకే వర్తిస్తాయి.

## 5. ధనిక రైతు హంగులు : ఎంతభూమి, ఎన్ని బిల్డింగులు, పశువులు, వ్యవసాయ పరికరాలు ఉంచుకోవచ్చు ?

ప్రభుత్వ నిర్ణయాల, చట్టాల పరిమితుల్లో ధనికరైతు తన భూమి మీద, బిల్డింగులమీద, వ్యవసాయ పరికరాలమీద యాజమాన్యాన్ని కలిగి వుండవచ్చు. వ్యవసాయ సంస్కరణ కాలంలో అతడు వాటిని యెట్టి ఆటంకాలు లేకుండా తన యిష్టం వచ్చినట్లు ఉపయోగించుకోవచ్చు.

వివరణ : 1. లోగడ కొన్ని ప్రాంతాల్లో రైతులు, వ్యవసాయ కూలీలు, రోజుకూలీలు తమ సొంత భూముల్ని, బిల్డింగులనూ, పశువులనూ, వ్యవసాయ పరికరాలనూ ధనిక రైతుకిచ్చి ధనికరైతుల భూమిని, బిల్డింగులను, పశువులను, వ్యవసాయ పరికరాలనూ స్వాధీనం చేసుకొనటం జరిగింది. ఇదే విధంగా బట్టలు, యెరువుల విషయంలో కూడా మార్పిళ్ళు జరిగాయి. ఇది పొరపాటు.

2. భూమి సమస్య సక్రమంగా పరిష్కరించబడి, ధనిక రైతులకు పంచి పెట్టబడిన భూమి పూర్వం కంటే మంచిస్థితిలో వున్నట్లయితే అలాంటి భూమిని యెవరూ మార్పిడి చేసుకోకూడదు ధనిక రైతులు కొనుక్కున్న బిల్డింగులు, పశువులు, వ్యవసాయ పరికరాలు తమ అవసరాలకుమించి వున్నప్పటికీ, వాటినెవరూ స్వాధీనం చేసుకోడం గాని, మార్పిడి చేసుకోవడం గాని కూడదు.

(ప్రభుత్వ పరిపాలనా సంఘపు అనుబంధ నిర్ణయాలు)

నేడు ఈ సెక్షన్‌లోని నిబంధలు భూస్వాములకు కూడా వర్తిస్తాయి.

## 6. దివాళాతీసిన భూస్వాములు

ఏ భూస్వామి అయినా, స్వాతంత్ర్యానికి ముందు తన భూముల్లోనూ, ఇతర ఆస్తుల్లోనూ అధిక భాగాన్ని కోల్పోయి వున్నట్లయితే, ఇదివరలో వాటివలన యితరుల్ని దోచుకోడానికుపయోగించుకున్నట్లయితే, కాయకష్టం చేయగలిగినప్పటికీ, అతడు ఎలాంటి శ్రమ చేయకుండా మామూలు మధ్య తరగతి రైతు కంటే ఉన్నత స్థాయిలో జీవిస్తూన్నట్లయితే – అట్టివారిని దివాళా తీసిన భూస్వామిగా పరిగణించాలి. ఇట్టివారంతా భూస్వాముల వర్గం క్రిందకే వస్తారు.

అయితే కొందరు భూస్వాములు దివాళా తీసిన తర్వాత ఒక సంవత్సరం వరకు తమ సొంత శ్రమ మీద ప్రధానంగా ఆధారపడి జీవితం గడుపుతూవుంటే, అట్టి వారిని మరో విధంగా వర్గీకరణ చేయాలి దివాళా తీసిన తర్వాత కొంత జీవనాధారానికి సొంతశ్రమ చేస్తున్నట్లయితే అట్టివారిని ధనిక రైతులుగా పరిగణించవలసి వుంటుంది అయితే అలా సంపాదించే ఆర్జన మొత్తం కుటుంబ ఖర్చులలో మూడవ వంతుగా వుండాలి.

వివరణ : 1. కొంతవరకు దివాళా తీసిన భూస్వాముల్ని పూర్తిగా దివాళా తీసిన భూస్వాముల్లాగా పరిగణించిన సందర్భాలు కొన్ని వున్నాయి. ఇది పొరపాటు. ఎందువల్లనంటే అలాంటి భూస్వాములు తమ భూమిలో కొంత భాగాన్ని ఇతరులను దోచుకోడానికి ఉపయోగించుకొంటున్నారు.

2. కొందరు భూస్వాములు దివాళాతీసిన తర్వాత ఒక సంవత్సరం వరకు ప్రధాన శ్రమచేస్తే అట్టివారిని దివాళా తీసిన భూస్వాములుగా పరిగణంచడం కొన్ని సందర్భాలలో జరిగింది. ఇది మరీ పొరపాటు. వారు దివాళా తీసిన తర్వాత స్వాతంత్ర్యానికి ముందు ఒక సంవత్సరం ప్రధాన శ్రమ చేశారు కనుక భూస్వాముల వర్గం నుంచి వ్యవసాయకూలీ వర్గానికో, పేదరైతు వర్గానికో, రోజుకూలీ వర్గానికో ఇది వరకే మారిపోయారు.

3. దివాళాతీసిన భూస్వాములు కొంతవరకు శ్రమ చేస్తూన్నప్పటికీ, అట్టివారిని కూడా భూస్వాములుగానే పరిగణించిన సందర్భాలున్నాయి. ఇది సరికాదు. ఎందువల్లనంటే, అట్టివారు కుటుంబ ఖర్చులలో మూడవ వంతు తమ సొంత శ్రమ వల్ల సంపాదిస్తూన్నట్లయితే ధనికరైతుల క్రిందికి వస్తారు.

## 7. నిరుపేద రోజుకూలీలు

వ్యవసాయ కూలీలు, రైతులు మినహా సొంత శ్రమమీద ఆధారపడే మిగతా వారందరూ, లేదా ఎక్కువ భాగం స్వంత శ్రమమీద ఆధారపడే వారందరూ, లేదా తమకుగల కొద్దిపాటి ఉత్పత్తి సాధనాలపై మేనేజిమెంటు చేస్తూ పొట్టపోసుకొనే వారందరూ నిరుపేద రోజుకూలీలుగా పరిగణింపబడాలి. అట్టి వారు యే వృత్తికి కట్టుబడి వుండక కష్టమైన జీవితం గడిపేవారై వుండాలి. గ్రామసీమల్లోనూ, చిన్న పట్టణాల్లోనూ నివసించే రోజుకూలీలలో నిరుద్యోగులుగా వున్నవారికి భూమి యివ్వడం అవసరం.

వివరణ : నిరుపేద రోజుకూలీలు పెద్ద పట్టణాలలో సాధారణంగా చాల మంది వుంటారు. గ్రామసీమల్లోనూ, చిన్న పట్టణాల్లోనూ కూడ యెక్కువమందే వుంటారు. వారు అనేకవృత్తులు చేసుకుంటూ జీవయాత్ర సాగిస్తారు అవి సంవత్సరం పొడుగునా వుండవు. తరచు సీజన్‌లనుబట్టి సమయాన్నిబట్టి మారుతూ వుంటాయి. నిరుపేద రోజుకూలీల జీవితం చాలా కష్టమైనది. తరచు వారికి లభించే ఆదాయం జీవిత ఖర్చులకు సరిపోదు.

2. వ్యవసాయ కూలీలు, రైతులు తప్ప మిగతావారు – అంటే స్వతంత్ర కష్టజీవులు, వృత్తిపనులవారు, అసిస్టెంటులులేని చిన్న దుకాణదార్లు మొదలైన కష్టజీవులందరూ – నిరుపేద రోజుకూలీల క్రిందికే వస్తారు.

# 8. మేధావులు

మేధావుల్ని ఒక వర్గంగా పరిగణించకూడదు. వారివారి కుటుంబాల పరిస్థితినిబట్టి మేధావుల అసలు వర్గాన్ని నిర్ణయించాలి. వారి ఆదాయంలో అధిక భాగం ఏ పద్ధతులవలంబించడంవల్ల లభిస్తుందో ఆ పద్ధతుల్నిబట్టి వారి వర్గ హోదాను నిర్ణయించాలి.

భూస్వాముల వర్గం నుంచీ, పెట్టుబడిదారీవర్గం నుంచీ వచ్చిన మేధావులు ప్రభుత్వం యొక్క చట్టాలను అమలు జరిపేవారైతే, అట్టివారిని పూర్తిగా ప్రభుత్వ కార్యకలాపాలకు నియమించాలి. వారు కష్టజీవుల్ని క్రిందిచూపు చూసే పొరపాటు దృక్పథాన్ని విడిచిపెట్టేటట్లు విద్యగరపాలి.

మేధావులు యితరుల శ్రమను దోచుకోకుండా, వివిధవృత్తులు చేసుకుంటూ జీవితం గడుపుతూంటే-ఉదాహరణకు స్కూలు టీచర్లుగాను, పత్రికాసంపాదకులుగాను, పత్రికా విలేకరులుగాను, గుమాస్తాలుగాను, రచయితలుగాను, కళాకారులుగాను జీవిస్తూంటే-అట్టివారిని బుద్ధిజీవులుగా (బ్రైన్ వర్కర్సు) పరిగణించవలసిఉంటుంది. వారికి ప్రజా ప్రభుత్వం చట్టరీత్యా రక్షణలు కల్పించవలసి వుంటుంది.

వివరణ ; 1. ఈ మధ్య కొన్ని ప్రాంతాలలో మేధావులు సంఘబహిష్కరణకు గురి చేయబడ్డారు.ఇది పొరపాటు భూస్వాముల వర్గంనుంచీ, పెట్టుబడిదారీ వర్గం నుంచీ వచ్చిన మేధావులు ప్రజా ప్రభుత్వానికి సహాయం చేయదలచుకుంటే అట్టివారిని యిందుకై నియమించడంవల్ల ప్రజా విప్లవానికెంతో సహాయం లభిసుంది. వారు ప్రజా ప్రభుత్వం క్రింద పనిచేస్తున్నంతకాలం ప్రభుత్వం వారి నిత్యజీవితానికి సంబంధించిన సమస్యలను పరిష్కరించాలి.

2. మేధావులు ఏ వర్గంనుంచి వచ్చినవారో నిర్ణయించాలంటే వారి కుటుంబ స్వభావాన్ని దృష్టిలో ఉంచుకోవాలి. ఉదాహరణకు భూస్వాముల కుటుంబంలో పుట్టిన మేధావులు భూస్వామివర్గంనుంచి వచ్చారని, మధ్యతరగతి రైతుకుటుంబంలో పుట్టినవారు మధ్య తరగతి రైతు వర్గంనుంచి వచ్చారనీ, ధనిక రైతు కుటుంబంలో పుట్టినవారు ధనిక రైతు వర్గంనుంచి వచ్చారనీ యీవిధంగా వర్గీకరణ చేయవలసి వుంటుంది. ఇక వారి వర్గ హోదాను నిర్ణయించాలంటే వారి ఆదాయంలో అధిక భాగం యే పద్ధతులద్వారా వస్తోందో చూడాలి ఉదాహరణకు భూస్వామిగా ధనార్జన చేసే మేధావి భూస్వామి క్రిందకు వస్తాడు. పెట్టుబడిదారుగా ధనార్జన చేసే మేధావి పెట్టుబడిదారు క్రిందకు వస్తాడు వృత్తివల్ల ధనం సంపాదించే మేధావి వృత్తిదారు క్రిందకువస్తాడు గుమాస్తాగా పొట్టపోసుకొనే మేధావి గుమాస్తా క్రిందకు, సైనికుడుగా పొట్టపోసుకునే మేధావి సైనికుని క్రిందకు వస్తాడు. ఒక మేధావి యొక్క ఆదాయంలో అధిక భాగం అతని కుటుంబంనుంచి వస్తున్నట్లయితే అతని కుటుంబంయొక్క వర్గ స్వభావాన్ని బట్టి అతని వర్గాన్ని కూడా నిర్ణయించాలి. అంతే

గాని మేధావులందర్నీ ఒక ప్రత్యేక వర్గంగా పరిగణించడం పొరపాటు. ఇదేవిధంగా కష్టజీవుల పిల్లలు ఉన్నత విద్యనభ్యసించినట్లయితే వారిని హీనంగా చూడ్డం మరీ గర్హనీయం

3. స్కూల్ టీచర్ల శ్రమ, డాక్టర్ల శ్రమ శ్రమ కాదనుకోవడం కూడా పొరపాటే.

(ప్రభుత్వ పరిపాలనా సంఘపు అనుబంధ నిర్ణయాలు)

(ఎ) ఒక వ్యక్తి ప్రభుత్వానికి చెందిన, లేదా సహకార సంస్థలకు చెందిన లేదా వ్యక్తులకు చెందిన కార్యాలయాల్లోగాని, సంస్థలలోగాని, విద్యాలయాల్లోగాని పని చేస్తున్నట్లయితే అతడు స్టాఫ్ మెంబరుగా పరిగణింపబడతాడు అట్టి వ్యక్తి పూర్తిగా గాని, ప్రధానంగాగానీ జీతంమీదనే ఆధారపడేవాడై వుండాలి స్టాఫ్ మెంబర్లందరూ కార్మికవర్గంలో ఒక భాగం.

(బి) టెక్నికల్ నైపుణ్యం, ప్రత్యేక విద్యగల్గిన మేధావులు ప్రభుత్వానికి చెందిన. లేదా సహకార సంస్థలకు చెందిన లేదా వ్యక్తులకు చెందిన, కార్యాలయాల్లో గాని, సంస్థల్లోగాని, విద్యాలయాల్లోగాని పనిచేస్తూ పూర్తిగా గాని, ప్రధానంగాగాని పెద్ద పెద్ద జీతాలమీద ఆధారపడుతుంటే అట్టివారిని సీనియర్ స్టాఫ్ మెంబర్లుగా పరిగణించాలి. ఇంజనీర్లు, ప్రొఫెసర్లు, స్పెషలిస్టులు యీ తరగతి క్రిందకు వస్తారు వీరి వర్గ హోదాను కూడా మామూలు స్టాఫ్ మెంబర్ల వర్గ హోదా మాదిరిగానే నిర్ణయించాలి అయితే వ్యక్తులకు చెందిన కార్యాలయాల్లోనూ, సంస్థల్లోనూ పనిచేసే మేనేజర్లు మాత్రం స్టాఫ్ మెంబర్ల క్రిందకు రారు.

(సి) పాత కొమింటాంగ్ ప్రభుత్వంలో బాధ్యతగల ఉన్నతోద్యోగులుగా పని చేసిన వారిని స్టాఫ్ మెంబర్లుగా పరిగణించకూడదు. స్వాతంత్ర్యం తర్వాత అట్టి వారు యితర వృత్తులు చూచుకొని, ప్రధానంగా వాటిపైనే ఆధారపడుతున్నట్లయితే ఆ వృత్తుల్ని బట్టి వర్గ హోదాను నిర్ణయించాలి.

## 9. సోంబేరులు

వ్యవసాయ కూలీలు గాని, తదితరులుగాని స్వాతంత్ర్యానికి ముందు అభివృద్ధి నిరోధక ప్రభుత్వపు దోపిడీవలనగాని, భూస్వాముల దోపిడీవల్లగాని, సామ్రాజ్యవాదులతో షరీకు అయిన పెట్టుబడిదార్ల దోపిడీవల్లగాని తమ వృత్తులను పోగొట్టుకొని, ప్రధానంగా చెడు పద్ధతులవలంబించడం ద్వారా పొట్ట పోసుకుంటుంటే (వరుసగా మూడు సంవత్సరాలు) అట్టి వారిని సోంబేరులుగా పరిగణించాలి.

సోంబేర్ల యెడల ప్రజా ప్రభుత్వం అవలంబించే విధానమేమంటే అభివృద్ధి నిరోధక శక్తులతో చేతులు కలుపుతూ విప్లవ ప్రతిఘాతుక చర్యలలో స్వయంగా పాల్గొంటున్న వారిని ప్రతిఘటించేటట్లూ, అధిక సంఖ్యాకుల్ని ప్రభుత్వ పక్షంతో

చేరేటట్లూ చేసుకోవడం మామూలు సోంబేర్ల సహకారం పొందే మార్గమేమంటే వారికి భూమిని పంచియిచ్చి, పని చూపెట్టి తిరిగి ఉత్పత్తిలో పాల్గొనేటట్టు వారికి సహాయం చేయడం ఐతే భూమి గ్రామసీమల్లో నివసించేవారికి, సొంతంగా సాగుచేసు కోగల వారికి మాత్రమే యివ్వబడుతుంది

వివరణ 1 ప్రధానంగా చెడు పద్ధతులవలంబించడం ద్వారా పొట్టపోసు కోవడమంటే అర్థం దొంగతనం, దోపిళ్లు, వంచన, అడుక్కుతినడం, జూదం, వ్యభిచారం మొదలైన చెడు పద్ధతులద్వారా జీవించడం

ఏదో వొక వృత్తి చేసుకుంటూ, లేదా నిరుద్యోగులుగా తయారై కొంత ఆదాయాన్ని చెడు పద్ధతులద్వారా సంపాదించుకొనేవారనీ (ప్రధాన జీవనాధారం అది కాకపోయినప్పటికీ) సోంబేర్లుగా పరిగణించిన సందర్భాలు కొన్ని వున్నాయి ఇది సరికాదు ఇదే విధంగా వ్యభిచారం, జూదం, నల్లమందు, త్రాగుడు మొదలైన దుర్గుణాలకు లోనైన వ్యవసాయ కూలీలను, రైతులను, రోజు కూలీలను 'సోంబేరు'లని వర్గీకరణ చేయటంకూడా పొరపాటే

2 కొన్ని ప్రాంతాల్లో విప్లవ ప్రతిఘాతుక చర్యలలో స్వయంగా పాల్గొన్న ముఖ్య సోంబేరుల్ని (అంటే మోసగాళ్ళను) శిక్షించకపోవడమే కాకుండా వారికి భూములు యివ్వడం కూడా జరిగింది ఇది సరికాదు మరి కొన్ని ప్రాంతాల్లో భూమి అడిగిన మామూలు సోంబేర్లకు నిరాకరించడం జరిగింది ఇదికూడా పొరపాటే.

## 10 మతబోధకులు

స్వాతంత్ర్యానికి ముందు మూడు సంవత్సరాలకంటే యెక్కువ కాలం మతబోధ ద్వారానూ, మూఢనమ్మకాలను వ్యాప్తిచేయడం ద్వారానూ ధనార్జన చేసి, వాటిపైనే ప్రధానంగా జీవించేవారు కొందరున్నారు. పురోహితులు, సన్యాసులు, తావోయిస్టులు, లౌకిక తావోయిస్టులు, మంత్రగాళ్లు, జ్యోతిష్కులు, సోదె చెప్పేవాళ్లు యీ తరగతి క్రిందకే వస్తారు ఇట్టి వారందరినీ మతబోధకులుగాగాని, మూఢనమ్మకాల వ్యాప్తిద్వారా ధనార్జనచేసే వారుగాని పరిగణించాలి

## 11 ఎర్ర సైనికులు, వారిభూమి

(భూస్వాములనుంచిగాని, ధనిక రైతులనుంచిగాని వచ్చినవారు)

భూస్వాములనుంచిగాని ధనికరైతులనుంచిగాని వచ్చిన యెర్ర సైనికులు (వారు ఆఫీసర్లయినా, సామాన్య సైనికులైనా సరే), వారిమీద ఆధారపడేవారు భూమి పంపకంలో భాగస్వాములుగా వుండటానికి హక్కు వుంది అయితే అట్టివారు కార్మిక, కర్షకుల హక్కులకై పట్టుదలతో పోరాడేవారుగా వుండాలి.

వివరణ 1 ఎర్రసైన్యం యెడల చూపవలసిన ప్రత్యేక శ్రద్ధనుగూర్చి ప్రభుత్వం కొన్ని నిబంధనలు తయారుచేసింది వాటిలో మొదటి నిబంధన యిలా

వుంది 'ప్రజా ప్రభుత్వం అధికారం చలాయించే ప్రాంతాల్లో ఎర్ర సైనికులకు ఇండ్లు ఉన్నట్లయితే, వారూ - వారిపై ఆధారపడేవారూ పేద రైతులతో సమానంగా భూమి, అడవులు, గుంటలు మొదలైనవాటిలో భాగం పొందడానికి హక్కు వుంది' ఈ నిబంధన ఎర్ర సైన్యానికంతకూ వర్తిస్తుంది కాని ఈమధ్య కొందరు ఏ వర్గం నుంచి ఎర్ర సైనికులుగా వచ్చారో ఆ వర్గాన్నిబట్టి భూమిని పంచిపెట్టడం జరిగింది వారి రాజకీయ కార్యకలాపాలను గురించి ఆలోచించడం జరగలేదు తత్ఫలితంగా, భూస్వాముల నుంచి వచ్చిన ఎర్ర సైనికులకూ, ధనిక రైతులనుంచి వచ్చినవారికీ పంచిపెట్టబడిన భూమిని రెండవసారి లాక్కోవడం జరిగింది వారు కార్మిక కర్షకుల హక్కులకై పట్టుదలతో పోరాడేవారే ఇది సరియైన విధానంకాదు

2 ఎర్రసైనికుల డిపెండెంట్లు - అంటే తల్లిదండ్రులూ, భార్యలు, కొడుకులు, కూతుళ్ళు, 16సంవత్సరాలకంటే తక్కువ వయస్సుగల తమ్ముళ్ళు,చెల్లెళ్ళు యితర కుటుంబ సభ్యులకు యిట్టి హక్కు వుండదు

(ప్రభుత్వ పరిపాలనా సంఘపు అనుబంధ నిర్ణయం)

ఈ సెక్షన్‌లోని నిబంధనలు ప్రజా విముక్తి సైన్యంలోని అందరు ఆఫీసర్లకు, సైనికులకు వర్తిస్తుంది కొమింటాంగ్ సైన్యంలోనివారు విప్లవపక్షంలో చేరి పోరాడినట్లయితే వారు యే తేదీ నుంచి ప్రజా విముక్తి సైన్యంలో చేర్చుకోబడ్డారో ఆ తేదీ లగాయితూ అట్టి ఆఫీసర్లు, సైనికులుకూడా భూమిని పొందేహక్కు వుంటుంది

## 12 భూస్వామి, లేదా ధనికరైతు కుటుంబంనుంచి వచ్చిన వ్యవసాయకూలీ

భూస్వాములనుంచిగాని, ధనిక రైతులనుంచిగాని వచ్చిన వ్యవసాయ కూలీలను, వారి భార్యాబిడ్డల్ని కూలీలుగానే పరిగణించాలి ఇతర కుటుంబ సభ్యుల్ని భూస్వాములుగానో, ధనికరైతులుగానో పరిగణించాలి

వివరణ 1 భూస్వామి కుటుంబంలోగాని, ధనికరైతుకుటుంబంలోగాని పుట్టిన ఒకవ్యక్తి స్వాతంత్ర్యానికి ముందు వరుసగా ఒకసంవత్సరం తన శ్రమశక్తిని యితరులకు విక్రయించుకున్నట్లయితే అట్టివానిని వ్యవసాయ కూలీగా వర్గీకరణ చేయాలి అతన్ని, అతని భార్యాబిడ్డల్ని వ్యవసాయ కూలీలుగానే పరిగణించాలి ఇతర కుటుంబ సభ్యుల్ని మాత్రం భూస్వామిగానో, ధనిక రైతులుగానో పరిగణించాలి వారికి వ్యవసాయకూలీల హక్కులు వుండవు ఆ కుటుంబంలో యింకొక వర్గహోదా కలిగిన వ్యక్తులున్నట్లయితే వారి వారి వర్గహోదానుబట్టి నిర్ణయాలు తీసుకోవాలి ఉదాహరణకు ఒక కుటుంబంలో ఒక వ్యక్తి మూడు సంవత్స

రాలు వరుసగా వడ్డీమీద, కౌలుమీద ప్రధానంగా ఆధారపడుతూన్నట్లయితే, అతన్ని భూస్వామిగా పరిగణించాలి అ కుటుంబంలోనే మరో వ్యక్తి ఒక సంవత్సరం తన శ్రమశక్తిని అమ్ముకున్నట్లయితే అతన్ని వ్యవసాయ కూలీగా వర్గీకరణ చేయాలి

ఇంకొక వ్యక్తి ఒక పట్టణంలో చిన్న కార్ఖానా పెట్టుకొని జీవిస్తూ ఉండవచ్చు అతడు సొంతంగా సరుకులు తయారుచేసి అమ్ముకుంటాడు ఒక సంవత్సరం దానిమీదనే అతడు ప్రధానంగా ఆధారపడతాడు. అట్టి వ్యక్తిని స్వతంత్ర ఉత్పత్తిదారుగా పరిగణించవలసి యుంటుంది అంటే ఒక వ్యక్తి ఒక నిర్దిష్టకాలంలో దేని మీద ఆధారపడి జీవితం గడుపుతాడో దాన్నిబట్టి వర్గీకరణ చేయాలన్నమాట అలాంటి వ్యక్తియొక్క వర్గహోదానుబట్టి ప్రజా ప్రభుత్వపు చట్టాలు అతని యెడల వర్తింపచేయబడతాయి

2 సొంతభూమి కలిగిన వ్యవసాయ కూలీలు, స్కూలు టీచర్లు, డాక్టర్లు గ్రామసీమల్లో జీవనాధారం దొరక్క యితర ప్రాంతాలకు వెళ్ళి పొట్టపోసుకుంటూ తమ స్వంత భూమిని యితరులకు కౌలుకిచ్చినట్లయితే, వారిని భూస్వాములుగా పరిగణించ కూడదు అయితే వారి ఆదాయంలో అధిక భాగం కౌలువల్ల వచ్చేదిగా వుండకూడదు

## 13. ఒక భూస్వామి, లేదా ధనిక రైతు, లేదా పెట్టుబడిదారు వ్యవసాయకూలీ స్త్రీని, లేదా రైతు స్త్రీని పెండ్లాడిన తర్వాత వర్గీకరణ విధానం, తద్విరుద్ధ పరిస్థితుల్లో వర్గీకరణ విధానం

1 భూస్వాములుగాని, ధనిక రైతులుగాని, పెట్టుబడిదార్లుగాని వ్యవసాయ కూలీ స్త్రీలను లేదా రైతు స్త్రీలను లేదా రోజుకూలీ స్త్రీలను పెండ్లిచేసుకున్న తర్వాత భార్యాభర్తల వర్గీకరణ వారివారి అసలు వర్గ హోదానుబట్టి, పెండ్లయిన తర్వాత వారు గడిపే జీవిత విధానాన్నిబట్టి, పెండ్లి స్వాతంత్ర్యానికి ముందు జరిగిందా, లేక తర్వాత జరిగిందా అనే విషయాన్నిబట్టి వుంటుంది

2 పెండ్లి స్వాతంత్ర్యానికిముందు జరిగితే భూస్వాముల కుటుంబంనుంచి గాని, ధనికరైతుల కుటుంబం నుంచిగాని, పెట్టుబడిదార్ల కుటుంబంనుంచిగాని వచ్చిన స్త్రీలు వ్యవసాయ కూలీలనుగాని, రైతులనుగాని, రోజు కూలీలనుగాని పెండ్లి చేసుకొని ఒక సంవత్సరం తమ సొంత శ్రమపైనే ప్రధానంగా ఆధారపడుతూన్నట్లయితే, అట్టి స్త్రీలను వ్యవసాయ కూలీలుగా గాని, రైతులుగా గాని పరిగణించాలి అలా కాకుండా ఎట్టి శ్రమచేయని వారిని వారి వారి అసలు వర్గాన్నిబట్టి వర్గీకరణ చేయాలి

వ్యవసాయకూలీ కుటుంబాల నుంచిగాని, రైతు కుటుంబాల నుంచిగాని, రోజుకూలీ కుటుంబాల నుంచిగాని వచ్చిన స్త్రీలు భూస్వాముల్ని లేదా ధనికరైతుల్ని,



2236

లేదా పెట్టుబడిదారుల్ని పెండ్లి చేసుకుని మూడు సంవత్సరాలు ఆ జీవితమే గడిపినట్లయితే అట్టివారు భూస్వామి, లేదా ధనికరైతు, లేదా పెట్టుబడిదారీ వర్గానికి చెందినవారవుతారు అలా భూస్వాముల జీవితం లేదా ధనికరైతు లేదా పెట్టుబడిదార్ల జీవితం గడపకపోయినట్లయితే (అంటే తమ సొంత శ్రమపైనే ప్రధానంగా ఆధారపడితే) లేక అలాంటి జీవితం మూడు సంవత్సరాలకంటే తక్కువగా గడిపినట్లయితే వారు తమ అసలు వర్గాల క్రిందకే వస్తారు

3 స్వాతంత్ర్యం తర్వాత పెండ్లి చేసుకున్నప్పుడు, వ్యవసాయ కూలీ కుటుంబం నుంచిగాని, రైతు కుటుంబం నుంచిగాని, రోజుకూలీ కుటుంబం నుంచిగాని వచ్చిన స్త్రీలు భూస్వాముల్ని, లేదా ధనికరైతుల్ని, లేదా పెట్టుబడిదారుల్ని పెండ్లి చేసుకుంటే, వారు తమ అసలువర్గం క్రిందకేవస్తారు అలాకాక భూస్వాముల కుటుంబంనుంచిగాని, ధనికరైతు కుటుంబంనుంచిగాని, పెట్టుబడిదారుల కుటుంబంనుంచిగాని వచ్చిన స్త్రీలు వ్యవసాయ కూలీలను, లేదా రైతులను, లేదా రోజు కూలీలను పెండ్లి చేసుకొని స్వయంగా శ్రమచేస్తూ ఆ శ్రమ ఫలితంపైనే ఒక సంవత్సరం ప్రధానంగా ఆధారపడుతూవున్నట్లయితే, వారు వ్యవసాయ కూలీవర్గం క్రిందకో, రైతు వర్గం క్రిందకో, రోజు కూలీ వర్గంక్రిందకో వస్తారు అలా సొంతంగా శ్రమ చేయని వారు లేక సంవత్సరం కంటె తక్కువకాలం శ్రమ చేసినవారు తమ అసలు వర్గానికే చెందుతారు

4 పై మూడు నిబంధనలూ స్వాతంత్ర్యానికి ముందు భూస్వాములకు, లేదా ధనిక రైతులకు, లేదా పెట్టుబడిదారులకు విక్రయింపబడిన కార్మిక బిడ్డలకూ, రైతుబిడ్డలకూ కూడ వర్తిస్తుంది అలాగే స్వాతంత్ర్యానికి ముందు భూస్వాములచే గాని, ధనిక రైతులచే గాని, పెట్టుబడిదార్లచేగాని అల్లుళ్ళుగా పెంచుకోబడ్డ కార్మిక బిడ్డలకూ, రైతు బిడ్డలకు కూడ పై మూడు నిబంధనలూ వర్తిస్తాయి

5 స్వాతంత్ర్యానికి ముందు భూస్వాములుగాని, ధనిక రైతులుగాని, పెట్టుబడిదార్లుగాని వ్యవసాయ కూలీల బిడ్డను లేదా రైతు బిడ్డలను, లేదా రోజు కూలీల బిడ్డలను కొడుకులుగా పెంచుకోవటం జరగవచ్చు లేక వ్యవసాయ కూలీలు, రైతులు, రోజు కూలీలు భూస్వాముల బిడ్డలనుగాని, పెట్టుబడిదారుల బిడ్డనుగాని, కొడుకులుగా పెంచుకోవచ్చు ఇలాంటి సందర్భాలలో అనుసరించవలసిన విధానమేమంటే భూస్వాములచే లేదా ధనిక రైతులచే, లేదా పెట్టుబడిదార్లచే కొడుకులుగా పెంచుకోవలసివచ్చిన వ్యవసాయ కూలీల బిడ్డలు, రైతు బిడ్డలు, రోజుకూలీ బిడ్డలు ఐదు సంవత్సరాలు వరుసగా తమ సవతి తల్లిదండ్రుల జీవితమే గడిపినట్లయితే వారి వర్గ హోదా వీరికి వస్తుంది అలా కాకుండా తమ కన్న తల్లిదండ్రుల జీవితమే గడిపినట్లయితే వారి వర్గ హోదాయే వీరికి వస్తుంది వ్యవసాయ కూలీలచే, లేదా రైతులచే, లేదా రోజు కూలీలచే, కొడుకులుగా పెంచుకోబడిన భూస్వాముల బిడ్డలు

గాని, ధనిక రైతుల బిడ్డలుగాని, పెట్టుబడిదార్ల బిడ్డలుగాని ఒక సంవత్సరం సొంత శ్రమచేసినట్లయితే వారి సవతి తల్లిదండ్రులు వర్గానికి చెందుతారు అలా కాకుండా వారు సొంత శ్రమ చేయక తమ సవతి తల్లి దండ్రుల జీవితం గడపక, కన్న తల్లి దండ్రుల జీవితమే గడిపితే వారు తమ అసలు వర్గానికి చెందిన వారవుతారు.

వివరణ ఇక్కడ శ్రమ అంటే అర్థం ఇంటిపనులు.

(ప్రభుత్వ పరిపాలనా సంఘపు అనుబంధ నిర్ణయం)

ఈ సెక్షన్ రెండవ నిబంధన ప్రకారం స్వాతంత్ర్యానికి ముందు వ్యవసాయకూలీల కుటుంబంనుంచిగాని, రైతులకుటుంబంనుంచిగాని, రోజుకూలీ కుటుంబం నుంచిగాని వచ్చిన స్త్రీలు భూస్వాముల్ని, లేదా ధనికరైతుల్ని లేదా పెట్టుబడిదారుల్ని పెండ్లిచేసుకొని, మూడు సంవత్సరాలకంటే తక్కువ కాలం జీవితమే గడిపినట్లైతే తమ వర్గహోదా తమకు ఉంటుంది కాని స్వాతంత్ర్యం తర్వాత భూస్వాముల్ని పెండ్లి చేసుకున్న స్త్రీలు తమ అసలు వర్గానికే చెందుతారు ధనికరైతుల్ని, లేదా పెట్టుబడిదారుల్ని పెండ్లిచేసుకొని ఒక సంవత్సరం వారి జీవితమే గడిపినట్లయితే ధనికరైతు వర్గానికో, పెట్టుబడిదారీ వర్గానికో చెందుతారు

ఈ సెక్షన్‌లో మూడవ నిబంధన ప్రకారం, స్వాతంత్ర్యం తర్వాత భూస్వాముల్నిగాని, ధనిక రైతుల్నిగాని, పెట్టుబడిదారుల్నిగాని పెండ్లి చేసుకున్న స్త్రీలు తమ అసలు వర్గానికే చెందుతారు ఈ నిబంధనను అమలుజరపడంలో ఇప్పుడు ఒక మార్పు చేయబడింది. దాని ప్రకారం భూస్వాముల్ని పెండ్లిచేసుకున్న స్త్రీలు తమ వర్గానికే చెందుతారు. కాని ధనిక రైతుల్నిగాని, పెట్టుబడిదారుల్నిగాని పెండ్లి చేసుకున్నవారు ఒక సంవత్సరం వారి జీవితమే గడిపినట్లయితే ధనిక రైతువర్గానికో పెట్టుబడిదారీవర్గానికో చెందుతారు

## 14. భూస్వాములుగాని, ధనిక రైతులుగాని ఏకకాలంలో వర్తకులుగానో, పారిశ్రామికవేత్తలుగానో ఉన్నప్పుడు

1 భూస్వాములు ఏకకాలంలో వర్తకులుగానో, పారిశ్రామికవేత్తలుగానో ఉంటే అలాంటివారి భూమినీ, ఆ భూమిమీద ఉండే బిల్డింగులు మొదలైన ఆస్తుల్ని స్వాధీనం చేసుకోవాలి. కాని వారి వాణిజ్య సంస్థలనుగాని, పారిశ్రామిక సంస్థలనుగాని, వాటికి సంబంధించిన ఫ్యాక్టరీ బిల్డింగులను, వర్తకపు ఆవరణలను, నివాసయోగ్యమైన యిండ్లను, తదితర ఆస్తులనుగాని స్వాధీనం చేసుకోకూడదు.

2. ధనికరైతులు ఏకకాలంలో వర్తకులుగానో, పారిశ్రామిక వేత్తలుగానో ఉన్నట్లయితే వారి భూమినిగాని, ఆ భూమిపై వుండే బిల్డింగులు మొదలైన ఆస్తులమగావి స్వాధీనం చేసుకోకూడదు వాటన్నిటిని మామూలు ధనికరైతుల ఆస్తిగానే పరిగణించాలి. వారి వ్యాపార సంస్థలను, పారిశ్రామిక సంస్థలను, ఫ్యాక్టరీ బిల్డింగులను. వర్తకపు ఆవరణలను, ఇండ్లను వర్తకుల ఆస్తిగాను, పారిశ్రామిక వేత్తల ఆస్తిగాను పరిగణించాలి.

## 15. పబ్లిక్ సంస్థలకు చెందిన భూముల మేనేజిమెంటు

పబ్లిక్ సంస్థలకు చెందిన భూములను మేనేజిమెంటు చేయడం దోపిడీ క్రిందకే వస్తుంది అయితే, పబ్లిక్ సంస్థలకు చెందిన భూములను భూస్వాములూ, ధనికరైతులూ, పెట్టుబడిదారులూ మేనేజిమెంటు చేయడానికి, వ్యవసాయకూలీలూ, రైతులూ, రోజుకూలీలూ మేనేజిమెంటు చేయడానికి భేదం వుంది. ఆ భేదాన్నిబట్టి విచక్షణ చూపాలి

వివరణ పబ్లిక్ సంస్థలకు చెందిన భూముల మేనేజిమెంటు అంటేఅర్థం అన్నిరకాలైన ప్రాచీన పీఠాలకూ, దేవస్థానాలకూ, సంఘాలకూ, సమాజాలకూ చెందిన భూముల మేనేజిమెంటు గ్రామసీమల్లో జరిగే ఫ్యూడల్ దోపిడీ విధానాలలో యిది కూడా ఒకటి. ఈ విధానం వలన భూస్వాములూ, ధనికరైతులు పెద్దపెద్ద భూములను ఇతర విధాలైన ఆస్తులను తమ క్రింద ఉంచుకోగలుగుతున్నారు అందువల్ల యిది ఫ్యూడల్ దోపిడీ విధానంలో ఒక ప్రధాన రూపం ఫ్యూడల్ దోపిడీద్వారా విశేషమైన ధన సంపాదనచేసే కొద్దిమంది కంట్రోలులో ఈ భూములు వుంటాయి వాటిని మేనేజిమెంటు చేసేవారు ఏ వర్గానికి చెందుతారో నిర్ణయించాలంటే, ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకోవాలి అయితే కొన్ని సంస్థలు అలాంటి కొద్దిమంది చేతుల్లోఉండవు. వాటిని మేనేజ్ చేయడంవల్ల ఎక్కువ ఆదాయంకూడా రాదు. మరికొన్ని చిన్న పబ్లిక్ సంస్థలు వ్యవసాయ కూలీలచేత, రైతులచేత, రోజు కూలీలచేత కూడా మేనేజ్ చేయబడుతున్నాయి. వాటివల్ల కొద్దిగా మాత్రమే యితరుల్ని దోచుకోవడానికి అవకాశం వుంది అలాంటి పబ్లిక్ సంస్థల మేనేజిమెంటులబట్టి ఎవరినీ వర్గీకరణ చేయడానికి వీల్లేదు కొందరు దీన్నంగీకరించరు. పబ్లిక్ సంస్థల మేనేజిమెంటులో భాగస్వాములుగా ఉండేవారందరినీ భూస్వాములుగానో, ధనిక రైతులుగానో, పెట్టుబడిదార్లుగానో వర్గీకరణ చేయాలంటారు ఇది పొరపాటు

# ప్రభుత్వ పరిపాలనా సంఘం చేసిన కొన్ని కొత్త నిర్ణయాలు

చైనాలో ఇకమీదట వ్యవసాయ సంస్కరణలను సరిగా అమలు జరపడం కోసం ప్రభుత్వ పరిపాలనా సంఘం "గ్రామీణ ప్రజల నెలా వర్గీకరణ చేయాలి?" "వ్యవసాయ సంస్కరణకు సంబంధించిన కొన్ని సమస్యలు, వాటిపై నిర్ణయాలు" అనే రెండు డాక్యుమెంట్లలో పేర్కొన్న సూత్రాలతోబాటు ఈ క్రింది నిర్ణయాలు చేస్తోంది.

## చిన్న చేతివృత్తుల ఉత్పత్తిదారులు

కొద్దిపాటిగా చేతివృత్తి పరికరాలు, కార్ఖానాలు, ముడిసరుకులు వుండి చేతి వృత్తులలో స్వయంగాను, స్వతంత్రంగాను వస్తూత్పత్తిచేస్తూ పూర్తిగాగాని, ప్రధానంగాగాని ఆ వస్తువుల అమ్మకం మీద ఆధారపడే వారిని చిన్న చేతి వృత్తుల ఉత్పత్తిదార్లుగాగాని, స్వతంత్ర ఉత్పత్తిదార్లుగాగాని వర్గీకరణ చేయాలి వీరు సాధారణంగా కార్మికుల్ని నియమించరు. ఒక్కొక్కప్పుడు అసిస్టెంటులనూ, అప్రెంటీసులనూ నియమించుకుంటారుగాని వారు చేసేపని సహాయ శ్రమ క్రిందికి వస్తుంది. ప్రధానంగా వారు తమ సొంత శ్రమమీదనే ఆధారపడతారు. ఈ చిన్న చేతివృత్తుల ఉత్పత్తిదార్లు సామాజికంగా మధ్య తరగతి రైతులతో పోల్చ దగ్గ స్థానమాక్రమిస్తారు.

## చేతివృత్తి యజమానులు

ఎక్కువ చేతివృత్తి పరికరాలు, కార్ఖానాలు, ముడిసరుకులవంటి పెట్టుబడిని కలిగియుండి, చేతివృత్తులలో వస్తూత్పత్తి చేయడానికి కార్మికుల్నీ, అప్రెంటీసులనూ నియమించి, తద్వారా వచ్చే లాభం మీద పూర్తిగా గాని, ప్రధానంగా గాని ఆధారపడే వారిని చేతివృత్తి యజమానులని వర్గీకరణ చేయాలి. చిన్న చేతివృత్తుల ఉత్పత్తిదార్లు అసిస్టెంట్లను, అప్రెంటీసులను నియమించుకొన్నప్పటికీ, వారిది సహాయ శ్రమ మాత్రమే ప్రధాన శ్రమ తమదే. కాని చేతివృత్తి యజమానుల విషయం ఇలాకాదు. వారు కార్మికుల్ని, అప్రెంటీసుల్నీ సహాయ శ్రమకోసం కాకుండా, లాభాలు సంపాదించడానికి నియమిస్తారు చిన్న చేతివృత్తుల ఉత్పత్తిదార్లకూ, చేతివృత్తి యజమానులకూ మధ్యగల ప్రధాన భేదం యిదే

## చేతివృత్తి కార్మికులు

ఉత్పత్తి సాధనాలేవీ లేకుండా లేక బహుకొద్ది పరికరాలను మాత్రమే కలిగియుండి, తమ శ్రమశక్తిని వినిమయదార్లకుగాని, చేతివృత్తి యజమానులకుగాని, చిన్న చేతివృత్తుల ఉత్పత్తిదార్లకుగాని అమ్ముకొంటూ, వారికోసమే వస్తూత్పత్తిచేస్తూ పూర్తిగాగాని, ప్రధానంగాగాని జీతపు రాళ్ళమీద ఆధారపడేవారిని చేతివృత్తి కార్మికులుగా వర్గీకరణ చేయాలి వీరు సమాజంలో వ్యవసాయ కూలీలతోనో, పాలేర్లతోనో, పోల్చదగ్గ స్థాన మాక్రమిస్తారు

## స్వతంత్ర వృత్తులవారు

ఇతరుల శ్రమను దోచుకోకుండా స్వతంత్ర వృత్తులపైనే ఆధారపడువారిని స్వతంత్ర వృత్తులవారుగా పరిగణించాలి ఉదాహరణకు డాక్టర్లు, స్కూల్ టీచర్లు, లాయర్లు, జర్నలిస్టులు, రచయితలు, కళాకారులు యీతరగతి క్రిందికివస్తారు వీరు తమ వృత్తులను కొనసాగించుకోడానికి అప్పుడప్పుడు అసిస్టెంట్లనుగాని, యింటి పనులలో సహాయం చేసేవారినిగాని నియమించుకొన్నంత మాత్రాన వారిని దోపిడీదార్లుగా పరిగణించకూడదు ఒకవేళ వారు స్వతంత్ర వృత్తులలో కాకుండా, ప్రభుత్వ సంస్థలలోనో, ప్రైవేట్ సంస్థలలోనో జీతానికి పనిచేసేవారయితే వారిని స్టాఫ్ మెంబర్లుగా వర్గీకరణచేయాలి.

## చిన్న వర్తకులు – మూటల వర్తకులు

కొందరికి పెట్టుబడి యేమీ ఉండదు ఉన్నా కొద్ది పెట్టుబడిమాత్రమే ఉంటుంది వారు వర్తకుల వద్దనో, చిన్న ఉత్పత్తిదార్ల వద్దనో సరుకులు కొని, వాటిని వినిమయదార్లకు అమ్ముకుంటారు కార్మికుల్నిగాని, అసిస్టెంట్లనుగాని వారు నియమించుకోరు ఆ సరుకులను కొని అమ్మడం మీదనే అంటే స్వయంగా శ్రమ చేయడం మీదనే పూర్తిగా గాని, ప్రధానంగా గానీ ఆధారపడతారు ఇలాంటి వారందరినీ చిన్న వర్తకులుగా పరిగణించాలి నిరంతరం ఒకచోట నుండి మరో చోటికి ప్రయాణం చేసే చిన్న వర్తకులు మూటల వర్తకులని పిలవబడతారు

## వర్తక పెట్టుబడిదార్లు లేక వ్యాపారస్తులు

కొందరివద్ద వర్తకపు పెట్టుబడివుంటుంది, వారు సరుకులను కొనేటందుకూ, అమ్మేటందుకూ కార్మికుల్నిగాని, అసిస్టెంట్లనుగాని జీతానికి నియమించుకొంటారు.

వారి శ్రమవల్ల వచ్చే లాభం మీదనే పూర్తిగా, లేదా ప్రధానంగా ఆధారపడతారు ఇట్టివారందరినీ వర్తకపు పెట్టుబడిదార్లుగా, లేక వ్యాపారస్తులుగా వర్గీకరణ చేయాలి.

## అభ్యుదయ కాముకులైన భూస్వాములు

భూస్వాములవర్గంనుంచి వచ్చినవారిలో చాంగ్-కై-షేక్ దుష్పరిపాలనను వ్యతిరేకించిన వ్యక్తులు కొందరున్నారు నూతన ప్రజాతంత్ర నియంతృత్వాన్నీ, వ్యవసాయ సంస్కరణనూ వారు బలపరుస్తున్నారు. వారిభూములు, ఇతర ఆస్తులు వ్యవసాయ సంస్కరణల చట్టం ప్రకారం, ఇతర డిక్రీల ప్రకారం పరిష్కరింప బడ తాయి. కాని వారి విషయంలో రాజకీయంగాను, ఆర్థికంగాను ఉదారంగా ప్రవర్తించ వలసియుంది వ్యవసాయ సంస్కరణలను అమలుజరిపే కార్యక్రమంలోను, ప్రజా ప్రభుత్వపు కార్యకలాపాలలోను, ప్రజా సంస్థల పనులలోను వారు పాల్గొనేటట్లు చూడాలి

## మృతవీరుల డిపెండెంట్లు

మృతవీరుల డిపెండెంట్లు అంటే అర్థం వారి తలిదండ్రులు, భార్యలు లేక భర్తలు,బిడ్డలు, 18 సంవత్సరాలలోపు తమ్ముళ్ళు, చెల్లెళ్లు 1911 విప్లవం తర్వాతను జపాన్ వ్యతిరేక యుద్ధంలోను, ప్రజావిముక్తి సమరంలోను పోరాడుతూ మరణిం చినవారి కుటుంబాలకు ఇది వర్తిస్తుంది వ్యవసాయ సంస్కరణచట్టంలో పేర్కొన్న ఇతరుల డిపెండెంట్లు (ఎర్ర సైనికుల కుటుంబాలు, ప్రజా ప్రభుత్వపు కార్యకర్తల కుటుంబాలు, ప్రజాసంస్థల కార్యకర్తల కుటుంబాలు) కూడా పై విధంగానే నిర్వచించ బడ్డారు

## బాలబాలికల, యువక విద్యార్థుల కుటుంబ హోదా

18 ఏండ్ల లోపు బాలబాలికల, స్కూళ్ళలో చదువుకొనే యువక విద్యార్థుల వర్గ హోదాను సాధారణంగా నిర్ణయించకూడదు. అయితే, వ్యవసాయ సంస్కరణ అమలు జరిగేటప్పుడు మాత్రం కుటుంబ యజమాని విషయంలో ఈ నిబంధన వర్తించదు అట్టి సందర్భాలలో వారి వర్గ హోదాను నిర్ణయించడం అవసరం.

## స్థానిక నియంతులు

ఏ ప్రాంతంలోనైనా ఒకవ్యక్తి నియంతృత్వం చెలాయించడానికి అభివృద్ధి నిరోధక దళాలపై ఆధారపడ్డంగాని, వాటిని ఆర్గనైజ్ చేయడంగాని, చేసియున్నట్ల యితే, లేదా ప్రజల్ని అణచడంకోసం బలప్రయోగాన్ని, తన పలుకుబడినిగాని ఉప యోగించినట్లయితే, తత్ఫలితంగా ప్రజలకు తీవ్రమైన ప్రాణనష్టం, ఆస్తినష్టం జరిగి

వట్లయితే అట్టి వ్యక్తిని స్థానిక నియంతగా పరిగణించాలి అయితే అతడు పైవిధమైన నేరాలు చేసినట్లు ప్రత్యక్షమైన సాక్ష్యం వుండాలి.

## భూస్వాముల వర్గహోదాలో మార్పు

కొందరు భూస్వాములు వ్యవసాయ సంస్కరణల తర్వాత నిరంతరం ప్రభుత్వ చట్టాలను, డిక్రీలను అమలు జరుపుతూ కష్టపడి పని చేయడంలోను, వస్తూత్పత్తిలోను శ్రద్ధ చూపేవారుగా ఉండవచ్చు. లేదా ఏదో ఒక వృత్తి చేసుకుంటూ జీవితం గడిపేవారుగా ఉండవచ్చు వారు అయిదు సంవత్సరాలుగా ఎట్టి అభివృద్ధినిరోధక చర్యలలోను పాల్గొనలేదని రుజువులుంటే అట్టివారి వర్గ హోదాను మార్చు చేయాలి వారు చేసుకొనే వృత్తినిబట్టి లేదా పనిని బట్టి వారిని వర్గీకరణ చేయాలి అయితే, యిందుకు హిసియాంగ్ ప్రజాప్రతినిధుల సమావేశం ఒక తీర్మానం చేయవలసి వుంటుంది దాన్ని కౌంటీ ప్రజా ప్రభుత్వం ఆమోదించవలసి వుంటుంది.

ఈ నిబంధన కష్టపడి పని చేయనివారికీ, వస్తూత్పత్తి చేయనివారికిగాని, ఎట్టి వృత్తి చేసికొననివారికి గాని, అభివృద్ధి నిరోధక చర్యలలో పాల్గొన్నవారికిగాని, ప్రజా ప్రభుత్వంయొక్క చట్టాలను, డిక్రీలను ఉల్లంఘించిన వారికిగాని వర్తించదు. పాత విముక్త ప్రాంతాలలో వ్యవసాయ సంస్కరణ తర్వాత మూడు సంవత్సరాలు వరుసగా పై షరతులకు కట్టుబడియున్న ధనిక రైతుల వర్గ హోదాను కూడా పై విధంగానే మార్చాలి వాటిని ఉల్లంఘించిన వారికి మాత్రమే యిది వర్తించదు

వ్యవసాయి సంస్కరణ అమలు జరిగిన తర్వాత ఏకకాలంలోనే భూస్వాముల క్రిందికీ, యితర వర్గాల క్రిందికీ వచ్చేవారు కొందరుంటారు అట్టివారిని యితర వర్గాల క్రిందికే తీసుకురావలసియుంటుంది.

# 3

# హునాన్ రైతు పోరాటం

## ప్రపంచ కార్మికులారా ఏకంకండు

రచన:

మావో – సే – టుంగ్

## హునాన్ రైతు పోరాట పరిశీలనా నివేదిక

1926-27లో రైతు విప్లవ పోరాటాలకు వ్యతిరేకంగా పార్టీ లోపల, బయట చేసే విమర్శలకు సమాధానంగా ఈ వ్యాసం వ్రాయబడింది. కామ్రేడ్ మావో సేటుంగ్ హునాన్ వెళ్ళి అచ్చట 32 రోజులు పరిశీలన జరిపిన తరువాత యీ నివేదికను రాశాడు. చెన్ టూషు అధీనమున నున్న పార్టీలోని మితవాద అవకాశ వాదులు కామ్రేడ్ మావో అభిప్రాయములను అంగీకరించటానికి ఒప్పుకోక, తమ తప్పుడు అభిప్రాయాలనే కొనసాగించారు. వారి ప్రధానమైన తప్పు ఏమిటంటే కొమింటాంగ్ ప్రతిఘాత ప్రవాహమునకు భయపడి ముందుకు వచ్చిన, వస్తున్న బ్రహ్మాండమైన విప్లవ రైతు పోరాటాలకు తోడ్పడ సాహసించలేకపోయారు కొమింటాంగును శాంతపర్చటానికి, విప్లవంలో ముఖ్యమిత్రుడైన రైతాంగాన్ని దాని దిక్కున దాన్ని వదిలేశారు ఆ విధంగా వారు కార్మికవర్గాన్ని, కమ్యూనిస్టుపార్టీని నిస్సహాయ, ఒంటరితనంలో వదేశారు. కమ్యూనిస్టు పార్టీయొక్క యీ బలహీనతను అదునుగా తీసుకొని 1927 వేసవిలో విప్లవానికి ద్రోహం చేయటానికి, 'పార్టీ నుండి తొలగింపు' ఉద్యమాన్ని చేపట్టటానికి, ప్రజలపై యుద్ధం చేయటానికి కొమింటాంగ్ ధైర్యం చేయగల్గింది.

# రైతు సమస్యయొక్క ప్రాధాన్యత

ఈ మధ్య నేను హూనాన్ వెళ్ళినప్పుడు సియాంగ్‌టన్, సియాంగ్ సియాంగ్, హెనెన్‌షాన్, లిలింగ్, చాంగ్‌షా జిల్లాలలో అప్పటి పరిస్థితులను గూర్చి వివరించాను జనవరి 4వ తారీఖునుండి ఫిబ్రవరి 5వరకు జరిపిన 32 రోజుల పర్యటన లోను పట్టణాలలోని, గ్రామాలలోని వాస్తవ పరిస్థితులను తెలుసుకోటానికి అనుభవజ్ఞులైన రైతులు, రైతు ఉద్యమంలో పనిచేస్తున్న కామ్రేడులతో కూడిన సమావేశాలు ఏర్పరిచాను ఆ సమావేశాలలో వారు యిచ్చిన రిపోర్టునుబట్టి తేలేదేమంటే అప్పట రైతు ఉద్యమం జరిగిన తీరు హన్‌కవ్, చాంగ్‌షాలలో నేను విన్నదానికి పూర్తి విరుద్ధంగా వుంది నేను ఇదివరకెన్నడూ కనీవినని సంఘటనలెన్నో అక్కడ జరిగాయి. ఇటువంటి పరిస్థితులే ఇతర ప్రాంతాలలోకూడా వున్నాయని అనుకుంటాను వెంటనే రైతు ఉద్యమానికి వ్యతిరేకంగానున్న వాదనలన్నిటిని సరిచేయాలి రైతు ఉద్యమానికి సంబంధించిన విప్లవ ప్రభుత్వాధికారులు తీసుకున్న పొరపాటు చర్యలను కూడా మార్చాలి ఆ విధంగా మాత్రమే మనం భవిష్యత్ విప్లవానికి మంచి చేయగలం. ఎందుకంటే ఈనాడు వచ్చిన రైతు విజృంభణం చరిత్రలో బ్రహ్మాండమైన సంఘటన కొద్దికాలంలోనే ఏ శక్తి అణచలేనంత అత్యంత వేగము, వుధృతిగల తుపానువలె చైనాలోని మధ్య దక్షిణ, ఉత్తర ప్రాంత రాష్ట్రాలలోని అనేక వందల మిలియన్ల రైతులు ఒక్కసారి విజృంభించారు. వారు తమను బంధించిన సంకెళ్ళ నన్నింటిని తెంచుకొని విముక్తి మార్గాన ముందుకు సాగిపోతారు. సామ్రాజ్యవాదులను, యుద్ధప్రభువులను, అవినీతి అధికారులను, స్థానిక నిరంకుశులను, దుర్మార్గులను సమాధుల కట్టుతారు. ప్రతిఒక్క విప్లవకరపార్టీ ప్రతి విప్లవకర కామ్రేడ్ వారి పరీక్షకు గురౌవుతారు. అంగీకరించడమో, నిరాకరించడమో జరుగుతుంది వారిముందు నిలబడి వారికి నాయకత్వం వహించటమా లేక వారి వెనుక ననుసరిస్తూ అపహాస్యం చేయుట విమర్శించటమా? లేక విరోధులవలె వారి నెదురోటమా? ఈ మూడింటిలో దేనినైనా ఎన్నుకోటానికి ప్రతిచైనీయునికి స్వేచ్ఛవుంది కాని అదేదో తొందరగా తేల్చుకోవలసినట్లుగా పరిస్థితులు ఒత్తిడి చేస్తాయి

## సంఘటితం కండి

హూనాన్ రాష్ట్రంలోని రైతుఉద్యమాన్ని అభివృద్ధిచెందిన మధ్య దక్షిణ, ఉత్తర విభాగాలకు సంబంధించినంతవరకు రెండు కాలాలుగా భాగించవచ్చును

మొదటిది . నిర్మాణం సాగినకాలం. అది క్రితం సంవత్సరం జనవరి నుండి సెప్టెంబరు వరకు సాగింది ఈ కాలంలో జనవరినుండి జూన్ వరకు ఒక దశ. అది రహస్య కార్యకలాపాలదశ విప్లవకర సైన్యం చౌహెన్‌గ్‌టిని తొలగించినప్పటి నుండి అనగా జూలై నుండి సెప్టెంబరు వరకు మరోదశ ; బహిరంగ కార్యకలాపాల దశ. ఈ కాలంలో రైతు సంఘంలో మొత్తం 3-4 లక్షలమధ్య సభ్యులు వున్నారు.

వారు నాయకత్వం వహించి ముందుకు నడిపించగలిగిన ప్రజలు 10 లక్షలకు పైగా వున్నారు గ్రామీణ ప్రాంతాలలో యే విధమైన పోరాటము లేనందున రైతుసంఘం పైన విమర్శలేదు రైతుసంఘ సభ్యులు గైడులు, స్కౌటులు సామాను మోయు వారుగాను పనిచేసినందున ఉత్తర దండయాత్ర సైన్యం (Nothern expediton army)లోని ఉన్నతోద్యోగులు రైతు సంఘాన్ని గూర్చి ఒకటి రెండు మంచిమాటలే పలికారు

రెండోది : క్రితం సం॥రం అక్టోబరు నుండి ఈ సం॥రం జనవరి వరకు, ఇది విప్లవ కార్యాచరణ కాలం. ఈ కాలంలో రైతుసంఘ సభ్యత్వం ఒక్కసారి 20 లక్షలకు పెరిగింది అప్పుడు ఒక కోటి జనులు దాని నాయకత్వం క్రింద వున్నారు. రైతుసంఘంలో జేరినప్పుడు రైతులలో చాలామంది కుటుంబానికి ఒక్కరు చొప్పున పేరు నమోదు చేయించుకొన్నందున 20 లక్షల సభ్యులు అనగా ఒక కోటి జనాభా అని అర్థం. హూనాన్‌లోనున్న రైతులలో సగం మంది సంఘటితమయ్యారు. సియాంగ్‌టన్, సియాంగ్ సియాంగ్, లియాన్‌గ్, చాంగ్‌షా, లిలింగ్, నింగ్ సియాంగ్, సింగ్‌కియాంగు, సియాంగుయన్, హెంగుషాన్, హెంగుయాంగు, లైయాంగ్, చెన్, అన్‌వా వంటి జిల్లాలలో రైతులందరు రైతుసంఘంలో సంఘటిత మయి దాని నాయకత్వాన నడిచారు. రైతులు తమ విస్తృతమైన నిర్మాణం ద్వారా కార్యనిర్వహణకు ముందుకు సాగారు ఆ విధంగా వారు నాలుగు మాసాలలో మున్నెన్నడూ కనీవినీ ఎరుగని విప్లవాన్ని గ్రామీణ ప్రాంతాలలో తీసుకువచ్చారు.

## స్థానిక నిరంకుశులు, దుర్మార్గులు నశించాలి ! సర్వాధికారం రైతుసంఘానిదే !

రైతులు తమ దాడిని స్థానిక నిరంకుశులు, దుర్మార్గులు, అదుపు ఆజ్ఞలేని భూస్వాములపై సాగించారు ఆ దాడిలో బూజుపట్టిన పాత సిద్ధాంతాలకు, చెడ్డ ఆచారాలకు, లంచగొండి అధికారులకు వ్యతిరేకంగా దెబ్బతీశారు ఆ దాడి ఓ పెద్ద తుపానువలె వుంది దానికి లొంగినవారు నిలుస్తారు. దాని నెదిరించినవారు నాశనమయి పోతారు ఫలితంగా వేల సంవత్సరాలుగా భూస్వామ్యవర్గాలు అనుభవిస్తున్న ప్రత్యేక సదుపాయాలు చిన్నాభిన్నం అయ్యాయి. భూస్వాముల గౌరవ మర్యాదలు భూస్థాపితం చేయబడ్డాయి. భూస్వాముల అధికారం పోవటంతో రైతు సంఘమే సర్వాధికారం గలదయింది దాంతో 'సర్వాదికారం రైతు సంఘానిదే' సనే జనవాక్కు నిజమయింది. ఓ మగవాడికి ఆడదానికి మధ్యవచ్చే చిన్న చిన్న తగాదాలుకూడా రైతు సంఘం తీర్పవలసిందే రైతుసంఘ సభ్యులు లేని చోట యే సమస్య తీర్చబడటంలేదు. గ్రామీణ ప్రాంతాలలో అన్ని పనులను రైతు సంఘమే నిర్దేశిస్తోంది అదియేమిచెపితే అది సాగిపోతుంది. పురజనులు రైతుసంఘం పనిని పొగడవలసిందేగాని నిరసించరాదు. స్థానిక నిరంకుశుల, దుర్మార్గుల, అదుపు ఆజ్ఞలేని భూస్వాములమాట చెల్లుబాటు కాకుండా చేయబడింది. దానిని కాదని ఎదురుచెప్ప ఒక్కరూ సాహసించుటలేదు

రైతుసంఘ అధికారం, ఒత్తిడినుండి తప్పించుకోటానికి మొదటి తరగతి స్థానిక నిరంకుశులు, దుర్మార్గులు షాంగై పారిపోయారు. రెండో తరగతివాళ్ళు హాన్‌కవ్ పారిపోయారు మూడో తరగతి వాళ్ళు చాంగిషా పారిపోయారు. నాలుగో తరగతి వాళ్ళు దగ్గర పట్టణాలకు పారిపోయారు మిగిలిపోయిన అయిదో తరగతివాళ్ళు, అంతకన్నా చిన్నవాళ్ళు గ్రామీణ ప్రాంతాలలోనే వుండిపోయి రైతుసంఘానికి లొంగిపోయారు.

వాళ్ళల్లో ఒకడు "బాబూ! బాబు నేను పదిడాలర్లుయిస్తా, నన్ను రైతు సంఘంలో జేర్చుకోండి" అని బతిమిలాడుకుంటాడు.

"ఫ్చ! నీ డబ్బు ఎవరికికావాలి? పో,పోవోయి" అని రైతులంటారు.

ఇదివరకు రైతు సంఘానికి వ్యతిరేకంగానున్న అనేక మధ్య తరగతి చిన్నకారు భూస్వాములు, ధనిక రైతులు, మధ్య తరగతి రైతులు రైతు సంఘంలో చేరడానికి పడరానిపాట్లు పడుతున్నారు నేను అనేక ప్రాంతాలను సందర్శిస్తున్న సందర్భంలో అనేక మంది నా సహాయాన్ని కోరటం సంభవించింది 'రాష్ట్ర కమిటీ సభ్యుడు జామీనుగా వుండాలని ప్రార్థిస్తా' అని అంటూంటాడు.

మంచూ పరిపాలనలో స్థానిక అధికారులు జనాభా లెక్కలు తయారు చేయటంలో సాధారణ పుస్తకం, ప్రత్యేక పుస్తకం అని రెండు పుస్తకాలు పెట్టేవారు. మొదటి పుస్తకంలో మర్యాదస్తుల పేర్లు నమోదు చేసేవారు. రెండోదానిలో దొంగలు, దోపిడీగాండ్రు, సమాజంలో వుండతగనివాళ్ళ పేర్లు నమోదు చేసేవారు. ఇదివరకు రైతు సంఘానికి వ్యతిరేకంగా వున్నవాళ్ళని బెదిరించటానికి కొన్ని ప్రాంతాలలోని రైతులు "ప్రత్యేక రిజిస్టరులో వాళ్ళ పేర్లు రాయండిరా" అంటున్నారు

ప్రత్యేక రిజిష్టరులో పేరు రాస్తారేమోనని భయం కొద్దీ వాళ్ళు రైతు సంఘంలో జేరటానికి అనేకపాట్లు పడుతున్నారు. రైతుసంఘంలో జేరేవరకు ఏమవుతుందోనని ఆతురతతో ఎదురుచూస్తున్నారు సాధారణంగా అవన్నీ నిర్దాక్షిణ్యంగా తిప్పివేయబడుతున్నాయి. అందుచేత వాళ్ళు ఏమీ తోచని అయోమయస్థితిలో కాలం గడుపుతున్నారు రైతుసంఘంలో జేర్చుకోక పోవటంతో నిలువనీడలేని వాళ్ళయిపోయారు. నాలుగు మాసాలక్రితం చీదరింపుగా "రైతుల గ్యాంగు" అని పిలిచేవారు ఇప్పుడు రైతుల అధికారానికి సాష్టాంగ నమస్కారం చేస్తున్నారు. క్రితం అక్టోబరు నుండి ప్రపంచమే మారిపోయిందని అందరూ అంగీకరిస్తున్నదే.

## "మహాఘోరంగావుంది" ; "చాలా బాగా వుంది"

గ్రామీణ ప్రాంతంలోని రైతుల తిరుగుబాటు గొప్పవారి తియ్యటి కలల్ని మటుమాయం చేసింది. గ్రామీణ ప్రాంతాన్ని గూర్చిన వార్తలు పట్టణాలకు జేరేటప్పటికి అచ్చటి పెద్దమనుషులు పెద్దగొడవ చేయ్యటం మొదలెట్టారు. నేను మొదట చాంగ్‌షా రాగానే వివిధమైన రంగాలలోని ప్రజలతో కలిసి మాట్లాడా. బజా

రులో చెప్పుకునేదాన్ని విన్నా. మధ్యతరగతి ప్రజల నుండి కొమింటాంగు మితవాదుల వరకు అందరూ దీనిని 'మహాఘోరంగా' తయారయింది అన్నవాడే పట్టణనుంచొ తుపానులా అలుముకున్న యీ "మహాఘోరం"లో విప్లవ ప్రజానీకంకూడ కొట్టుకు పోయింది నీవుగనుక విప్లవాత్మక దృష్టిని అలవర్చుకొని, ఆ తరువాత గ్రామాన్ని దర్శించడానికి వెళ్ళినట్లయితే మున్నెన్నడెరగన్నా పరమానందభరితుడవవుతావు. అక్కడ నీకు వేలకువేల జానిసలు అనగా రైతులు తమ మృగప్రాయమైన శతృవులను అధికారం నుండి నెట్టివేస్తున్నారు వారు చేస్తున్నదంతా సరియైనది. వారు చేస్తున్నది చాలాబాగుంది. "చాలా బాగుంది" మిగతా విప్లవకారులందరి సిద్ధాంతం, ప్రతి విప్లవ కామ్రేడ్ గుర్తించాల్సిందేమంటే గ్రామీణ ప్రాంతంలో ప్రధాన మార్పులు వచ్చినప్పుడే జాతీయ విప్లవము విజయం గావించుతుంది. 1911 సం॥ విప్లవం యీ మార్పును తీసుకొనిరానందునే అది విఫలమైంది విప్లవం విజయం గాంచడానికి అవసరమయిన ముఖ్య మార్పు ఈనాడు వస్తోంది ప్రతి విప్లవ కామ్రేడ్ దానిని బలపర్చాలి అట్లా చేయకపోతే అతను విప్లవప్రతిఘాత పంథా తీసుకొంటున్నాడన్నమాట.

## "మితిమీరింది" అన్న ప్రశ్న గూర్చి

'రైతు సంఘం ఏర్పడిందే కాని ఇప్పుడు అది మితిమీరి చేసింది' అనే ఒక భాగపు ప్రజలన్నారు ఇది మధ్యే మార్గస్థుల అభిప్రాయం. కాని నిజమేమిటి? గ్రామీణ ప్రాంతాలలో కొన్ని సమయాలలో రైతులు 'విచక్షణారహితంగా వ్యవహరించిన' మాట నిజమే ఉన్నతాధికారంగల రైతుసంఘం భూస్వాముల మాట చెల్లుబాటు కాకుండా చేస్తున్నది వారి గౌరవాన్ని అంతా తుడిచిపెట్టింది. అది భూస్వాములను క్రింద పడవేసిన తరువాత కాళ్ళతో తొక్కడం వంటిది 'ప్రత్యేక రిజిష్టరులో పేరు ఎక్కిస్తాం' అని రైతులు బెదిరిస్తున్నారు స్థానిక నిరంకుశులపైన, దుర్మార్గులపైన వీరంతా గ్రామీణ ప్రాంతాలలోని పరిస్థితిని గూర్చి విన్నదాంతో నీరుకారిపోయారు వీరూ దానిని 'ఘోరం' కాదని తిరస్కరించలేకున్నారు

నిజమేమంటే, పైన చెప్పినట్టు విశాల కర్షక జనబాహుళ్యం తన చారిత్రక కర్తవ్యాన్ని నిర్వహించటానికి ఉవ్వెత్తున లేచింది మరియు ప్రజాస్వామిక శక్తులు గ్రామీణ భూస్వామ్య అధికారాన్ని కూలదోయటానికి లేచాయి. అనేక వేల సంవత్సరాలుగా సమాజంలోని పితృస్వామ్య, భూస్వామ్య తరగతికి చెందిన స్థానిక నిరంకుశులు, రౌడీలు, దుష్టభూస్వాములు సామ్రాజ్యవాదానికి, యుద్ధపిపాసకు, లంచగొండి అధికారవర్గానికి మూలమైన రాచరిక పాలనకు మూలస్తంభాలుగా నిలిచారు. ఈ భూస్వామ్య అధికారాన్ని కూలదోయటమే జాతీయ విప్లవ ఉద్దేశము డా॥ సన్ యట్ సేన్ నలభై సం॥రాలుగా జాతీయ విప్లవము కొరకు పనిచేసి ఏది సాధించా

అనుకొని విఫలమైనాదో, దానినే రైతులు కొద్దినెలలలో సాధించారు క్రితం నలభై సంవత్సరాలలోగాని లేక వేల సం॥రాలలోగాని జరగని అద్భుత సంఘటన యిది అది చాలా బాగుంది. అదేమీ 'ఘోరం' కాదు అది ఘోరంతప్ప మరింకేదైనను

'మహాఘోరం' అనే సిద్ధాంతం భూస్వాముల ప్రయోజనాలు కాపాడేదిగా వుంది రైతుల వుద్యమాభివృద్ధిని అణచేదిగా వుండి. పాత భూస్వామ్య విధానాన్ని నిలిపి నూతన ప్రజాస్వామ్య విధానం ఏర్పడకుండా అడ్డుకొనేదిగా వుంది. అది విప్లవ ప్రతిఘాత సిద్ధాంతము విప్లవ కామ్రేడ్ కూడా దానిని గుడ్డిగా అనుసరించకూడదు. శిక్షలు విధిస్తున్నారు చందాలు వేయమంటూ వాళ్ళ పల్లకీలను పగలగొట్టున్నారు. రైతుసంఘాన్ని వ్యతిరేకించే స్థానిక నిరంకుశుల, దుర్మార్గుల ఇళ్ళలోకి గుంపులు గుంపులు జొరబడి వాళ్ళ పందులను కోస్తున్నారు ధాన్యాన్ని తింటున్నారు. కొన్ని నిముషాలు అయ్యగార్ల, అమ్మగార్ల పక్కలపై దొర్లుతున్నారు. ఏ కాస్త వందు దొరికినా వాళ్ళను అరెస్టు చేస్తున్నారు "ఓ దుర్మార్గులారా! మేము ఎవరమో తెలుస్తుందా?" అంటూ అరెస్టు చేసినవాళ్ళకు కాగితపు టోపీలు పెట్టి వూరూర తిప్పుతున్నారు ఏమి తలిస్తే అది చేస్తూ ప్రతిదాన్ని తిరగ మరగ చేస్తున్నారు గ్రామీణ ప్రాంతంలో ఒక విధమైన భీతావహాన్ని కల్పించారు దానినే కొంతమంది 'మితిమీరి చేయటం' అంటారు 'ఒక తప్పును సరిచేయడానికి అవసరాన్ని మించి చేయటం' అని అంటారు లేక 'నిజంగా దౌర్జన్యం జరపటం' అంటారు

పైకి పీరు చెప్పేది న్యాయంగా కనపడినా లోతుకుపోయి తరచి చూచినప్పుడు అదంతా తప్పు.

మొదటి విషయమేమంటే పైన చెప్పినవన్నీకూడా స్థానిక నిరంకుశుల, దుర్మార్గుల, అదుపు ఆజ్ఞలేని భూస్వాముల పనుల ఫలితంగా జరిగినవే. వీళ్ళు తరతరాలుగా అధికారాన్ని చేతబట్టి రైతులను హింసించడమేగాక పాదాలక్రింద అణచి పెట్టారు. అందుచేతనే రైతులు అంత పెద్ద తిరుగుబాటు చేశారు స్థానిక నిరంకుశులు, దుర్మార్గులు, అదుపు ఆజ్ఞలేని భూస్వాములు ఎంత ఎక్కువ దుర్మార్గపు పనులుచేశారో ఆ ప్రాంతంలోనే పెద్దఎత్తున తిరుగుబాటు, విపరీత కలహాలు వస్తవి రైతులకు విచక్షణాజ్ఞానము బాగావుంది ఎవరు చెడ్డవారో, ఎవరు కారో; ఎవరు కఠినులో, ఎవరు కాదో, ఎవరిని కఠినంగా శిక్షించాలో, ఎవరిని కొద్దిలో వదలాలో వీటన్నిటి గురించి రైతులు సరియైన లెక్కవేసి వుంచుతారు చేసిన నేరానికి, వేసిన శిక్షకు ఎప్పుడోతప్ప సాధారణంగా సరిపోతుంది.

రెండో విషయమేమంటే విప్లవం అనేది ప్రజలను విందు భోజనానికి ఆహ్వానించినట్టుగానో, వ్యాసం రాసినట్టుగానో, బొమ్మలు గీసినట్టుగానో, రంగు దారాలతో అల్లిక అల్లినట్టుగానో వుండదు. అదేమి అంత నాగరికంగానూ, వినయంగానూ, అణకువగానూ, గాంభీర్యంగానూ వుండదు. విప్లవం అనేది ఒక తిరుగుబాటు.

ఒక వర్గం మరో వర్గాన్ని పడగొట్టే ఒక హింసాత్మక చర్య రైతులు తమ శక్తినంతా వుపయోగించకపోయినట్లయితే వేల సంవత్సరాలుగా పాతుకుపోయిన భూస్వామ్య వర్గాల అధికారాన్ని వారు పడగొట్టలేరు. గ్రామీణ ప్రాంతాలలో గొప్ప విప్లవ వెల్లువరావాలి ఆ విప్లవకెరటమే పందల, వేల ప్రజలను పురికొల్పి మహా ద్భుత శక్తికాగలదు. "మితిమీరి చేసినట్లు" పైన చెప్పబడ్డవన్నీ కూడా గ్రామీణ ప్రాంతంలో గొప్ప విప్లవాత్మక వుద్వేగంతో రూపొందిన కర్షకశక్తితో జరిగినవే అటువంటివి రైతువుద్యమ రెండవ కాలంలో తప్పక జరగవలసినవే (విప్లవాత్మక కార్యాచరణ కాలం) ఈ కాలంలో రైతులు పూర్తి అధికారం స్థాపించబడవలసి వుంది రైతుసంఘానికి వ్యతిరేకంగా నిలబడే నీచపు వ్యాఖ్యలు ఆపవలసివుంది పెద్ద మనుషుల అధికారాన్ని పడగొట్టడం, వాళ్ళను కిందపడేసి కాళ్ళతో తొక్కటం చేయవలసి వుంది నిజానికి రెండవ కాలంలో "మితిమీరి చేసినవని"గా చెప్పబడ్డ పనులన్నిటికి విప్లవాత్మక ప్రాముఖ్యతవుంది. మొరటుగాచెప్పాలంటే ప్రతి గ్రామీణ ప్రాంతంలోను కొద్ది కాలంపాటు భీతావహం కల్పించవలసిందే లేకపోతే విప్లవ ప్రతిఘాతకుల కార్యకలాపాలను అణచటంగాని వారి అధికారాన్ని పడగొట్టడంగాని సాధ్యం గాదు. ఒక తప్పును సరిచేయటానికి హద్దులుమించి పోవలసిందే. తప్పును సరిచేయటం హద్దులను మించకుండా సాధ్యం కాదు.

రైతులు "మితిమీరి చేశారు" అనే తరగతికి చెందినవారి అభిప్రాయం "మహా ఘోరం" అన్న తరగతివారి అభిప్రాయానికి పైకి భిన్నంగా వున్నట్లు కనబడ్డా నిజానికి అవి రెండూ ఒకటే. ఇదికూడా పై తరగతులవారి ప్రయోజనాలను కాపాడే భూస్వాముల సిద్ధాంతమే ఈ సిద్ధాంతము రైతు ఉద్యమ అభివృద్ధిని అడ్డుకుంటుంది. కాబట్టి మనం దీనిని దృఢంగా వ్యతిరేకించాలి.

## 'అలగాజనం యొక్క వుద్యమం' అనేదాన్ని గూర్చి

"రైతు వుద్యమం అలగాజనం వుద్యమమని, సోమరిపోతుల వుద్యమ మని" కొమింటాంగ్ మితవాదులు అంటారు. చాంగ్‌షాలో ఎవరినోట చూచినా ఇదే మాట అయింది. గ్రామీణ ప్రాంతానికి వెళ్ళితే "రైతు సంఘాన్ని ఏర్పర్చటం సరైందే, కాని ఆ సంఘాన్ని నడిపేవారు అసమర్థులు మరొకరిని పెట్టితే మంచిది" అని అక్కడ పెద్ద మనుషులు అంటారు. ఈ అభిప్రాయమూ, కొమింటాంగ్ మిత వాదులు చెప్పేదీ ఒక్కటే. వీరిద్దరూ రైతు ఉద్యమం కొనసాగ వలసిందేనని ఒప్పుకుంటారు.

(రైతు ఉద్యమం ఎలాగూ వచ్చింది కాబట్టి అది కూడదనిచెప్పే దమ్ములు లేవు) కాని ఇద్దరూ ఉద్యమాన్ని నడిపేవారు అసమర్థులని తలుస్తారు. ప్రత్యేకంగా క్రిందిస్థాయిలో నిర్వహిస్తున్నవారిని అసహ్యించుకుంటారు. వారికి "అలగాజనం" అని ముద్రవేస్తారు క్లుప్తంగా చెప్పాలంటే పెద్ద మనుషులతో అసహ్యించుకొనబడిన,

బంధీ చేయబడిన, సమాజంలో స్థానంలేని మానవులుగా చూడబడిన వాళ్ళంతా అందరికీ ఆశ్చర్యాన్ని గొలిపే విధంగా తలఎత్తుకు తిరుగుతున్నారు తలఎత్తుకు తిరగటమే కాదు అధికారాన్నే స్వాగతం చేసుకున్నారు వారు గ్రామీణ రైతుసంఘాలను నడిపి వానిని (క్రింది స్థాయిలోని రైతుసంఘాలను) శక్తివంతమైన ఆయుధంగా మార్చారు. వారి మోటు, పల్లెటి హస్తాలను పెద్దమనుషులపై వుంచుతున్నారు. దుర్మార్గులను తాళ్ళతో కట్టివేస్తున్నారు పొడుగాటి కాగితపు టోపీలను వాళ్ళపై పెడుతున్నారు వాళ్ళను గ్రామాలమధ్య విన్యాసాలు చేయిస్తున్నారు (దీనినే సియాంగ్‌టన్, సియాంగ్ సియాంగ్‌లలో "గ్రామాల్లో విన్యాసం గావించటం" అంటారు) ప్రతిరోజు తనను నిందిస్తూ పలికే మొరటు పలుకులను ఆ పెద్దమనుషులు వినాల్సివస్తోంది. ప్రతివిషయంలోను వారు ఏది ఎట్లా చేయవలసింది ఆజ్ఞలు జారీ చేస్తున్నారు ఇదివరకంతా అందరికంటే తక్కువలో వున్నవారు ఇప్పుడు వారందరిపైన వున్నారు దీనినే "తలక్రిందు లైనదని" అంటున్నారు

## విప్లవ నాయకుడు

ఒకదానిని సాధించటానికి రెండు మార్గాలున్నప్పుడు లేక రెండు రకాల మనుష్యులున్నప్పుడు రెండు భిన్న అభిప్రాయాలు కూడా వుంటాయి "మహాఘోరంగా వుంది" "చాల బాగుంది" మరియు "అలగాజనం" "విప్లవ నాయకుడు" అనేవి సరియైన ఉదాహరణలు

అనేక సంవత్సరాలుగా సాధించలేని విప్లవ కర్తవ్యాన్ని కర్షకులు సాధించటాన్ని, జాతీయ విప్లవానికి అదిజేసిన తోడ్పాటును మనం చూచాం ఆగ్రామ్య విప్లవ కర్తవ్యాన్ని నెరవేర్చటంలోను, జాతీయ విప్లవానికి తోడ్పడం లోను రైతు లందరూ పాల్గొన్నారా? లేదు రైతులలో మూడుభాగాలున్నాయి - ధనిక రైతులు, మధ్యతరగతి రైతులు, బీద రైతులు మూడు తరగతులలోనివారి పరిస్థితి వేరువేరు. అందుచే విప్లవంయొక్క వారి రియాక్షన్‌లు వేరు వేరు. మొదటి కాలంలో కియాంగ్‌సిలో ఉత్తర దండయాత్ర సైన్యం (నార్తరన్ ఎక్సపెడిషన్ ఆర్మీ) పూరిగా ఓడింపబడిందని, చాంగ్-కై-షేక్ కాలికి దెబ్బ తగిలితే క్వాంగ్‌టుంగ్ పారిపోయాడని, యూచునువు వైపు తిరిగి స్వాధీనం చేసుకొన్నాడని ధనికరైతులకు వార్తలందాయి దాంతో రైతుసంఘం యింకేమాత్రం నిలవదని ఇదివరకెన్నడూ వినని మూడు ప్రజాసూత్రాలు విజయం గావించవని అనుకున్నారు రైతుసంఘ సభ్యత్వ పుస్తకం తెచ్చిన రైతుసంఘం అధికారులు ధనికరైతు యింటికివచ్చి "దయవుంచి రైతుసంఘంలో చేరండి" అంటే ధనిక రైతులు ఏమని సమాధానం చెప్పేవారు? 'రైతు సంఘమా? అనేక సంవత్సరాలుగా ఇక్కడ బ్రతికాం సేద్యం చేసాం. రైతుసంఘమనేది ఎరగమే అయినా నాకు బాగానే జరిగిపోతుంది మీరు అది వదులుకోవటం మంచిది" అని ఓ మోస్తరు ధనికరైతు అనేవాడు "రైతుసంఘ మేమిటి తలలు నరకటానికా సంఘం ప్రజలనేమీ కష్టాలలో దించవకండి" అని ధనికరైతులలో తీవ్రవాది సమాధాన చెప్పేవాడు

ఆశ్చర్యాన్ని గొల్పేవిధంగా రైతుసంఘం చాలా నెలలుగా పనిచేస్తోంది. అది పెద్ద మనుషులను వ్యతిరేకించే శత్రువును కూడా సంపాదించింది పరిసరాలలోని పెద్దమనుషులు తమ నల్లమందు పీల్చే గొట్టాలను యివ్వ నిరాకరించినప్పుడు వారిని బంధించి గ్రామాలలో విన్యాసం చేయించింది కొన్ని పట్టణాలలో పెద్దమనుషులలో ప్రముఖులను పియాంగుటన్‌లో యెన్‌యుంగు, పియువింగుపియాంగులో యాంగుచిట్సె వంటి వారికి మరణశిక్ష విధించింది అక్టోబరు విప్లవ వార్షికోత్సవాల సందర్భంగా ఏర్పాటుచేసిన బహిరంగసభవద్ద, బ్రిటిష్ వ్యతిరేక ఊరేగింపు, ఉత్తర దండయాత్ర సైన్య విజయోత్సవాల సందర్భంగాను ప్రతి పట్టణంలోను పదివేలమంది రైతులు జెండాలతోను, కర్రలతోను, పలుగులతోను పెద్దఅలలవలె ఊరేగింపులో పాల్గొన్నారు. ఇదంతా జరిగిన తరువాత ధనిక రైతులు కలవరపడ్డారు ఉత్తరదండయాత్ర సైన్య విజయోత్సవాల సందర్భంగా కియోకియాంగు పట్టుకోబడిందని, చాంగ్‌సైషేక్‌కు కాలిలో దెబ్బతగలలేదని, వుపైపు చివరకు ఓడింపబడ్డాడని వాళ్ళు తెలుసుకొన్నారు. దీన్నిమించి –

"మూడు ప్రజాసూత్రాలు చిరస్థాయి అగుగాక!"
"రైతుసంఘం చిరస్థాయి అగుగాక!"
"రైతులు చిరస్థాయి అగుగాక!"

అని ఆకుపచ్చ అరుణవర్ణ అధికారపత్రాలపై స్పష్టంగా వ్రాయబడ్డాయి రైతులు చిరస్థాయి అగుగాక! వీరినే నాయక ప్రభువులుగా ఎంచుకోవలసింది అని ధనిక రైతులు కలవరపడ్డారు.

అందుచేత రైతుసంఘం గొప్పవానిగా పోజు పెట్టింది. ధనిక రైతులతో రైతుసంఘ సభ్యులు నీ పేరును ప్రత్యేక రిజిష్టరులో ఎక్కిస్తాం అని చెప్పేవారు లేకపోతే ఇంకో మాసంలో సభ్యత్వ రుసుం పది డాలర్లు అవుతుంది అనేవారు ఈ పరిస్థితులలో ధనికరైతులలో కొంతమంది 50 సెంటులు, మరికొంతమంది ఒక డాలరు చెల్లించి (అసలు సాధారణ రుసుం వంద క్యాష్) ఎంతో నీరసంగా రైతు సంఘంలో చేరారు మరి కొందరిని వారిని గూర్చి ఒక మంచిమాట చెప్పబడిన తరువాత చేర్చుకున్నారు ఇప్పటికీ రైతు సంఘంలో చేరని తలబిరుసుగాళ్ళు వున్నారు. ధనిక రైతులు రైతు సంఘంలో చేరినప్పుడు తమ కుటుంబంలోని అరవై, డెభై ఏళ్ళ ముదుసలులను చేరుస్తారు 'వయసువాళ్ళను పనికి తీసుకుంటారనే' భయం కొద్దీ ఇలా చేసేవాళ్ళు రైతు సంఘంలో చేరిన తరువాత దాని కొరకు వారు ఎప్పుడు ఉత్సాహంగా పనిచేయరు ఎల్లప్పుడు మందమతిగానే వుంటారు.

మధ్య తరగతి రైతుల మాటేమిటి? వాళ్ళ ప్రవర్తన అటుయిటుగావుంది. విప్లవం తమకేమి మంచి చేకూర్చదని అనుకుంటారు వారి కుండలో బియ్యం వున్నాయి రాత్రిపూట పోలీసులు వచ్చి తమ తలుపు తట్టారనే భయమేమీలేదు

మీద తాను నిలబడగలదా?", "మూడు ప్రజా సూత్రాలు విజయం గొంచగలవా?" అని ఆలోచిస్తారు చివరకు వారు "భయపడకు" అనే నిర్ణయానికి వస్తారు. ఇవన్నీ దేవు నిపై ఆధారపడి వుంటాయని అనుకుంటారు రైతు సంఘం నడపటమా ? దేవుడు కావాలనుకుంటున్నాడో లేదో ఎవరికి తెలుసు ప్రధమంలో రైతు సంఘ సభ్యులు వాళ్ళు కూడ "ఇదివరకెప్పుడన్నా యిటువంటిది వున్నదా?", "రైతుసంఘం తన కాళ్ళ రిజిష్టరులు పట్టుకొని మధ్యతరగతి రైతు యింటికివెళ్ళి రైతు సంఘంలో చేరండి అని అడిగితే తొందరేముంది అని మధ్యతరగతి రైతులు చెప్పేవారు అధికారాన్ని సంపా దించిన రెండవ కాలానికిగాని మధ్యతరగతి రైతులు రైతు సంఘంలో జేరలేదు. రైతుసంఘంలో ధనిక రైతులకంటే వీరు బాగా ప్రవర్తిస్తున్నారు కాని ఉత్సాహా న్నేమీ ప్రదర్శించటంలేదు ఇంకా కొంత వేచిచూడాలని అనుకుంటున్నారు.మధ్య తర గతి రైతులు సంఘంలో చేరటానికి వారికి యింకా ఎక్కువగా వివరించవలసివుంది.

గ్రామీణ ప్రాంతంలో భీకర పోరాటాన్ని నడిపిన ప్రధానశక్తి పేదరైతాం గము రహస్యకార్యకలాపాల కాలంలోను, బహిరంగ కార్యకలాపాల కాలంలోను వారు చివరికంటా తీవ్రంగా పోరాడారు వారు స్థానిక మోతుబరుల, దుర్మార్గుల, పచ్చి శత్రువుల గట్టి స్థానాలను వెరపు లేకుండా దెబ్బతీశారు ధనిక రైతులతో మేము ఎప్పుడో రైతు సంఘంలో జేరాము. మీకింకా వెరపెందుకు అని సంఘ సభ్యులు చెప్పినప్పుడు- మీకు నెత్తిమీద ఓ పెంకుముక్కలేదు, పాదాలక్రింద సూది మొనంత భూమిలేదు, మీరు రైతు సంఘంలో జేరకుండా చేసేదేమిటి అని ఎగతాళిగా ధనిక రైతులు సమాధానంగా చెప్పేవారు నిజానికి బీదరైతులకు తమది పోతుందని భయ మేమీ లేదు వారిలో చాలమందికి నిజంగానే నెత్తిమీద పెంకుగాని, పాదాల క్రింద సూదిమొనంత భూమిగానిలేదు వారు రైతు సంఘంలో జేరకుండా చేసేదేమిటి ?

చాంగ్షా పట్టణ సర్వే ననుసరించి గ్రామీణ ప్రాంత జనాభాలో 70 శాతం బీద రైతులు మధ్య తరగతి రైతులు 20 శాతం, ధనిక రైతులు, భూస్వాములు మిగతా 10 శాతమును 70 శాతంగానున్న బీద రైతులను పూర్తిగా బీదలు, కొద్దిపాటి బీదలుగాను రెండు వర్గాలుగా విభజించవచ్చును భూమిగాని డబ్బుగాని లేక, మరియు ఏ విధమైన ఆధారం లేక సైనికులుగానో, కూలీలుగానో, అడుక్కుతింటూ బ్రతికే వారుగానో వున్న పూర్తి బీదవారు 20 శాతం వుంటారు. కొద్ది భూమో, లేక కొద్ది డబ్బోవుంది తమకొచ్చేదానికంటే తాము ఖర్చుపెట్టేది ఎక్కువగా వుంటూ సంవత్సరం పొడవునా కష్టంతోను, అదుర్దాతోను కాలం గడిపే చేతి వృత్తులవారు, కౌలుదార్లు, అర్ధ కౌలుదార్లు, కొద్దిపాటి బీదరైతులు జనాభాలో 50 శాతం వుంటారు.

భూస్వామిక శక్తులను పడత్రోసిన రైతు సంఘానికి వెన్నెముకగా నున్న వారు, చాలా కాలంగా పూర్తిచేయబడకుండా నిలిచిపోయిన విప్లవాత్మక కార్యాన్ని

ముందుండి పూర్తి చేసిన వీరులు 70 శాతంగా వున్న బీద రైతులే ఈ బీదరైతులు లేకుండా గ్రామీణ ప్రాంతంలో విప్లవముయొక్క ఈ దశను తీసుకురావడంగాని, స్థానిక మోతుబరులను,దుర్మార్గులను పడద్రోయడంగాని లేక ప్రజాస్వామిక విప్లవాన్ని పూర్తిచేయడంగాని సాధ్యమయ్యేదికాదు బీద రైతులు అత్యంత విప్లవాత్మకులు అగుటచేత రైతుసంఘాల్లో నాయకత్వ స్థానాన్ని పొందారు రెండు దశలలోనుకూడా రైతుసంఘాల క్రింది స్థాయిలలో ప్రెసిడెంటు, కమిటీ సభ్యులవంటి స్థానములన్నిటిని బీదరైతులు ఆక్రమించుకున్నారు (హాంగ్‌షాన్ పట్టణ పాలకసంఘ సభ్యులలో 50 శాతం పూర్తిగా బీదరైతులు కొంత పేద రైతులు 40 శాతం బీదవారిలో చదువు కున్నవారు 10 శాతం) ఈ బీద రైతుల నాయకత్వం తప్పకుండా అవసరం బీదరైతులు లేకుండా విప్లవమే సాధ్యంకాదు వారిని ఎదుర్కోవడమంటే విప్లవాన్ని ఎదుర్కోవడము వారి సాధారణ విప్లవపంథా ఎప్పుడు తప్పుకాలేదు వారు స్థానిక భూస్వాముల, దుండగుల పరువు తీశారు వారు పెద్ద, చిన్న స్థానిక భూస్వాములను చితకబాదారు వాళ్ళను కాళ్ళ క్రింద వేసి తొక్కారు. విప్లవాత్మక కార్యాచరణ కాలంలో 'మితిమీరి' చేయబడినట్లు చెప్పబడే పనులన్నీ కూడ విప్లవావసరాలే. హునాన్‌లోని కొన్ని పట్టణ ప్రభుత్వాలు, పట్టణ పార్టీ కేంద్ర కార్యాలయం మరియు పట్టణ రైతు సంఘాలు అనేక తప్పులు చేశాయి కొన్ని భూస్వాముల కోరికపై రైతు సంఘాల్లోని క్రింది సభ్యులను అరెస్టు చేయడానికి సైనికులను పంపినవి హెంగ్‌షాన్, సియాంగ్ సియాంగ్‌లలో పౌర సంఘాధ్యక్షులు, కమిటీ సభ్యులు జైలులో బంధింపబడ్డారు ఇది చాలా తీవ్రమైన తప్పు ఇది విప్లవ ప్రతిఘాతకుల అహంకారాన్ని ప్రోత్సహించుతుంది ఇది తప్పోకాదో తెల్సుకోవటానికి ప్రెసిడెంటులు, కమిటీ సభ్యులు అరెస్టు అయిన తర్వాత ఎంతగా స్థానిక భూస్వాములు ఉప్పొంగిపో తున్నారో, ప్రతిఘాత భావాలు ఏ విధంగా అభివృద్ధి అవుతున్నాయో చూస్తేచాలు 'అలగా జనపు ఉద్యమం', 'సోమరి రైతుల ఉద్యమం' అనే విప్లవప్రతిఘాత నిందా రోపణలను మనము వ్యతిరేకించాలి పేదరైతులపై స్థానిక భూస్వాములు,గూండాలు చేసే దాడులకు సహాయపడే తప్పును చేయకుండా జాగ్రత్త తీసుకోవాలి

నిజానికి కొంతమంది పేదరైతు నాయకులు ఇదివరలో కొన్ని చిన్న తప్పులు చేసినప్పటికీ ఈపాటికి వారు తమను తాము సరిచేసుకున్నారు వారే జూదపు ఆటలను నిరోధిస్తున్నారు దొంగతనాలను రూపుమాపుతున్నారు రైతు సంఘాలు బలంగా వున్నచోట జూదం దొంగతనం పూర్తిగా రూపుమాసిపోయినాయి కొన్ని చోట్ల ఒకరు రోడ్డుమీద పారేసుకున్న వస్తువును యింకొకరు జేబులో పెట్టు కోవటమేలేదు రాత్రిపూట తలుపులకు గడియవేయటంలేదు హెంగుషాన్ జరిపిన సర్వేనుబట్టి 85 శాతం పేదరైతులు సంస్కరింపబడి ఉత్సాహంగా పనిచేయ గలవారుగా తయారయ్యారు మిగతా 15 శాతం మాత్రమే యింకా కొన్ని చెడ్డ

అలవాటును కలిగివున్నారు. వారిని 'ఉండకూడని కొద్దిమంది'గా మాత్రమే పరిగణించాలి స్థానిక భూస్వాములు, దుర్మార్గులు అన్నట్టు మనంకూడ విచక్షణ లేకుండా ప్రతివారిని 'అలగాజనం' అని అనగూడదు 'ఉండకూడని యీ కొద్దిమంది' సమస్యను పరిష్కరించుటలో క్రమశిక్షణను బలవత్తరం చేయవలెననెడి సంఘనినాదం ఆధారంగా ప్రజలలో ప్రచారం చేయటం, ఉండకూడని వారికి మంచి బుద్ధులు నేర్పటం, ఆ విధంగా సంఘ క్రమశిక్షణను బలవత్తరం చేయటం చేయాలి అంతేగాని అనవసరంగా అరెస్టులు చేయడానికి సైనికులను పంపరాదు. అలాగాక వేరేవిధంగా చేశామా పేదరైతుల గౌరవాన్ని తగ్గించినవారము, భూస్వాముల, దుర్మార్గుల అహంకారాన్ని పెంచినవారము అవుతాము. ఈ విషయంలో మనం వెంటనే ప్రత్యేక శ్రద్ధ చూపాలి.

## పదునాలుగు మంచిపనులు

రైతు సంఘం అనేక చెడ్డపనులు చేసినందుకు ప్రజలు వారిని విమర్శించుతారు స్థానిక భూస్వాముల, దుర్మార్గులపైన రైతుల దాడులు పూర్తిగా విప్లవ కార్యములని, విమర్శించతగవని చెప్పారు. కాని రైతులు అనేక పనులు చేశారు ప్రజల విమర్శలకు సమాధానం చెప్పటంకోసం వారు చేసిన పనులన్నిటినీ పరిశీలించి వారేమి చేసినది తెలుసుకొందాము. క్రితం మాసాలలో వారు చేసిన పనులన్నిటిని వేరుచేసి సమీక్షించి రైతుసంఘ నాయకత్వాన ఈ క్రింది పదునాల్గు మంచిపనులు చేశారని కనుగొన్నాను

## రైతుసంఘాల్లో రైతులను సంఘటితం చేయడం

ఇదే రైతులుచేసిన మొట్టమొదటి మంచిపని సియాంగ్‌టాన్, సియాంగ్ సియాంగ్, హెన్‌గ్‌షాన్ వంటి పట్టణాలలో రైతులంతా సంఘటితమయ్యారు ఉద్యమంలో పాల్గొననివారు ఒక్కరు కూడా ఏమూలా లేరు ఇది మొదటి తరగతిది. మియాంగు, వాంజున్‌గు వంటి పట్టణాలలో అధిక సంఖ్యాక రైతులు సంఘటితమయ్యారు మిగతా అల్పసంఖ్యాక రైతులు సంఘటితం కాకుండా వున్నారు ఇది రెండవ తరగతిది చెంగుపూ, లిలింగువంటి పట్టణాలలో అల్పసంఖ్యాకులు సంఘటితమయ్యారు అధిక సంఖ్యాకులు సంఘటితం కాకుండావున్నారు ఇది మూడవ తరగతిది యువాన్‌జుమింగు ప్రాబల్యం క్రిందనున్న పశ్చిమ హునాన్‌లోని చాలాపట్టణాలలోని ప్రజలకు రైతుసంఘ ప్రచారం అందనందువలన రైతులందరూ సంఘటితం కాకుండా వున్నారు. ఇదినాల్గవతరగతి సాధారణంగా చాంగ్షా కేంద్రంగాగల మధ్య హునాన్‌లోని పట్టణాలు అత్యంత పురోగామిగానున్నవి దక్షిణ హునాన్‌లోనివి ఇప్పుడిప్పుడే సంఘటితమవుతున్నాయి.

గత నవంబరులో జరిపిన రాష్ట్ర రైతుసంఘ లెక్కల సర్వే ననుసరించి

రాష్ట్రములోని 75 పట్టణాలకు 37 రైతుసంఘాలు ఏర్పడ్డాయి. వానిలో సభ్యులసంఖ్య 13,67 727 సెప్టెంబరు చివరినాటికి సంఘ సభ్యత్వ సంఖ్య 3 లేక 4 లక్షలు మిగతా 10 లక్షలమంది రైతుసంఘం అధికారంలోనున్న అక్టోబరు, నవంబరు మాసాలలో జేరినవారే. ఆ తరువాత మరో రెండు నెలలు డిసెంబరు, జనవరి గడిచినవి రైతు ఉద్యమము అదేవిధంగా అభివృద్ధి చెందుతూంది జనవరి నెల చివరికి రైతు సంఘ సభ్యత్వ సంఖ్య 20 లక్షలకు చేరివుంటుంది సరాసరిని 5గురు గల ప్రతి కుటుంబంలో సంఘంలో ఒకరి పేరునే నమోదు చేసినందున రైతు సంఘాన్ని అనుసరించువారు 1 కోటిమంది వుంటారు ఇంత మహావేగంతో సంఘమభివృద్ధి చెందినందువలననే స్థానిక భూస్వాములు, దుర్మార్గులు, లంచగొండి అధికారులు వేరుబడిపోవటానికి, నేటి ప్రపంచం పూర్వం కన్నా భిన్నమైనదని సాధారణ ప్రజానీకం ఆశ్చర్యపడటానికి కారణమైంది రైతుసంఘ నాయకత్వాన రైతులు సాధించిన మొట్టమొదటి ఘన కార్యం ఇదే

## భూస్వాములకు వ్యతిరేకంగా రాజకీయ దెబ్బలుకొట్టుట

రైతులు సంఘటితమైన తరువాత వారుచేసే మొదటిపని భూస్వామ్యవర్గ, ప్రత్యేకంగా స్థానిక భూస్వాముల, దుర్మార్గుల రాజకీయ గౌరవాన్ని, అధికారాన్ని నాశనం చేయడం అనగా గ్రామీణ ప్రాంతములో వారి సాంఘిక స్థాయికి సంబంధించినంతవరకు భూస్వాముల అధికారాన్ని పడద్రోయటం దాని స్థానంలో రైతుల అధికారాన్ని అభివృద్ధిచేయడం ఇది చాలా తీవ్రమైన ముఖ్యమైన పోరాటం రెండవ దశలో అనగా విప్లవ కార్యాచరణ కాలంలో ఇదిప్రధానమైన (సెంట్రల్) పోరాటం. యీ పోరాటం విజయం చెందకుండా కౌలు, వడ్డీరేటు తగ్గింపు, భూమి మొదలగు ఉత్పత్తి సాధనాలను సంపాదించటం వంటి ఆర్థిక పోరాటాలలో మనం విజయం సాధించలేము హూనాన్‌లోని సియాంగ్ సియాంగు, హెన్‌గుషాన్, సియాంగుటన్ వంటి అనేక జిల్లాల్లో భూస్వాముల అధికారాన్ని త్రోసివేసి రైతులే అధికారాన్నంతా చలాయిస్తున్నందున అక్కడ యిదేమి సమస్యకాదు లిలింగు వంటి జిల్లాలలోని కొన్ని ప్రాంతాలలో (లిలింగు పశ్చిమ దక్షిణ భాగమువంటి వాటిలో) రాజకీయ పోరాటం తీక్షణంగా లేనందున పైకి భూస్వాములు రైతులకంటే బలహీనులుగా వున్నట్లు కనబడినా లోలోన రైతులను మోసపుచ్చుతున్నారు. అటువంటి ప్రాంతాలలో రైతులు రాజకీయవిజయాన్ని పొందారని చెప్పడానికి వీలులేదు. ఆ ప్రదేశాలలో భూస్వాముల అధికారం పూర్తిగా పోయేంతవరకూ తీవ్రమైన రాజకీయ పోరాటాన్ని నడపాలి.

## రైతులు భూస్వాములపై క్రింది మార్గాలలో రాజకీయ దెబ్బలు కొట్టుతున్నారు. జమాఖర్చులు ఆడిట్ చేయటం

స్థానిక భూస్వాములు, దుర్మార్గులు తమ అధీనమందున్న ప్రజా నిధులను తమవిగా వాడుకోవడం, లెక్కలు సరిగా చూపకపోవడం చేస్తారు ప్రజా నిధుల లెక్కలు ఆడిట్ చేయటంతో అనేకమంది స్థానిక భూస్వాములను, పెత్తందారులను రైతులు తొలగించారు అనేక ప్రాంతాలలో స్థానిక భూస్వాముల, పెత్తందార్లతో లెక్కలు తేల్చుకోవడానికి ఆడిట్ కమిటీలు ఏర్పరచబడినవి ఆడిట్ కమిటీలు అధికారులంటేనే స్థానిక భూస్వాములకు, పెత్తందారి దుర్మార్గులకు వణుకుగావుంది రైతు ఉద్యమం ఎక్కడ ఆవిర్భవించిందో అక్కడల్లా ఇటువంటి ఆడిట్ కార్యక్రమాలు విస్తృతంగా జరపబడినాయి వీని ప్రాముఖ్యత స్థానిక భూస్వాముల, పెత్తందారీ దుర్మార్గులనుండి డబ్బు రాబట్టడంలోనే గాక వారి నేరాలను ప్రజలందరిముందు బైట పెట్టడం జరిగింది ఆవిధంగా వారిని రాజకీయ, సాంఘిక స్థానాలనుండి త్రోసివేయడం జరుగుతోంది

### జరిమానా విధించటం

ఆడిట్ ద్వారా బయల్పడిన ప్రజానిధుల అపహరణకు, యిదివరకు రైతులను బాధపెట్టినందుకు, ఇప్పుడు రైతుసంఘమును కూలద్రోయ ప్రయత్నిస్తున్నందుకు, జూదపు ఆటలపైనున్న నిరోధపు ఉత్తర్వును అతిక్రమిస్తున్నందుకు, నల్లమందు వాడకం, అటువంటి నేరారోపణపై యీ స్థానిక మోతుబరులపై ఇంత జరిమానా, ఆ స్థానిక దుర్మార్గుల ప్రతినిధిపై అంత జరిమానా విధిస్తున్నారు ఈ జరిమానాలు 10 డాలర్లు మొదలుకొని వేల డాలర్ల వరకు వుంటున్నాయి రైతులచే జరిమానా విధించబడ్డవాడు ఇక ముఖం చూపించే పనిలేదు

### చందాలు పోగుచేయటం

బీదల సహాయార్థం సహకార సంఘాలు, గ్రామీణ పరపతి సంఘాలు, ఏర్పరచటానికి, మరికొన్నిటికి ధనవంతుల, పఱుప్రాయులైన భూస్వాముల వద్దనుండి చందాలుగా ప్రోగుచేస్తున్నారు ఈ చందాలు కూడా ఒకవిధమైన శిక్షే అయితే అవి జరిమానాకంటె కొంచెం తక్కువరకం వీరిలో అనేకులు తగాదానుండి తప్పించుకోవడానికి తమంత తామే రైతుసంఘానికి చందాలు చెల్లించారు

### ఆక్షేపణ తెలియజేయటం

ఎవరైనా ఒకరే గనుక రైతుసంఘమును కూలద్రోయ ప్రయత్నిస్తే మాటలద్వారాగాని, చేతలద్వారాగాని, అనేకమంది కలసి అతనింటికి వెళ్ళి తమ ఆక్షేపణలను తెలియజేస్తారు దాని తర్వాత మాట రూపంగాగాని, చేతరూపంగాగాని రైతు-

సంఘం గౌరవానికి భంగం కలిగించే పనులేవీ చేయనని ప్రమాణపత్రం, ఈ పనుల నుండి మానుకుంటాననెడి పత్రం అతను వ్రాసియివ్వాలి.

రైతుసంఘాలయెడ వైరుధ్యం వహించిన స్థానిక మోతుబరి, పెత్తందారీ దుర్మార్గులలో ఒకనికి వ్యతిరేకంగా పెద్ద ఊరేగింపు తీయబడుతుంది అ తరువాత వాళ్ళంతా అతని యింటివద్దే పందులను చంపి ధాన్యం తీసుకొని భోజనం చేస్తారు. అటువంటివి చాలా తక్కువగానే జరిగాయి ఈ మధ్యనే సియాంగుటన్‌లోని మకియావోవద్ద పదిహేను వేలమంది ఆరుగురు దుర్మార్గుల ఇళ్ళకువెళ్ళి నాలుగు రోజులు విందారగించారు 130 పందులను కోసుకున్నారు ఈ ఊరేగింపు అయిన తర్వాత రైతులు సాధారణంగా జరిమానాలు విధిస్తారు.

## పొడుగాటి కాగితపు టోపీలు పెట్టి గ్రామాలమధ్య విన్యాసాలు చేయించటం

అటువంటివి అనేకచోట్ల అనేకమార్లు జరిగాయి. స్థానిక మోతుబరులకు, దుర్మార్గులకు వారి వివరాలుగల కాగితపు టోపీలు పెట్టుతారు ఆ తరువాత ముందు వెనకా కావలా వుండి తాడుతో వీధులవెంట తీసుకువెళతారు కొన్ని సందర్భాలలో గ్రామస్తులందరికి తెలియజేయటానికి డప్పులు వాయించటం, జెండాలు ఎగుర వేయటం కూడా చేస్తున్నారు మరింకోదానికంటె కూడా ఈ రకపు శిక్ష స్థానిక భూస్వామ్య మోతుబరులను, దుర్మార్గులను భయకంపితులను చేస్తోంది ఎవరికైతే పొడుగాటి కాగితపు టోపీ పెట్టబడిందో అతను సమాజములో మరోసారి తల ఎత్తుకు తిరిగేవనిలేదు అందువలన ధనవంతులలో చాలామంది కాగితపు పొడుగాటి టోపీ పెట్టు కొనేబదులు జరిమానా చెల్లిస్తారు రైతులుగనుక పట్టుబట్టితే వాళ్ళు తప్పకుండా పొడు గాటి కాగితపు టోపీ పెట్టుకోవాలసిందే ఒకతాలూకా రైతుసంఘం చాలాతెలివితేటలుగా పనిచేసింది దుర్మార్గులలో ఒకడిని పట్టుకొని ఆ రోజునే అతనికి పొడుగాటి కాగితపు టోపీ తగిలించాలని ప్రకటించింది భయంతో తెల్లముఖం వేసుకొని కూర్చున్నాడు. దాని తర్వాత రైతుసంఘం అతనికి కాగితపు టోపి ధరింపచేసే వ్యవహారం తాత్కాలి కంగా వాయిదా వేసింది దాన్ని సమర్థిస్తున్నవారు చెప్పిందేమంటే ఆ రోజునే గనుక అతనికి టోపి ధరింపజేసినట్లయితే తన దురదృష్టానికి చింతిస్తూ ఒక్కరోజు గడిపిన తర్వాత తన తప్పిదాన్ని గూర్చి పూర్తిగా మర్చిపోతాడు ఇప్పుడు యింటికి పోనిచ్చి మరోరోజున చేస్తే మంచిది ఇతడు ఏ రోజున టోపీ పెడతారో తెలియక, ప్రతి చిన్న శబ్దానికి ఉలికిపడుతూ ఆవేదనతో ఇంటివద్ద కాలం గడుపుతాడు.

## జిల్లా జైలులో బంధించటం

ఇది కాగితపు టోపీలు పెట్టటంకంటే పెద్ద శిక్ష. జైలులో పెట్టివుంచి శిక్షలు విధించటానికిగాను స్థానిక మోతుబరులను, పెత్తందారీ దుర్మార్గులను అరెస్టుచేసి

జిల్లా జైలుకు పంపుతున్నారు జిల్లా మేజిస్ట్రేటు వారికి శిక్షలు విధిస్తున్నాడు ఇది వరకు జైలుకు పంపబడే వారికంటే యిప్పటివారు వేరు ఇదివరకు పెద్దమనుషులు రైతులను జైళ్ళకు పంపేవారు. ఈనాటిది దానికి సరిగ్గా వ్యతిరేకం

## ద్వీపాంతరవాసం

స్థానిక భూస్వాములలోను, పెత్తందారీ దుర్మార్గులలోను నేరాలు, తప్పుడు పనులు చేయుటలో పేరొందినవారిని దేశ బహిష్కారం చేయటమేగాక అరెస్టు చేయటమో లేక చంపటమో చేయాలని రైతులు కోరుతారు అరెస్టులకు, చావులకు భయపడి వాళ్ళు పారిపోతారు రైతు ఉద్యమం బాగా అభివృద్ధి పొందిన ప్రాంతాలలో స్థానిక భూస్వాములు దుర్మార్గులు పారిపోయారు ఇది దేశ బహిష్కారం చేసినంతదే. వాళ్ళలో మొదటి తరగతికి చెందినవారు షాంఘై పారిపోయారు రెండవ తరగతి వారు హాంకాక్‌కు పారిపోయారు మూడవ తరగతి వాళ్ళు చాంగ్షా పారిపోయారు నాల్గవ తరగతివారు జిల్లా పట్టణాలకు పోయారు షాంఘైకి పోయినవాళ్ళకు ప్రమాద మేమీలేదు హాంకాక్ పారిపోయినవాళ్ళు వాస్‌జాంగునుండితీసుకురాబడ్డ ముగ్గురివలె, పట్టుకోబడి తిరిగి తీసుకురాబడ్డారు చాంగ్షాకు పారిపోయిన వాళ్ళకూడ తమ తాలూకా నుండి వచ్చిన విద్యార్థులు తమఉనికి కనుకొనిఎక్కడ అరెస్టుచేసి తీసుకుపోతార్రో అనే భయంతో చచ్చేవారు నేను చాంగ్షాలో వున్నప్పుడు ఇద్దరిని అరెస్టు చేయడం స్వయంగా చూశా చిన్న పట్టణాలకు పారిపోయారు నాల్గవ తరగతికి చెందిన వారగుటవలన వారు ఎక్కడ వుందీ తెలుసుకొనటం ఏమంత కష్టంకాదు ఒకసారి హూవాన్ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక యిబ్బందులలో వున్నప్పుడు దానికంతా కారణం రైతులేనని, వారు గమక ధనసంతులను బహిష్కరించకపోయినట్లయితే డబ్బు ప్రోగుచేయటం ఇంతయిబ్బంది అయ్యేది కాదని ప్రభుత్వ ధన నిర్వహణాధికారులు నేరమారోపించారు ఇది గ్రామాలలో స్థానిక భూస్వాములను, దుర్మార్గులను ఇంకే మాత్రం సహించుటలేదని తెలియజేస్తుంది

## తుపాకితో కాల్చటం

ఈ శిక్షను స్థానిక భూస్వాములలోను పెత్తందారీ దుర్మార్గులలోను చెడ్డ పనులలో మరీ పేరు మోసినవారికి రైతులు, సాధారణ ప్రజానీకమంతా పట్టువట్టిన ప్పుడుమాత్రమే వేయడంజరిగింది ఉదాహరణకు నింగుసియాంగుకు చెందినయాంగుచి-నాన్, సంపూ-చూలను కాల్చవలసిందిగా రైతులు, ప్రజలు వత్తిడి చేసినందున ప్రభుత్వము కాల్చిచంపింది సియాంగుటన్‌కు చెందిన యన్ యుంగుచీయును రైతులు, ప్రజలు మేజిస్ట్రేటును వత్తిడిచేసి జైలు నుండి విడిపించుకు వెళ్ళి తమ బాధ్యతమీద కాల్చిచంపారు స్థానిక భూస్వాములు, పెత్తందారీ దుర్మార్గులకొరకు ప్రత్యేకంగా

ఏర్పాటుచేసిన కోర్టుతీర్పు తెలిసినతరువాత లిలింగుకు చెందిన పెంగుచిపాన్, యమాంకుకు చెందిన చౌతిన్-చువి, చోయున్‌లు ఉరితీయబడతారు అంటువంటి పేరొందిన స్థానిక మోతుబరి దుర్మార్గుని చంపినపుడు జిల్లా అంతటా దాని పరిణామాలు అగుపడతాయి ఇది మిగిలిన భూస్వామికి చెడుగులను తొలగించుటకు బాగా ఉపయోగపడుతుంది ప్రతిజిల్లాలోనూ కొద్దిమంది పేరుమోసిన మోతుబరులు, దుర్మార్గులు వుంటారు ఈ ప్రతీఘాతకులను సంపూర్తిగా అణచడానికి ప్రతిజిల్లాలోను తీవ్రమైన నేరాలు, తప్పుడు పనులు చేసినవారిని చంపటమే బాగాజరిగేపద్ధతి స్థానిక మోతుబరులు పెత్తందారీ దుర్మార్గులు అధికారంలో వుండగా మంచి చెడు ఆలోచించకుండా వాళ్ళంతటవాళ్ళే రైతులను చంపారు చాంగ్లాజిల్లాలోని సిన్‌కాంగు పట్టణ రక్షణ సిబ్బంది అధికారి హౌమై-చువాన్ ఆస్థానములో పది సంవత్సరాలున్నాడు అతని చేతిక్రింద చచ్చిన పేదరైతులు కనీసం 1,000 మంది వుంటారు. దీన్నంతటిని అతడు "బందిపోట్లను చంపటం"గా వర్ణించాడు ఆ జిల్లా పియంగుటన్‌లోని మీన్‌తిన్ పట్టణ రక్షణ సిబ్బంది అధికారులు గాంగుచున్-యున్‌లు షుతీన్‌లు 50 మందిని చంపారు. నలుగురిని బ్రతికుండగానే పాతిపెట్టారు వాళ్ళు చంపిన 50 మందిలోను మొట్ట మొదటి యిద్దరు అమాయక భిక్షగాళ్లు టాంగు అన్నాడు "ఇద్దరు భిక్షగాళ్ళను చంపటంతో ప్రారంభించనీ" అని దాంతో ఆ రెండు నిండు ప్రాణాలు ఎగిరిపోయాయి స్థానిక భూస్వామ్య మోతుబరులు, దుర్మార్గులు గ్రామీణ ప్రాంతాలలో చేసిన క్రూర కృత్యాలు, భీతావహం అటువంటివి అటువంటప్పుడు విప్లవ ప్రతీఘాతకులను అణచడానికి వారిలో కొద్దిమందిని చంపి కొద్ది భీతావహాన్ని కలుగచేయ కూడదని ఎవరైనా ఎట్లనగలరు ?

## 3. భూస్వాములను ఆర్థికంగా దెబ్బతీయుట

ధాన్యాన్ని బయటకు పంపటం ధరలను, అధికంగా పెంచటం, ధాన్యాన్ని దోచటం, చట్టా వ్యాపారంపై నిషేధం- ఈ మధ్యకాలంలో హూనాన్ రైతులు జరుపుతున్న ఆర్థిక పోరాటంలో యిది గణనీయమైన సంఘటన గత అక్టోబరు నుండి నేటి వరకు భూస్వాముల, ధనికులధాన్యాన్ని బయటకుపోకుండా పేదరైతులుఅడ్డుకున్నారు ధాన్యం ధరను పెంచటంపైన, ధాన్యాన్ని దాచటం, స్పెక్యులేషన్‌పైన నిషేధం పెట్టారు దానిమూలంగా పేదరైతులు తమ లక్ష్యాన్ని సాధించారు బయటికిపోయే ధాన్యంమీద వారు విధించిన నిషేధం పూర్తిగా అమలుజరిగింది. ధాన్యం ధరలు తగ్గినాయి ధాన్యాన్ని దాచటం, స్పెక్యులేషన్ చేయటం మాయమైంది.

### కౌలు డిపాజిట్టు పెంచడంపైన నిషేధం

కౌలు డిపాజిట్లు తగ్గించమని ప్రచారం సాగింది క్రితం సంవత్సరం జులై ఆగస్టు మాసాలలో రైతు సంఘం బలహీనంగా వున్నప్పుడు భూస్వాములు దోపిడి ఎప్పుడూ అంతంగాదు అనే తమ పాత ఆలోచనా ధోరణితో ఒకరి తరువాత ఒకరు

కౌలు డిపాజిట్లు చేయవలసిన డబ్బును పెంచుతూ తమ కౌలుదార్లకు తెలియజేశారు అక్టోబరునాటికి రైతు సంఘాధికారం బ్రహ్మాండంగా పెరగడంతో దానికి వ్యతిరేకంగా వాళ్ళంతా నిరసన తెలియజేశారు భూస్వాములు భయపడి దాన్ని వదులుకున్నారు గత సంవత్సరం నవంబరు నుండి భూస్వాములకంటే రైతులే బలమైన వారవటంతో వారు కౌలు తగ్గించమనీ, డిపాజిట్లుతగ్గించమని కోరటం మొదలుబెట్టారు గతంలో కౌలు చెల్లించేనాటికి రైతుసంఘబలంగా లేకపోవటం ఎంతదురదృష్టం అప్పుడే గనుక బలంగా వుంటే అది కౌలుతగ్గించేది ఈసారి కౌలు తగ్గించే కార్యక్రమం మొదలెట్టారు ఈ కౌలు తగ్గింపులు ఏ విధంగా తగ్గుతాయో తెలుసుకుందామని భూస్వాములు తాపత్రయ పడుతున్నారు. హెంగ్‌గుషాన్, మొదలగు జిల్లాల్లో డిపాజిట్ తగ్గించటం అప్పుడే మొదలయింది

## కౌలుకిచ్చిన వాటిని రద్దుపర్చటంపై నిషేధం

క్రితం సం॥ జులై, ఆగస్టు మాసాలలోకూడ అనేకమంది భూస్వాములు కౌలు అగ్రిమెంటులు రద్దుచేసి భూములను మరొకరికి కౌలు కిచ్చారు ఇప్పుడదంతా ఆగిపోయింది ఇప్పుడున్న సమస్యల్లా భూస్వాములు తమ సొంత సేద్యానికి కౌలు అగ్రిమెంటులను రద్దుచేయవచ్చునా అనేదే. కొన్ని ప్రాంతాలలో రైతులు దీన్నికూడ వప్పుకోవడం లేదు కొన్ని ప్రదేశాలలో భూస్వాములు స్వంత సేద్యం చేసుకుంటామంటే చేసుకోనిస్తున్నారు అదే సమయంలో ఆ భూముల పై పనిచేసే రైతులు నిరుద్యోగులవుతున్నారు ఈ సమస్యకు ఒకేవిధమైన పరిష్కారం కనుగొనబడలేదు

## వడ్డీరేటు తగ్గింపు

ఆన్‌వాలో ఇప్పటికే వడ్డీరేటు తగ్గించబడింది మిగతా జిల్లాలలో వడ్డీరేటు తగ్గింపు అమలుజరుపబడుతూంది రైతుసంఘం ఎక్కడైతే బలంగా వుందో అక్కడల్లా అప్పులు యివ్వటం ఆగిపోయింది ఆస్తి 'సమాజపరం' చేయబడుతుందనే భయం కొద్దీ భూస్వాములు "అప్పులివ్వటం మానివేశారు" వడ్డీ రేటు తగ్గించటం ప్రస్తుతం పాత అప్పులకే పరిమితమయింది పాత అప్పులపై వడ్డీ తగ్గించటమేగాక అసలు చెల్లించమని బలవంతం చేయటం కూడ నిషేధింపబడింది అప్పు తీర్చమని అడిగితే పేదరైతు "నన్నేమీ దూషించకు, అదంతా పాత వ్యవహారం వచ్చే సంవత్సరం చెల్లిస్తాలే" అంటాడు

## 4. స్థానిక భూస్వాముల, దుర్మార్గుల ఫ్యూడల్ పాలనను అంతమొందించటం; టు - టువాన్

పాత టు-టువాన్ (జిల్లా, తాలూకా) ల పరిపాలనా శాఖలు ప్రత్యేకంగా కౌంటిస్థాయి తరువాతవున్న పరిపాలనా శాఖలు పూర్తిగా భూస్వాముల, పెత్తందారుల చేతులలో వుండేవి. టు కు తన నిర్వహణ క్రింద 10 వేలు మొదలు 50 వేలు లేక

60 వేల జనాభా వుండేది. దానికి స్వతంత్రమైన సైనిక బలగం, రక్షణకోర్టు, భూమి పన్నుతోసహా పన్నులను వసూలు చేయటంలో స్వతంత్రాధికారం, స్వతంత్ర న్యాయ నిర్వహణాధికారం, తన విచక్షణ ననుసరించి రైతులను విచారించటం, శిక్ష విధించటం వున్నాయి అటువంటి పాలనా శాఖలలోనున్న దుర్మార్గులు గ్రామీణ ప్రాంతాలలో రాజులతో సమానము. అధ్యక్షుడన్నా, మిలిటరీ గవర్నరు, లేక జిల్లా మేజిస్ట్రేటు అన్నా రైతులు పెద్దగా లెక్కజేసే వారుకాదు

ఎందుకనంటే వాళ్ళదృష్టిలో యీ రాజులే ప్రధానాధికారులు గ్రామీణ ప్రాంతంలో రైతు తిరుగుబాటు ఫలితంగా భూస్వామ్యవర్గాల అధికారం, గౌరవం చాలావరకు తొలగించబడింది. దానితోబాటు స్థానిక మోతుబరుల, దుర్మార్గుల ప్రాబల్యం గల గ్రామీణ పరిపాలనా విభాగంకూడ అంతమయింది ఇప్పుడు టు-టువాన్‌ల అధి కారులు ప్రజలకు ముఖం చూపలేక తప్పుకు తిరుగుతున్నారు స్థానిక వ్యవహారాల పరిష్కారం కొరకు తమ దగ్గరకు వచ్చినవారిని వీరు "దాంతో నాకేమి సంబంధం లేదు" అంటూ రైతుసంఘం దగ్గరకు పంపుతున్నారు

ఎప్పుడన్నా రైతుల సంభాషణ టు- టువాన్‌ల అధికారుల పైకి పోయి నపుడు వాళ్లు "ఆ వెధవా! వాళ్లు చిత్తయిపోయారు" అంటాడు. విప్లవ తుపాను రేగినచోటల్లా "చిత్తయిపోయారు" అనే పదము పాత పరిపాలనా శాఖల స్థితిని సరిగా వర్ణించుతుంది

## 5. భూస్వాముల సాయుధ బలగాలను తొలగించి రైతుల సాయుధ బలగాలను నిర్మించుట

పశ్చిమ, దక్షిణ భాగాలలో కన్నా హునాన్ మధ్యభాగంలో భూస్వాముల సాయుధ బలగాలు తక్కువ ప్రతి జిల్లాకు సరాసరిని 600 రైఫిళ్ళ చొ॥న 75 జిల్లాల లోను మొత్తం 45,000 వుంటాయి నిజానికి అంతకుమించకుండ వుండవచ్చు రైతు వుద్యమం బాగా అభివృద్ధిచెందినమధ్య, దక్షిణ భాగాలలో అనగా నింగు, సియాంగు, సింగుకియాంగు, లియూయాన్‌గు, చాంగ్లా, లిలింగు, సియాంగుటన్, సియాంగు సియాంగు, అన్‌వా, హెన్‌గుషాన్, హేంగుయాంగు జిల్లాలలో రైతులు బ్రహ్మాండ మైన శక్తితో తిరగబడినందున భూస్వాములు తమవాటిని నిలుపుకోలేరు వారి బలగా లలో చాలా భాగం రైతు సంఘాలకు లొంగిపోయాయి ఆ బలగాలు రైతుల ప్రయో జనాలనే కాపాడుతున్నాయి పెకింగువంటి జిల్లాలలోని భూస్వాముల బలగాలలో కొన్ని తటస్థంగా వుంటున్నాయి. కాని లొంగిపోవటానికి సిద్ధంగా వున్నాయి. ఇంకాంగు, లన్‌హూ, కియావో జిల్లాలలోని భూస్వాముల సాయుధ బలగాలల్లో కొద్దిభాగం రైతు సంఘాలను వ్యతిరేకిస్తున్నాయి. కాని రైతులు వారిపై బలమైని దెబ్బతీస్తున్నారు. కొద్ది కాలంలోనే వారిని తుడిచి వేయవచ్చును ప్రతిఘాత భూస్వా

ముల నుండి స్వాధీనము చేసుకోబడిన సాయుధ బలగాలను ఇంటింటి రెగ్యులర్ మిలి షియాగా పునర్నిర్మాణంచేసి రైతుల రాజకీయాధికారం క్రిందనున్న పరిపాలక శాఖల ఆధీనంలో వుంచబడినాయి పాత సాయుధ బలగాలను తమ ఆధీనం క్రిందకు తీసుకు పోవడం అనేది ఒక విధంగా రైతుల సాయుధ బలగాలను నిర్మించుకోవటమే

సాయుధ బలగాలను నిర్మించేవిధం మరొకటివుంది అది రైతు సంఘం యొక్క "ఈటెల దళం" ఒక్క సియాంగుసియాంగు జిల్లాలోనే ఈటెలు 1,00,000 వరకువున్నాయి సియాంగుటాన్, హెంగుషాన్, లిలింగు, చాంగ్షాజిల్లాలలో 70,000-80,000 లేక 50,000-60,000 లేక 30,000-40,000 ఈటెలు వున్నాయి రైతు వుద్యమం ప్రారంభమైన అన్ని జిల్లాలలోను ఈటెల దళం అతి శీఘ్రంగా అభివృద్ధి చెందుతుంది బరిసెలతో సాయుధులైన రైతులు ఇంటింటికి అత్యవసర మిలిషి యాగా ఏర్పడుతున్నారు పైన పేర్కొన్న సాయుధ బలగాలకంటే కూడా అనేక రెట్లున్న ఈ బరిసెల బలగాల నూతన శక్తిని చూచి భూస్వామ్య, పెత్తందార్లు భయకంపితులౌతున్నారు హూనాన్‌లో విప్లవ అధికారవర్గాలు 75 జిల్లాలలోని రెండు కోట్ల రైతులలోను చాలామంది సాయుధులయేటట్లు చూడాలి ప్రతి రైతు చిన్న వాడైనా, యువకుడైనా బరిసెను కలిగివుండాలి అది ఏదో భయంకరమైనదిగా నిబంధన పెట్టకూడదు బరిసెల దళాన్ని చూచి భయపడేవాడు ఎవడైనావుంటే వాడో పిరికిపంద. భూస్వాములు, పెత్తందారు లొక్కరే వాళ్ళను చూచి భయపడతారు విప్లవకారులు భయపడకూడదు.

## 6. జిల్లా మేజిస్ట్రేటు, పోలీసు అధికారుల రాజకీయాధికారాన్ని తొలగించుట

రైతులు తిరగబడేంతవరకు జిల్లా ప్రభుత్వం సరిగా నిర్వహించదని కొంతకాలం క్రితం హైపింగు, క్వాంగుటన్‌లలో నిరూపితమైంది అది నిజమని నిరూపించటానికి ప్రత్యేకంగా హూనాన్‌లోనే మనకు ఆధారాలున్నాయి స్థానిక భూస్వాముల, పెత్తందారుల ప్రాబల్యంగల జిల్లాలలో మేజిస్ట్రేటులు ఎవరయినప్ప టికీ మినహాయింపు లేకుండా అతడు లంచగొండి అవుతాడు. రైతులు అధికారంలో నున్న ఏ జిల్లాలో అయినప్పటికీ, మేజిస్ట్రేటు ఎవరయినప్పటికీ పరిపాలన స్రకమంగా వుంది నేను పర్యటన జరిపిన జిల్లాలలో ప్రతి విషయానికి మేజిస్ట్రేటు రైతు సంఘంతో సంప్రదించాలి రైతుల అధికారం అత్యున్నత స్థాయిలోనున్న జిల్లాలలో రైతుసంఘం మాట 'అద్భుతాలను సాధిస్తుంది' ఒకరోజు ఉదయాన రైతుసంఘం గనుక ఫలానా భూస్వామినో, పెత్తందారునో అరెస్టుచేయాలని కోరితే మధ్యాహ్నం వరకు ఆలస్యం చేయటానికి మేజిస్ట్రేటు ధైర్యం చేయలేడు మధ్యాహ్నం కల్లా అరెస్టు చేయాలని ఆదేశిస్తే సాయంత్రం వరకు మార్చలేడు.

గ్రామీణప్రాంతంలో రైతుల అధికారం పెంపొందుతున్నప్పుడు రైతులను ఎదుర్కోవటానికి మేజిస్ట్రేటు, భూస్వాములు, పెత్తందారులు ఏకమయ్యారు. రైతుల అధికారం భూస్వాముల అధికారంతో సమానమైనపుడు మేజిస్ట్రేటు రైతుసంఘ సలహాలను కొన్నింటిని ఆమోదించి, కొన్నిటిని తిరస్కరించి భూస్వాములతోనూ, రైతులతోనూ మంచిగా వుండడానికి ప్రయత్నించాడు. రైతులచే భూస్వాముల అధికారం పూర్తిగా త్రోసివేయబడ్డ తర్వాతనే పైన పేర్కొన్న రైతు సంఘం మాట "అద్భుతాలను సాధించింది" అన్నది జరిగింది. సియాంగు సియాంగు, సియాంగుటన్, లిలింగు, హెంగుషాన్ జిల్లాలలోని ప్రభుత్వ పరిస్థితి క్రింది విధంగా వుంది.

(1) ప్రతిది మేజిస్ట్రేటు, విప్లవ ప్రజాసంఘం గల జాయింటు కమిటీ చేతనే నిర్ణయించబడుతుంది మేజిస్ట్రేట్‌చే కమిటీ సమావేశపరచబడుతుంది. కొన్ని జిల్లాలలో ఇది 'ప్రజాసంఘాల ప్రభుత్వ శాఖల సంయుక్త కమిటీ' అని పిలవబడుతూంది. మరి కొన్నింటిలో ఇది 'జిల్లా వ్యవహారాల కమిటీ' అని పిలవబడుతూంది. ఈ సమావేశాలకు మేజిస్ట్రేటుకాక జిల్లా రైతుసంఘం, జిల్లా కార్మికసంఘం, జిల్లా ఛాంబర్ అఫ్ కామర్స్, జిల్లా కామర్స్, జిల్లా మహిళా సంఘం, జిల్లా స్కూలు టీచర్ల సంఘం, జిల్లా విద్యార్థిసంఘం, కొమిన్‌టాంగు జిల్లా కార్యాలయపు ప్రతినిధులు హాజరవుతారు. ఆ సమావేశంలో ప్రజాసంఘాలు వెలిబుచ్చిన అభిప్రాయాలే మేజిస్ట్రేటుపై ప్రభావాన్ని కలిగించుతాయి. వాళ్ళు ఏమిచేస్తారో అదే అతడు చేస్తాడు. అందుచేత హూనాన్‌లో జిల్లా ప్రభుత్వం పరిపాలనకు ప్రజాకమిటీ పద్ధతిని అనుసరించటం సమస్య ఏమీకాదు. ఇప్పటి జిల్లా ప్రభుత్వములు చూపులకుగాని, పని విధానంలోగాని ప్రజాయుతంగానే వున్నవి. ఈ పరిస్థితి క్రితం రెండుమూడు మాసాలలోనే తీసుకురాబడింది. అనగా గ్రామీణ ప్రాంతంలో రైతులు ఒక్కసారిగా తిరగబడి స్థానిక భూస్వాముల, పెత్తందారుల అధికారాన్ని త్రోసివేసిన తర్వాతనే ఇది తీసుకురాబడింది. తమకు ఇదివరకు ఆధారంగా వున్నవాళ్ళు త్రోసివేయబడటం మేజిస్ట్రేటులు చూచిన తరువాత, క్రొత్తవాళ్ళ ఆధారం లేకుండా తమ స్థానాలు నిలవవని గుర్తించిన తర్వాత ప్రజాసంఘాల మెప్పు సంపాదించటానికి తయారయ్యారు అందుచేతే ఈనాటి పరిస్థితి పైన వర్ణించినట్లు వుంది.

(2) హూనాన్‌లోని న్యాయవిచారణ విధానంలో జిల్లా మేజిస్ట్రేటు న్యాయవిచారణ వ్యవహారాలు కూడా నిర్వహిస్తాడు. న్యాయవిచారణలో సహాయపడటానికి ఒక న్యాయవిచారణ అసిస్టెంటు వుంటాడు. మేజిస్ట్రేటు, అతని సరసన బతికేవాళ్లు పన్నులు, లెవీలు వసూలుచేయటం, సైన్యాలకు మనుష్యులను, సరుకులను సంపాదించటం, సివిల్, క్రిమినల్ కేసులలో సరిగా వున్నదాన్ని తప్పుగాను, తప్పును సరియైనదిగాను చిత్రించి డబ్బును గుంజటంద్వారా ధనవంతులవుతారు పై మూడింటిలో సివిల్, క్రిమినల్ కేసులద్వారానే ముఖ్యంగా సంపాదిస్తారు. క్రితం

కొద్దిమాసాలుగా స్థానిక భూస్వాములు, పెత్తందారులు అధికారంనుండి త్రోసివేయ బడటంతో లాయర్లు మాయమయ్యారు. ఇదిగాక రైతుల సమస్యలన్నీ - పెద్దవి, చిన్నవి కూడ - రైతుసంఘాలచే పరిష్కరించబడుతున్నాయి. అందుచేత జిల్లాప్రభుత్వములోని న్యాయవిచారణ అసిస్టెంటుకు పనిలేకుండా పోయింది సియాంగ్ సియాంగ్ లోని న్యాయవిచారణ అసిస్టెంటు నాతో యిలా చెప్పాడు: "రైతు సంఘం లేనప్పుడు జిల్లా ప్రభుత్వానికి రోజుకు సరాసరిని 60 పిటిషన్‌లు వచ్చేవి. రైతుసంఘం ఏర్పడిన తర్వాత జిల్లా ప్రభుత్వానికి వచ్చే పిటిషన్‌లు రోజుకు 4 లేక 5 కు పడిపోయినాయి. అందుచేత మేజిస్ట్రేటు, అతని నీడక్రింద బ్రతికే వాళ్ళ జేబులు ఖాళీగా వున్నాయి అనటంలో ఆశ్చర్యం లేదు."

(3) సాయుధ గార్డులు, పోలీసు అధికారి అంతా అడుగు ముందుకువేయ డానికి పలుసార్లు ఆలోచిస్తున్నారు. డబ్బు గుంజటానికి గ్రామీణ ప్రాంతాలకు పోవ టానికి భయపడుతున్నారు. పూర్వము గ్రామీణ ప్రజలు పట్టణ ప్రజలంటే భయపడే వారు. ఇప్పుడు గ్రామీణ ప్రజలంటే పట్టణ ప్రజలు భయపడుతున్నారు ప్రత్యేకంగా జిల్లా ప్రభుత్వాధీనంలోనున్న తొత్తులు- పోలీసులు, సాయుధ గార్డులు, అధికారులు- గ్రామీణ ప్రాంతానికి వెళ్ళటానికి భయపడుతున్నారు. వెళ్ళినా డబ్బు గుంజటానికి భయపడుతున్నారు రైతుల బరిసెలు కంటపడడంతో గజగజ వణుకుతున్నారు.

## 7. ప్రతి చైనీయుడు మూడు విధానాల అధికారానికి గురికాబడుతున్నాడు

(1) రాజ్యాంగ విధానము (రాజకీయాధికారం): ఇది జాతీయ, రాష్ట్రీయ, జిల్లా ప్రభుత్వాలనుండి తాలూకా ప్రభుత్వం వరకు వుంది.

(2) కుల విధానము (కులాధికారం): ఇది పూర్వపు కేంద్ర దేవాలయము. దాని బ్రాంచీలనుండి ఇంటిపెద్ద వరకు వుంది.

(3) దేవుళ్ళు, భూతాల విధానం (మతాధికారం): నరకం నుండి స్వర్గం వరకు.

స్త్రీలకొచ్చేటప్పటికి వారిపై పైన పేర్కొన్న మూడు కాక మగవాళ్ళు (భర్తల అధికారం) గూడ అధికారం చెలాయిస్తారు. ఈ నాలుగు రకాల అధికారం- రాజకీయాధికారం, కులాధికారం, మతాధికారం, భర్త అధికారం భూస్వామిక, పితృ స్వామిక విధానం దాని సిద్ధాంతంయొక్క రూపాంతరాలు. ఇవి చైనీయులను ప్రత్యే కంగా రైతులను బంధించిన నాలుగు సంకెళ్ళు గ్రామీణ ప్రాంతంలో భూస్వాముల అధికారాన్ని యే విధంగా రైతులు పడత్రోస్తున్నది మనం ఈవరకే చూశాం.

మిగతా విధానాల అధికారమంతటికి భూస్వాముల రాజకీయాధికారం కూల ద్రోయబడిందో అక్కడల్లా కులాధికారం, మతాధికారం, భర్తల అధికారం పడిపోతూవుంది. రైతుసంఘం ఎక్కడ బలంగావుందో అక్కడ కులపెద్దలు, దేవాలయ అధికారులు కులంలోనివారిని అణచటంగాని దేవాలయ ఆదాయాలను తారుమారు చేయటంగాని లేదు. భూస్వాముల, పెత్తందార్లకువలె (పెద్ద) కుల పెద్దలు, దేవాలయ అధికారులు త్రోసివేయబడ్డారు. ఏ పూర్వపు దేవాలయం కూడ 'బాదటం' 'ముంచటం' 'సజీవంగా పాతిపెట్టటం' వంటి క్రూర శిక్షలను ఇప్పుడు వేయలేదు. పూర్వుల దేవాలయంలో విందులకు ఆడవారు, బీదలు రాకూడదనే నియమం త్రోసివేయబడింది.ఒక సందర్భంలో పైక్యు. హెన్‌గ్‌షాన్ స్త్రీలు పూర్వం దేవాలయంలోకి వెళ్ళి పీటల పైన కూర్చుని తిని తాగుతూవుంటే కులపెద్దలు చూస్తూ కూర్చున్నారు. మరోచోట దేవాలయాల్లోకి విందులకు రానివ్వని పేదప్రజలు గుంపుగా వచ్చి అక్కడ వున్నదంతా కడుపునిండా తిని, తాగుతూవుంటే భయమెత్తిన భూస్వాములు, పెత్తందార్లు, పొడుగాటి గౌనులోనున్న పెద్ద మనుష్యులు కాలికి బుద్ధి చెప్పారు.

రైతు ఉద్యమం అభివృద్ధి అవుతున్నకొలదీ మతాధికారం పడిపోవడం మొదలయింది. చాలా ప్రాంతాలలో రైతుసంఘాలు దేవుని గుళ్ళను తమ ఆఫీసులుగా జేసుకున్నాయి. 'మూఢత్వంతో వచ్చిన ప్రజాధనం' అని చెప్పి రైతు స్కూళ్ళను నడపటానికి, సంఘం ఖర్చులు భరించటానికి గుళ్ళను స్వాధీనం చేసుకోమని ప్రతి చోట వాళ్ళు ప్రచారం చేశారు. లిలింగులో మూఢనమ్మకాలను లేకుండా చేయటం, విగ్రహాలను బద్దలుకొట్టడం (నిత్యకార్యం) మామూలు అయింది. ఉత్తరాది జిల్లాలోని రైతులు మహమ్మారి వంటి అంటురోగ దేవతలకు పండుగ ఊరేగింపులు తీయడం నిషేధింపబడుంది. లుకోవ్‌లోని షపు కొండపైగల టోయి గుడిలో అనేక విగ్రహాలున్నవి. వాటన్నిటిని హోమూల పోసి గుడిని కొమింటాంగు జిల్లా కేంద్ర కార్యాలయం ఏర్పాటు చేయటానికి రైతులేమీ అభ్యంతరం తెలుపలేదు. ఒక కుటుంబంలో ఒక వ్యక్తి చనిపోతే దేవుళ్ళకు అర్చనలర్పించటం, టాయి లేక బౌద్ధ మత కర్మలు జరిపించటం మొదలగునవి తగ్గిపోయాయి రైతు సభాధ్యక్షుడైన పన్ షియోషాన్ ఇదంతా ప్రతిపాదించాడు. అందుచేత స్థానిక టాయి మత గురువులు అతనిపై కక్ష పెట్టుకున్నారు. ఉత్తరాది మూడవ జిల్లాలోని లుంగ్‌పెంగ్ సన్యాసినుల మఠంలో రైతులు, స్కూలు టీచర్లు చెక్కబొమ్మల విగ్రహాల తలలు నరికి మాంసం వండారు. దక్షిణ జిల్లాలోని టుంగ్‌పూ జిల్లా దేవాలయంలోని ముప్పైకు పైగా విగ్రహాలను విద్యార్థులు, రైతులు తగలెట్టారు "పౌమహారాజు" అనబడే రెండు చిన్న విగ్రహాలను మాత్రం "పాపం చేయకండి" అంటూ ఒక పేదరైతు రక్షించాడు. రైతుల అధికారం ప్రధానంగా వున్నచోట్ల ముసలి రైతులు, ఆడవాళ్లు ఇంకా దేవు

శ్వను నమ్మటంలేదు. రైతు సంఘం యువక, మధ్యవయస్క రైతుల అధీనంలో వుండటంవల్ల మతాధికారాన్ని త్రోసివేయటం, మూఢత్వాన్ని నిర్మూలించటం ప్రతి చోట సాగిపోతూంది

భర్త అధికారాన్ని గూర్చి చెప్పవలసివస్తే పేద రైతులలో అది తక్కువగా వుంది. ఎందువల్లనంటే ఆర్థిక కారణాలవల్ల పేద కుటుంబాలలోని ఆడవాళ్లు ధనిక కుటుంబాలలోని ఆడవాళ్ళకంటే ఎక్కువ శారీరక శ్రమ చేయవలసిరావటంతో కుటుంబ వ్యవహారాల విషయంలో తమ మాటకు స్థానాన్ని సంపాయించారు. ఈమధ్య కాలంలో గ్రామీణ ఆర్థికం బాగా దెబ్బతింది. దాంతో స్త్రీలపై మగవారి అధికారానికి ఆధారమైన మూల ప్రాతిపదిక కూలిపోయింది. ఇప్పుడు రైతు ఉద్యమం ఉద్భవించటంతో అనేక ప్రాంతాలలోని స్త్రీలు గ్రామీణ మహిళా సంఘాలు ఏర్పరచటానికి ఉద్యమించారు. వారు తల యెత్తుకు తిరగటానికి అవకాశం లభించింది. ఇక రోజు రోజుకి భర్తల అధికారం పడిపోతూంది. ఒక్కమాటలో చెప్పాలంటే రైతుల అధికారం పెరిగే కొలది భూస్వామిక, పితృస్వామిక ఆధారాలు పోతున్నాయి. అయినప్పటికీ ప్రస్తుత దశలో భూస్వాముల రాజకీయాధికారాన్ని నాశనం చేయటం పైనే రైతులు కేంద్రీకరించి పనిచేస్తున్నారు. భూస్వాముల రాజకీయాధికారం పూర్తిగా నాశనం చేయబడిన చోటల్లా మిగతా మూడు రంగాలపైనా కులం, దేవుళ్ళు మగ, ఆడ సంబంధంపైన రైతులు దాడిని ప్రారంభిస్తున్నారు. ఆ దాడులు యిప్పుడే ప్రారంభమైనాయి అయినా రైతుల ఆర్థిక పోరాటాలు విజయవంతమయ్యేవరకు వానిని పూర్తిగా త్రోసివేయటం సాధ్యం కాదు. అందుచేత భూస్వాముల అధికారాన్ని కూకటి వ్రేళ్ళతో సహా త్రోసివేసే విధంగా రైతులు రాజకీయ పోరాటాన్ని సాగించునట్లు చూడటం మన ప్రస్తుత కర్తవ్యం దాని తరువాత పేద ప్రజల భూస్వామ్య, ఆర్థిక సమస్యలు పరిష్కరించటానికి ఆర్థిక పోరాటాన్ని వెంటనే ప్రారంభించాలి.

కులవిధానము, మూఢనమ్మకాలు, మగ–ఆడ మధ్య విభేదాలు రాజకీయ ఆర్థిక పోరాట విజయంతోబాటు అతి సాధారణంగా తొలగింపబడతాయి.

మనం గనుక వీటిని పోగొట్టటానికి మోటుగాను, అధికంగాను ప్రయత్నిస్తే 'పెద్దలంటే రైతుసంఘానికి గౌరవంలేదు', 'దేవుళ్ళను, మతాన్ని రైతుసంఘం నాశనం చేస్తుంది', 'రైతు సంఘం ఆడవాళ్ళను సమాజంలోని వారందరి సొత్తుగా చేస్తుంది' అనే నినాదాలతో భూస్వాములకు, పెత్తందార్లకు రైతు వుద్యమాన్ని పడగొట్టటానికి అవకాశమిచ్చిన వారమవుతాము దీనికి ఆధారంగా ఈ మధ్యనే హునాన్‌లోని షియాంగ్ సియాంగ్, హూపేకౌంటి, యాంగ్‌సిన్‌లోని విగ్రహాలను బద్దలుగొట్టటానికి రైతుల వ్యతిరేకతను భూస్వాములు అవకాశంగా తీసుకొన్న ఘటనల వార్తలు వస్తున్నవి రైతులు విగ్రహాలను స్థాపించారు. కాలం గడిచిన కొద్ది రైతులు తమ చేతులోనే వాటిని పీకేస్తారు ముందుగానే వారికొరకు యింకొకరు పీకేయవలసిన అవసరం లేదు ఇటువంటి విషయాలలో కమ్యూనిస్టుపార్టీ ప్రచార పద్ధతి ఎట్లా వుండాలంటే

బాణాన్ని వదిలిపెట్టకుండా ఎక్కుపెట్టి వుంచి ఎప్పుడూ మెలుకువతో వుండే విధంగా వుండాలి. విగ్రహాలను రైతులే తొలగించాలి. అలాగే వీర మరణం చెందిన కన్యల గుళ్ళు, విధవల అర్చీలుగూడ రైతులే తొలగించాలి. వీటిని యింకొకరు చేయటం తప్పు.

గ్రామీణ ప్రాంతంలో మూఢ నమ్మకాల తొలగింపుకు నేను ప్రచారం చేశా. నేను చెప్పేదేమంటే జాతకాన్ని నమ్మేవాడు అదృష్టం వస్తుందని ఎదురు చూస్తాడు. విభూదిని నమ్మేవాడు శ్మశానవాటిక అనుకూల ప్రభావాన్ని గూర్చి ఎదురు చూస్తాడు ఈ సం॥ కొద్దిమాసాలలో భూస్వాములు, పెత్తందార్లు, లంచగొండి అధికారులు అంతా నాశనమయిపోయారు. కొద్దిమాసాల క్రితంవరకు వారికంతా అదృష్టం వుంటూ, వారంతా శ్మశానవాటిక అనుకూల ప్రభావంలో వుంటూ చివరి మాసాలలో ఒక్కసారిగా దురదృష్టం కలగటం, శ్మశానవాటిక అనుకూల ప్రభావాన్ని కల్గించలేకపోవటం సాధ్యమా?

భూస్వాములు, పెత్తందారులు రైతుసంఘాన్ని ఎగతాళిచేస్తారు. ఎంత ఆశ్చర్యం! ఇది కమిటీ మనుష్యుల ప్రపంచమై పోయింది. దొడ్డికెళ్ళేంతలో ఒక్కరన్నా తగలాల్సిందే. అవును నిజమే గ్రామాలలోనూ పట్టణాల్లోనూ, ట్రేడ్ యూనియన్లు, రైతుసంఘాలు, కొమింగ్‌టాంగ్, కమ్యూనిస్టుపార్టీలు అందరికి వారి వారి కమిటీ మెంబర్లున్నారు. ఇది జాతకం మూలన, విభూది మహిమ వలన వచ్చిందా? ఎంత ఆశ్చర్యకరం! గ్రామాలలోని పేదవాళ్ళందరికి జాతకం ఒక్కసారిగా మారిపోయింది. వాళ్ళ విభూది ఒక్కసారిగ అనుకూల ప్రభావాన్ని కల్గించటం మొదలయింది.

దేవుళ్ళు, మనం వాటిని పూజించవచ్చు. మనకు రైతుసంఘం లేకుండా కువాన్‌రాజు, కరుణ దేవత వుంటే భూస్వాములను, పెత్తందార్లను వాళ్ళ స్థానాల నుండి తొలగించగలిగే వారమా? దేవుళ్ళు, దేవతలను చూచి దయ తలవాల్సిందే. వందల సంవత్సరాలుగ పూజించినా మాయందు దయవుంచి ఒక్క భూస్వామినిగాని, పెత్తందారునుగాని దెబ్బకొట్టలేదే!

"ఇప్పుడు మీరు కౌలు తగ్గించాలని కోరుతున్నారు. నాకోమాట అడగాలని వుంది. మీరు దాన్ని ఎట్లా సాధించాలనుకొంటున్నారు. దేవుళ్ళను నమ్మా లేక రైతు సంఘాన్ని నమ్మా." నా యీ మాటలు రైతులను పెద్దగా నవ్వేటట్లు చేశాయి.

## రాజకీయ హక్కులకొరకు పోరాటాన్ని విస్తృతపరచటం

న్యాయశాస్త్రం, రాజకీయ శాస్త్రాన్ని గూర్చిన పదివేల పుస్తకాలు తెరిస్తే మాత్రం దేశం నలుమూలల్లోనున్న ప్రజానీకానికి ఇంత కొద్దిపాటి కాలంలో రైతు సంఘం చేసినట్టు మగ-ఆడ, యువకులు, ముదుసలులు అనే భేదం లేకుండా అందరికి

రాజకీయ విజ్ఞానాన్ని యివ్వగలిగేవా ? ఇవ్వలేవు అని నేను అనుకొంటా. 'సామ్రాజ్య వాదం నశించుగాక', 'యుద్ధప్రభువులు నశించుగాక', 'లంచగొండి అధికారులు నశించుగాక', 'భూస్వాములు, పెత్తందార్లు నశించుగాక' ఎక్కడ చూచినా యీ రాజకీయ నినాదాలే గ్రామాలన్నిటిలోను పెద్ద, పిన్న, ముదుసలులు, పావలు,ఆడవారు అందరి మనసుల్లోకి పోయాయి. అందరి నోట వినబడేవి యివే. ఎక్కడన్నా పిల్లలు కొంతమంది ఆడుకుంటూంటే అక్కడ ఒకవికి మరొకరిపై కోపంవచ్చి కళ్ళెర్రజేసి పిడికిలి బిగపట్టి పాదాలతో భూమిని అదరకొడుతూ కనపడితే అతను వెంటనే 'సామ్రాజ్య వాదం నశించుగాక' అనటం వింటారు

సియాంగ్‌టన్‌లో ఇద్దరు గొడ్లనుకాచే పిల్లలు దెబ్బలాడితే ఒకరు టాంగ్ షేంగ్ - చిగాను మరొకరు యెకై-సిన్‌గాను వ్యవహరిస్తారు. కొంతసేపు దెబ్బలాట సాగిన తర్వాత ఒకరు ఓడిపోతారు మరొకరు అతని వెంట పడతారు. వెంటబడేవాడు టాంగ్‌షేంగ్. రెండోవాడు చి. పారిపోయేవాడు యేకై-సిన్. పట్టణాల్లోని ప్రతిపిల్లవాడు "సామ్రాజ్యవాదులు నశించుగాక" అనేపాట పాడగలరనుకోండి కాని గ్రామాల్లోని చాలామంది పిల్లలుకూడా ఇప్పుడు ఆ పాటను పాడగలరు.

గ్రామాల్లోని కొంతమంది రైతులు డా సన్‌యెట్‌సేన్ యొక్క పవిత్ర పత్రాన్ని చదువగలరు. దానిలో నుండి వారు 'స్వాతంత్ర్యం' 'సమానత్వం' 'మూడు ప్రజా సూత్రాలు' మరియు "అసమానసంధులు" అనువాటిని ఏరి తమ నిత్య జీవితంలో కొద్ది మోటుగా అన్వయిస్తారు. మార్గం మధ్యలో ఒక రైతు దారికి అడ్డంగా నిలబడ్డ పెద్దమనిషివంటి అతనిని ఎదుర్కోవలసివస్తే "ఏ భూస్వామి - వెధవ భూస్వామి - మూడు ప్రజా సూత్రాలను గూర్చి నాకు తెలియదా" అని రైతు కోపంగా అంటాడు చాంగ్ చుట్టుపక్కలనున్న గ్రామాల ప్రజలు కూరగాయాలు అమ్ముకోపటానికి పట్టణానికి వచ్చినప్పుడు, పోలీసులు వారిని నానా అగచాట్లు పెట్టేవారు. ఇప్పుడు రైతులకు ఒక ఆయుధం దొరికింది. అది మూడు ప్రజా సూత్రాలు. ఎప్పుడన్నా పోలీసువాడు కూరగాయలమ్ముకొంటున్న రైతులను కొట్టినా, తిట్టినా అతడు మూడు ప్రజాసూత్రాలను చెప్పటంద్వారా నోరు మూయిం చేస్తాడు ఒకసారి సియాంగ్‌టన్‌లో జిల్లా రైతుసంఘానికి, తాలూకా రైతుసంఘానికి తగాదా వచ్చింది. అప్పుడు తాలూకా రైతు సంఘాధ్యక్షుడు జిల్లా రైతుసంఘం ఉద్దేశ 'అసమాన సంధులు వ్యతిరేకించండి' అని ప్రకటించాడు. గ్రామీణ ప్రాంతాలలోనికి రాజకీయ హక్కులకొరకు పోరాటాన్ని విస్తృతపర్చడం కమ్యూనిస్టు పార్టీయొక్క రైతుసంఘం యొక్క ఘనతే. సాధారణ నినాదాలు, కార్టూన్‌లు, ఉపన్యాసాలు చాలా త్వరగా అసాధారణమైన మంచి ఫలితాలను కలిగించాయి. అవి రైతులపై ఎంతటి ప్రభావాన్ని కల్గించాయంటే ప్రతివారు కొంతకాలంపాటు రాజకీయ పాఠశాలలకు

హాజరయ్యారా అన్నంతగా వుంది గ్రామీణ ప్రాంతాలలో పనిచేస్తున్న కామ్రేడ్స్ ఇచ్చిన రిపోర్టులనుబట్టి మూడు గొప్ప ప్రజా ప్రదర్శనలు అనగా బ్రిటిషు వ్యతిరేక ప్రదర్శనలు, అక్టోబరు విప్లవ వార్షికోత్సవాలు, ఉత్తరదిక్కు విజయోత్సవాలు నడిపిన సందర్భంలో రాజకీయ ప్రచారం చాల విస్తృతంగా జరుపబడింది ఆ సందర్భాలలో ఎక్కడ రైతు సంఘాలుంటే అక్కడ రాజకీయ ప్రచారం చాలా విస్తృతంగా జరుప బడింది గ్రామీణప్రాంతమంతా మేల్కొల్పబడింది దానిఫలితం అత్యద్భుతం. ఇప్పటి నుండి మనం ప్రతిఅవకాశాన్ని ఉపయోగించుకొని ఆ నినాదాల సారాన్ని అభివృద్ధి చేసుకుంటూ ఆ నినాదాల అర్థాన్ని తెలియచెప్పాలి

## రైతుల నిషేధాలు

గ్రామీణ ప్రాంతాలలో కమ్యూనిస్టుపార్టీ నాయకత్వాన రైతుసంఘం అధికారాన్ని హస్తగతం చేసుకున్న తర్వాత రైతులు తమకు ఇష్టంలేని వాటిపై నిషేధాలు విధించటం మొదలెట్టారు వానిలో పూర్తిగా నిషేధించబడినవి మూడు. జూదం ఆటలు, జూదం వృత్తి, నల్లమందు త్రాగటం.

## జూదం ఆటలు

రైతుసంఘం బలంగా వున్నచోట మజాన్గ్, డొమినోస్, పేకాటలు పూర్తిగా నిషేధింపబడినాయి సియాంగ్ సియాంగ్‌లోని పదునాల్గవ జిల్లాలో రైతు సంఘం రెండు బకెట్ల మజాన్గ్ పెట్టెను తగలబెట్టింది గ్రామీణప్రాంతంలో ఈ ఆటలు ఆడేవారు ఒక్కరూ కనబడరు ఏవరైనా నిషేధాన్ని ధిక్కరించి ఆడితే వెంటనే అతనికి శిక్ష విధిస్తున్నారు.

## జూదపు వృత్తి

ఇదివరకు జూదపు ఆటగాళ్ళు జూదపు వృత్తిని అణచివేస్తున్నారు రైతు సంఘం బలంగా వున్నచోట జూదపు ఆటలతోబాటు ఇది కూడ మటుమాయమయింది.

## నల్లమందు త్రాగటం

ఇది పూర్తిగా నిషేధింపబడింది నల్లమందు గొట్టాలను తనకు అప్ప జెప్పమని రైతు సంఘం ఆదేశించటంతోనే ఒక్కరూ వ్యతిరేకించటానికి సాహ సించలేదు లిలింగ్‌లో ఒక దుర్మార్గుడు నల్లమందు గొట్టాలను యివ్వలేదు. వెంటనే అతనిని అరెస్టుచేసి గ్రామాలగుండా విన్యాసం చేయించారు నల్లమందు త్రాగేవాళ్ళ ఆయుధాలను తీసుకొని వారిని నిరాయుధులను చేయటం ఉత్తర దిక్కు సైన్యము వూపై-వు, సన్‌షున్-పాంగ్ సైన్యాలను నిరాయుధంచేయటంతో సరిపోల్చవచ్చును

విప్లవ సైన్యములోని కొంతమంది అధికారుల తండ్రులు "పూజ్యులు" నల్లమందు త్రాగటానికి ఎంత అలవాటు పడ్డారంటే అది లేకపోతే వారికిక జీవితమేలేదు వారంతా కూడా "ప్రభువుల"చే (రైతులను పెత్తందార్లు అట్లా ఎగతాళిగా పిలిచేవారు) నిరాయుధులు చేయబడ్డారు ఆ "ప్రభువులు" నల్లమందు పెంచటం, త్రాగడం నిషేధించటమే కాకుండా నల్లమందు రవాణానుకూడా నిషేధించారు క్వైచూ నుండి పెకింగ్, సియాంగ్ సియాంగ్, యూ. లిలింగు ద్వారా కియాంగుచి తీసుకువెళ్ళబడు తున్న నల్లమందునుకూడ మార్గమధ్యంలో ఆపి వానిని తగలబెట్టారు ఇది ప్రభుత్వ రాబడిని దెబ్బతీసింది. చివరికి రాష్ట్ర రైతుసంఘం ఉత్తరదిక్కులో సైనిక ఖర్చు దృష్ట్యా 'నల్లమందుపై నిషేధాన్ని తాత్కాలికంగా నిలుపుచేయవలసిందని' తమ ఆధీనములోనున్న రైతుసంఘాలకు ఆర్డర్లు పంపింది. ఇది అచ్చట రైతులలో కొంత అసంతృప్తిని కలిగించింది.

ఇవిగాక ఇంకా అనేకమైనవాటిని రైతుసంఘం నిషేధించటమో లేక వానిని పరిమితం చేయటమో చేసింది వానిలో క్రిందివి కొన్ని

## పుష్పపుడప్పు

### అనేక ప్రాంతాలలో నిషేధింపబడిన వినోదపు ఆట

## పల్లకీలు

అనేక జిల్లాలలో ప్రత్యేకంగా సియాంగు సియాంగులో పల్లకీలను బద్దలు కొట్టారు పల్లకీలలో కూర్చునేవారిపై అసహ్యంకొద్ది పల్లకీలను ఎప్పుడు బద్దలు కొడ్తమా అని రైతులు ఎదురుచూస్తుండేవారు కాని రైతుసంఘం అట్లా చేయటాన్ని నిషేధించింది "పల్లకీలను పగలకొడితే ధనవంతులకిక ఖర్చే వుండదు పల్లకీలను మోసేవారికిక పనివుండదు అది మనవాళ్ళకే దెబ్బగాదా" అని రైతు సంఘాధికార్లు రైతులకు నచ్చచెబుతారు రైతులు ఈ సమస్యపై ఆలోచించి మరో ఎత్తుగడ వన్నారు ధనవంతులకు శిక్షగా పల్లకీ మోయువారి కూలిపెంచారు

## సారా తయారు చేయటం - పంచదార శుద్ధిపర్చటం

సారా తయారు చేయటానికి, పంచదార శుద్ధిపర్చటానికి బియ్యాన్ని ఉప యోగించటం నిషేధింపబడింది దాంతో సారా తయారు చేయువారు, పంచదార శుద్ధి చేయువారు ఫిర్యాదు చేయుట మొదలుబెట్టారు పూతిన్‌పూ, హెంగ్‌షాన్‌లలో సారాను తయారు చేయటం నిషేధింపబడలేదు కాని సారా ఖరీదు చాలా తక్కువగా నిర్ణయించబడింది. సారా తయారీలో లాభం ఏమీ రాకపోవటంతో సారా తయారు చేయటం మానుకున్నారు.

# పందులు

పందులు ధాన్యాన్ని తినటం వలన ఒక కుటుంబం పెంచుకొనే పందులు పరిమితం చేయబడింది.

# కోళ్ళు, బాతులు

సియాంగ్ సియాంగ్‌లో కోళ్ళను, బాతులను పెంచటం నిషేధింపబడింది. కాని స్త్రీలు యీ నిషేధానికి అభ్యంతరం తెలుపుతున్నారు హెంగ్‌షాన్ జిల్లాలో యాంగ్సెటాంగ్ వద్ద మూడు కోళ్ళను వుంచుకొని వున్నారు. పూతిన్‌పూ వద్ద అయిదింటిని వుంచుకొని వున్నారు అనేక ప్రాంతాలలో బాతులను పెంచటం పూర్తిగా నిషేధింపబడింది ఎందుచేతనంటే బాతులు ధాన్యాన్ని తినటమే కాకుండా చేలనుకూడ పాడుచేస్తాయి కోళ్ళకంటె ఉపయోగం తక్కువ.

# విందులు

ఆడంబరపువిందులు సాధారణంగా నిషేధింపబడినవి షావ్‌షాన్,షియాంగ్ టన్‌లలో మూడు రకాల జంతుమాంసం (కోడి, చేప, పంది) మాత్రమే అతిధులకు వడ్డించాలని నిర్ణయించబడింది కలప చిగురు, సముద్రపుమొక్కలను వడ్డించటం నిషేధింపబడింది. హెంగ్‌షాన్‌లో ఎనిమిది వంటకాలకంటే ఒక్కటికూడ ఎక్కువ వడ్డించకూడదని తీర్మానింపబడింది లిలింగులోని తూర్పు మూడవ జిల్లాలో అయిదు వంటలే అనుమతించబడింది. ఉత్తర రెండవ జిల్లాలో మూడు మాంసపు వంటలు, మూడు కూరగాయ వంటలు మాత్రమే అనుమతించబడింది. పశ్చిమ మూడవ జిల్లాలో నూతన సంవత్సర విందులు నిషేధించబడినవి. సియాంగ్ సియాంగ్‌లో "స్పాంజికేకు" విందు ఆడంబరమైనదేమీ కాకపోయినా దానిపై నిషేధంవుంది సియాంగ్ సియాంగ్ రెండవ జిల్లాలో ఒక కుటుంబం కుమారుని వివాహ సందర్భంగా ఆ విందునిచ్చి నిషేధాన్ని ఉల్లంఘిస్తే ఇంట్లోకి వెళ్ళి విందు పాడుచేశారు. సియాంగ్ సియాంగ్‌లోని కియామో పట్టణంలో వారు తద్దినాలకు పళ్ళను మాత్రమే ఉపయోగించాలని నిర్ణయించారు.

# ఎద్దులు

ఇవి రైతులకు అమూల్యమైనవి. "పశువులను చంపినవాడు మరో జన్మలో పశువై పుడతాడు" అనేది మత సిద్ధాంతం అవటంతో లాగుడు ఎద్దులను ఎవరూ చంపకూడదు అధికారానికి రాకపూర్వం పశువులను చంపకుండా నిషేధించటానికి యీ మత నిషేధం తప్ప మరొకటిలేదు. రైతు సంఘం అధికారంలోకి వచ్చినప్పటినుండి తమ అధికారాన్ని పశువుల వరకు కూడా పెంచారు పట్టణాలలో వాటిని చంపటాన్ని నిషేధించారు సియాంగ్‌టన్ పట్టణంలోని ఆరు కబేళాలలో అయిదు

మూసివేయబడినాయి మిగిలింది జబ్బుపడిన, వికలాంగులయిన పశువుల మాంసాన్నే అమ్ముతూంది హెంగ్‌సాన్ జిల్లా అంతటా పశువులను చంపటం నిషేధింపబడింది కాలుజారి విరిగిన తన ఆవును చంపటానికి ముందు రైతు సంఘాన్ని సంప్రదించవలసిందే చూచౌ పట్టణపు చాంబర్ ఆఫ్ కామర్సు ఒక ఆవును అనవసరంగా చంపగా తమ అసమ్మతిని తెలియజెయ్యటానికి రైతులు పట్టణానికి వెళ్ళారు అప్పుడు ఆ చాంబర్సు ఆఫ్ కామర్సు వాళ్ళు ఫైను చెల్లించడమే కాకుండా క్షమాపణగా మందుగుండు సామాను ఎగురవేశారు

## దేశదిమ్మరితనం

లిలింగ్‌లో నూతన సంవత్సర శుభాకాంక్ష పాటలు పాడటం, స్థానిక దేవుళ్ళను కొలవటం, పాటలలోని కొన్ని చరణాలుకూడా నిషేధింపబడినవి అనేక ఇతర జిల్లాలలో వాటిని ఎవరూ కాపాడాలనుకోకపోవటంతో అవి నిషేధింపబడటంగాని లేక వాటంతట అవే మాయమయి పోవటంగాని జరిగింది ఇదివరకు రౌడీతనంగా వుండే 'అడుక్కునే మోతుబరులు' దేశదిమ్మరులు వుండేవారు వారంతా రైతుసంఘానికి లొంగక తప్పలేదు రైతుసంఘం అధికారానికి వచ్చిన తరువాత అప్పటివరకు షియాంగ్‌టన్‌లోని షౌషాన్‌వద్దనున్న ఇంద్ర దేవాలయాన్ని ఆశ్రయంగా చేసుకున్న భయంకరమైన దేశదిమ్మరులు ఆ దేవాలయాన్ని నెమ్మదిగా ఖాళీ చేశారు అదే జిల్లాలోని హూతి తాలూకాలోని రైతు సంఘం అటువంటి రౌడీలను ముగ్గురిని పట్టుకొని ఇటుకల బట్టీలకు మట్టి నెత్తించింది. నూతన సం॥ శుభాకాంక్షల వంటి పిచ్చి ఆచారాలను తీర్మానం ద్వారా నిషేధించింది పైన పేర్కొన్న వాటితోబాటు వివిధ ప్రాంతాలలో అనేక చిన్న చిన్న వాటిమీద కూడా నిషేధాలు విధించారు ఉదాహరణకు లిలింగ్‌లో అంటుజాడ్యపు దేవుని గౌరవార్థం పండుగ ఉత్సవాలు జరపటం, దేవుళ్ళకు సమర్పించటానికి పండ్లు ఫలాలు కొనడం, స్పిరిట్స్ పండుగప్పుడు కాగితాలు, బట్టలు తగులబెట్టటం, నూతన సంవత్సరంలో మంచి అదృష్టం కలకాలి అనే పోస్టర్లు అతికించటం వంటి వాటిని నిషేధించారు షియాంగ్ షియాంగ్‌లోని కుషిలోక్ సిటి గొట్టాలను త్రాగడాన్ని నిషేధించారు. రెండవ జిల్లాలో మందుగుండు సామాను కాల్చటం, చిన్నగుళ్ళ తుపాకులను కాల్చటం నిషేధింపబడింది మందుగుండు సామాను కాల్చిన వారిపై 1 20 డాలర్లు ఫైను విధించబడుతూంది తుపాకివి కాల్చిన వారిపై 2 40 డాలర్లు ఫైను విధించబడుతూంది 7 వ, 20వ జిల్లాలోని టాయి పద్ధతిలోగాని, బౌద్ధమత పద్ధతిలోగాని మరణించిన వారికి కర్మలు జరపటం నిషేధింపబడింది. 18 వ జిల్లాలో చనిపోయినవారి అంత్యక్రియలు జరిగేటప్పుడు దానాలివ్వటం నిషేధింపబడింది ఇటువంటివి అనేకం చేయబడ్డాయి సాధారణంగా ఇవన్ని రైతుల నిషేధాలు అని పిలువబడుతున్నాయి.

ఈ నిషేధాలు రెండు విధాల గొప్ప ప్రాముఖ్యతను కలిగివున్నాయి. ఒకటి జూదపు ఆటలు, జూదపు వృత్తి, నల్లమందు త్రాగటంవంటి సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా జరిపిన తిరుగుబాటును యివి తెలియజేస్తాయి భూస్వామ్యవర్గ లంచగొండి పరిపాలనతో యివి వచ్చాయి. భూస్వామ్యవర్గాల అధికారం పోవటంతో యివి కూడా తుడిచిపెట్టుకు పోయాయి రెండోదేమంటే ధాన్యం రవాణాపై నిషేధం పట్టణ వ్యాపారుల దోపిడీనుండి రైతులు తమ్ముతాము రక్షించుకోవటానికి యిదోమార్గం. ఉదాహరణకు పారిశ్రామిక వస్తువుల ధరలు అతిగాను, వ్యవసాయక వస్తువుల ధరలు చాలా తక్కువగాను వుండటం చేత వ్యాపారుల నిర్దాక్షిణ్యమైన దోపిడీకి రైతులు నిరుపేదలైనారు తమను రక్షించుకోటానికి పొదుపు అలవాటుచేసుకోవటం అవసరం. తమ జీవనానికి సరిపడినంత ధాన్యం తమవద్ద లేనందున వారు బజారులో ధాన్యం కొనుక్కోవాలి బజారులో ధరలు పెరిగిపోకుండా అరికట్టేందుకే రైతులుతమప్రాంతం నుండి వేరే ప్రాంతానికి ధాన్యం రవాణాను నిషేధించారు. ఈ నిషేధాలన్నీ రైతుల పేదరికంవలన, గ్రామానికి, పట్టణానికి మధ్యగల వైరుధ్యంవలన వచ్చినవే అంతేగాని పట్టణానికి, గ్రామానికి మధ్య వ్యాపారాన్ని పారిశ్రామిక వస్తువులను తిరస్కరించి ఈనాటి సంస్కృతికన్నా పూర్వకాలపు సంస్కృతిమిన్న అనే ప్రతిఘాత సిద్ధాంతాన్ని వారు అచరించడంలేదు. ఆర్థికంగా తమనుతాము రక్షించుకోటానికి వాడకందార్లందరు కలిసి ఒకేసారి కొంటానికి వీలుగా కో-ఆపరేటివ్‌లను స్థాపించాలి. అదేకాకుండా రైతుసంఘాలు పరపతి సహకార సంఘాలను ఏర్పరచుకోవటానికి వీలుగా రైతు సంఘాలకు ప్రభుత్వం సహాయం చేయాలి. దాంతో ధాన్యం రవాణాపైన, పారిశ్రామిక వస్తువుల ప్రవేశంపైన విధించిన నిషేధాల అవసరం తీరిపోతుంది.

## దొంగతనాన్ని రూపుమాపటం

దొంగతనాన్ని తొలగించటానికి ఈనాడు రైతుసంఘం చూపుతున్నంత ధైర్యము యూటాన్‌గు, వెన్‌పూ కాలంనుండి మంచూ ప్రభువులు,రిపబ్లిక్ అధ్యక్షుల వరకు ఎవరూ చూపించలేదనే అనుకుంటా. రైతుసంఘం బలంగా వున్నచోట ఎటువంటి దొంగతనాలు లేవు కొన్ని ప్రాంతాలలో కూరగాయలు ఎత్తుకుపోయే చిన్న చిన్న దొంగతనాలు కూడా జరగటంలేదు మిగతాచోట్ల చిన్న దొంగతనాలు కొన్ని జరుగుతున్నాయి నేను పర్యటించిన జిల్లాల్లో ఇదివరకు దొంగలతో నిండివున్న ప్రాంతాల్లోకూడా దొంగతనాల ఛాయలులేవు కారణాలేమనగా, ఒకటి రైతుసంఘ సభ్యులు కొండల్లోను, లోయల్లోను అంతటా వున్నారు. ఒక్కరు గనుక అపాయాన్ని సూచిస్తూ ఒక్క అరుపు అరిస్తే వందలమంది బరిశలతో, కొరడాలతో వచ్చి వాళ్ళ పని పడతారు అప్పుడు దొంగలకు దాక్కోటానికి కూడా చోటు దొరకదు.

రెండోది రైతు ఉద్యమం ఆవిర్భవించినప్పటినుండి ధాన్యం ధర తగ్గింది. క్రితపు వసంతఋతువులలో ఒక పికల్ ఖరీదు 6 డాలర్లు వుంది. కాని చలికాలం

తరువాత దాని ధర రెండు డాలర్లకు పడిపోయింది ఇదివరకటికంటే ఇప్పుడు ఆహార సమస్య తీవ్రత తగ్గింది

మూడోది రహస్య సమాజాల్లోని సభ్యులు ఇప్పుడు రైతుసంఘంలో జేరారు ఇక్కడ వారు తమ ఈతిబాధలను చెప్పుకొని బహిరంగంగానే వీరుడుగా పనిచేయవచ్చు "పర్వతము" "హల్" "గుడి" "నది" అను పేరులతో రహస్య సంఘాల అవసరమ్మిప్పుడేమీలేదు భూస్వాముల,పెత్తందార్ల పందులను, గొర్రెలను చంపటం వారిపై ఎక్కువ లెవీలను, శిక్షలను విధించటంతో ఇదివరకు తమను అణచిన వారిపై గల కోపం తీర్చుకోవటానికి అవకాశం దొరికింది

నాల్గోది అనేకమందిని సైన్యంలోకి రిక్రూట్ చేసుకోవటంతో ఇదివరకు రౌడీలుగా వున్నవారు దానిలో చేరిపోయారు

అట్లా రైతు ఉద్యమం ఆవిర్భవించటంతో దొంగతనాలు పోయాయి. ఈ విషయంలో పెద్దమనుష్యులు, ధనవంతులు కూడా రైతుసంఘంతో ఏకీభవిస్తారు. దీన్నిగూర్చి వాళ్ళ అభిప్రాయం ఏమంటే రైతుసంఘమూ - దానిలో కొన్ని మంచి గుణాలు కూడా వున్నాయనే చెప్పాలి.

రైతుసంఘం జూదపు ఆటలను, జూదపు వృత్తిని, నల్లమందు త్రాగటాన్ని నిషేధించటంలోను, దొంగతనాన్ని నిర్మూలించటంలోను సాధారణ ప్రజల అభిమానాన్ని పొందింది

## విపరీత లెవీలను నిషేధించుట

దేశం అంతా ఏకం కానందువల్ల సామ్రాజ్యవాదుల, యుద్ధప్రభువుల అధికారం తొలగింపబడనందువల్ల రైతులపై నున్న భారమైన ప్రభుత్వ పన్నులను, లెవీలను తొలగించటం అసాధ్యం మరుగువర్చకుండా పైకి చెప్పాలంటే విప్లవ సైన్యం యొక్క సైనిక ఖర్చు భరించవలసి వుంటుంది అప్పటికి భూస్వాములు, పెత్తందారులు పోయి రైతు ఉద్యమం ఆవిర్భవించడంతో గ్రామీణపాలనలో భూస్వాములు, పెత్తందార్లు రైతులపై విధించిన విపరీత లెవీలు, ఎకరపు లెవీలవంటివి పూర్తిగా లేకుండా చేయడమో లేక తగ్గించడమో జరిగింది దాన్నికూడ రైతు సంఘం సాధించిన వాటిల్లో ఒకటిగా లెక్కగట్టవలసిందే

## సాంస్కృతిక ఉద్యమం

చైనాలోని సంస్కృతిని రైతులు చెమటోడ్చి సృష్టించినప్పటికీ దాన్ని అనుభవించటానికి వారికేమీ మార్గం లేదు అది భూస్వాముల సొత్తయిపోయింది. చైనాలో 90 శాతం మందికి సంస్కృతిగాని, విద్యగాని లేదు వారిలో ఎక్కువ భాగం రైతులే.

గ్రామీణ ప్రాంతంలో భూస్వాముల అధికారం పోవడంతో రైతుల సాంస్కృతిక ఉద్యమం ప్రారంభమైంది. ఇప్పటివరకు స్కూళ్ళుఅంటేనే అసహ్యించుకొనేవాళ్ళు యిప్పుడు చాలా ఉత్సాహంగా రాత్రి స్కూళ్ళను నడుపుతున్నారు 'విదేశీ స్టైయిల్ స్కూళ్ళు' అంటే రైతుల్లో మంచి అభిప్రాయం లేదు. నేను చదువుకొనే రోజుల్లో నా స్వగ్రామానికి తిరిగి వచ్చినపుడు 'విదేశ స్టైయిల్ స్కూళ్ళ' యెడల రైతుల విముఖత చూపుతూవుంటే నేను వాటియెడల అనుకూలంగా వుండేవాణ్ణి. కమ్యూనిస్టునై మార్క్సిస్టు దృక్పధాన్ని స్వీకరించి 1925లో ఆరు మాసాలు గ్రామీణ ప్రాంతంలో వున్న తర్వాత నా అభిప్రాయం తప్పని, రైతుల అభిప్రాయమే సరయిందని గుర్తించా. గ్రామీణ ప్రాథమిక స్కూళ్ళలో ఉపయోగించే బోధనా పరికరాలన్నీ పట్నం విషయాలకు సంబంధించినవే గాని గ్రామీణప్రాంత అవసరాలకు సరిపడినవి కాదు. దాంతో పాటు ప్రాథమిక పాఠశాలల్లోని టీచర్లు రైతులయెడ దురుసుగా ప్రవర్తించేవారు. అందుచేత రానురాను వారికి టీచర్లయెడ అయిష్టత పెరిగింది. దాంతో రైతులు నవీన పాఠశాలలకు బదులు పాతరకపు పాఠశాలను "విదేశీ పాఠాలకు" బదులు వారు ఏలు స్తున్నట్లు చైనా పాఠాలు కోరారు. అలాగే ప్రాథమిక పాఠశాలలలోని టీచరకు బదులు పాతరకపు స్కూలు టీచర్లయెడ వారు మక్కువ చూపారు. ఇప్పుడు రైతులే పాఠశాలలనబడే రాత్రి పాఠశాలలను నడుపుతున్నారు. ఇప్పటికి అనేక పాఠశాలలను తెరిచారు. మిగతా వాటిని ఏర్పరుస్తున్నారు. ప్రతి తాలూకాకు ఇప్పుడు ఒక స్కూలు వుంది. అటువంటి పాఠశాలలు ఏర్పర్చటానికి రైతులు చాలా ఉత్సాహంగా వున్నారు. అటువంటి వాటినే వారు తమవిగా ఎంచుకుంటున్నారు. రాత్రి పాఠశాలలను నడవడానికి కావలసిన సొమ్ము "మూఢాచారాల నుండి వచ్చిన ప్రభుత్వ ఆదాయం", పూర్వ దేవాలయం ఆదాయాలు మొదలగు ఆదాయాలు లేక నిరుపయోగంగా వున్న ప్రభుత్వ ఆస్తులనుండి ఉపయోగిస్తున్నారు. ఈ ప్రభుత్వ ఆదాయాలను జిల్లా విద్యాశాఖ ప్రాథమిక పాఠశాలలు అవగా రైతుల అవసరాలకు సరిపోని "విదేశీరకపు పాఠశాల"లు ఏర్పరచటానికి ఉపయోగించాలని వుంది. మరోవైపు రైతులు రైతుల పాఠశాలలు ఏర్పరచటానికి ఉపయోగించాలని అన్నారు. ఈ తగాదావలన కొన్ని చోట్ల అదాయమంతా రైతులకే వెళ్ళినప్పటికి మరి కొన్ని చోట్ల పై తగాదాలవలన ఇద్దరూ కొంత కొంత పంచుకోవలసి వచ్చింది. రైతు ఉద్యమాభివృద్ధితో రైతుల సాంస్కృతిక స్థాయి పెరిగింది మరి కొన్నాళ్ళలో రాష్ట్రమంతటా గ్రామీణ ప్రాంతాలలో వేలకువేల పాఠశాలలు వెలుస్తాయి. అది మేధావులు 'విద్యావేత్తలు' అనబడేవారు గొడవచేస్తున్న పాప్యులర్ విద్యకు పూర్తి భిన్నంగా వుంటుంది.

## సహకారోద్యమం

రైతులకు అవసరంగా కావలసిన సహకార సంఘాలు (వినిమయదారుల వ్యాపార, రుణసౌకర్య, సహకార సంఘాలు). ప్రత్యేకంగా వస్తువులను కొంటున్న

ప్పుడు వ్యాపారులు దోపిడీ చేయబడుతూ, తమ ధాన్యాన్ని అమ్ముతున్నప్పుడు బేరాలలో చాలా తక్కువ గిట్టుతూ, డబ్బుకిగాని ధాన్యానికిగాని అప్పుకెళ్ళినప్పుడు వడ్డీలవాళ్ళ దోపిడీకి గురిఅవుతూ వున్న రైతులు యీ మూడు సమస్యలకు వెంటనే పరిష్కారాన్ని కోరుతున్నారు క్రితం శీతాకాలంలో యాంగుట్సి పీఠభూమిలో పోరాటం జరుపుతున్నప్పుడు వ్యాపార మార్గం తెంపివేయబడటంతో హూనాన్‌లో ఉప్పు ధర పెరిగింది అప్పుడే అనేకమంది రైతులు కలిసి ఉప్పు కొంటానికి సహకార సంఘాలను ఏర్పరచారు భూస్వాములు అప్పు ఇవ్వటం మానివేస్తే వివిధ ప్రాంతాలలోని రైతులు అప్పులకొరకు ఋణ సౌకర్య ఏజన్సీలను ఏర్పరచటానికి ప్రయత్నించారు. వీనిలో ప్రధాన సమస్య సరియైన నియమాలు లేకపోవడమే వివిధ ప్రాంతాలలో రైతులు నిర్మించిన కో ఆపరేటివ్‌లు సహకార సూత్రాలకు అనువుగా వుండకపోవటంతో రైతులలో పనిచేస్తున్న కామ్రేడ్సు "సహకార సంఘాల నియమాల" గూర్చి తెలపవలసిందిగా పదే పదే వ్రాస్తున్నారు సరియైన సలహా యిచ్చేవాళ్ళుంటే రైతు సంఘ విస్తృతితోబాటు సహకారోద్యమముకూడ ప్రతిచోట అభివృద్ధి చెందుతుంది.

## రోడ్లు, చెరువుకట్టల నిర్మాణం

రైతుసంఘం సాధించిన వాటిల్లో ఇదికూడ ఒకటి రైతుసంఘం రాకపూర్వం గ్రామీణ ప్రాంతాల్లోని రోడ్లు చాలా అసహ్యంగా వుండేవి డబ్బు లేకుండా రోడ్లు బాగుచేయటం వీలుకాదు ధనవంతులు డబ్బు యివ్వటానికి యిష్టపడకపోవటంతో రోడ్లు పాడైపోతున్నా చూస్తూ వూరుకోవాల్సిందే ఏ చిన్న మరమ్మత్తు చేయించినా ధర్మం చేయటంగానే ఎంచబడేది. "పరో ప్రపంచంలో లాభము పొందాలనుకొన్నవాళ్ళ" నుండి కొద్ది మొత్తాన్ని పేకరించి చిన్నరోడ్లు కొన్ని నిర్మించారు రైతుసంఘం వచ్చినప్పటినుండి రోడ్డు అవసరాల దృష్ట్యా రోడ్డు పొడవు ఎంతెంత వుండాలో – వెడల్పు ఎన్నేసి అడుగులుండాలో నిర్ణయిస్తూ ఆర్డరులు జారీచేసింది దాంతోపాటు వీధిలో నివసిస్తున్న భూస్వాములుపై రోడ్డులో కొంత భాగాన్ని బాగుచేసే బాధ్యత పెట్టింది ఒకసారి ఆర్డరు జారీచేసిన తర్వాత దాన్ని కాదనగల వారెవరు. కొద్ది కాలంలోనే అనేక మంచిరోడ్లు ఏర్పడ్డాయి ఇదేమి దానాధర్మంగా చేసింది కాదు బలాత్కారంగా చేయించిన దాని ఫలితమే కాస్తంత బలవంతం చేయటం న్యాయమే.

చెరువుకట్టలు పోయించడంలోనూ ఇదేవిధంగా జరిగింది దయాదాక్షిణ్యం లేని భూస్వాములు కౌల్దారులనుండి ప్రతిదీ రాబట్టడానికి ప్రయత్నించేవారు చెరువుకట్టలు బాగుచేయించడానికి మాత్రం కొన్ని పైసలు పోతాయే అని ఏడుస్తూ చెరువులు ఎండిపోనిస్తారు కౌల్దార్లను వస్తులు పెడతారు కౌలురాబట్టుకోటంతప్ప వారికి పట్టిందేమీ లేదు.ఇప్పుడైతే రైతుసంఘంవుంది వెరపులేకుండా చెరువుకట్టలుపోయించమని ఆర్డర్లు

జారీచేయవచ్చును ఇది చేయించకపోతే రైతుసంఘం సభ్యులు 'సరే రిపేర్లు చేయించక పోతే దానిబదులు ఒక్కొక్కనివానికి దినానికి శేరు చొప్పున ధాన్యం ఇవ్వవచ్చును అని నెమ్మదిగా భూస్వాములకుచెప్తారు ఆ బేరం వారికి నష్టం అని కనిపెట్టి వెంటనే మరమ్మతులు చేయించటానికి పూనుకొంటారు దీనిమూలాన పాడైపోయిన చెరువు కట్టలు అనేకం బాగుపడ్డాయి

పైనచెప్పిన పదునాల్గు మంచిపనులుకూడ రైతుసంఘ నాయకత్వాన రైతులు సాధించినవే ఏ భావంతో యివి చేయబడినవో దానిని వాటియొక్క విప్లవాత్మక ప్రాముఖ్యతను గుర్తుంచుకొని మరోసారి ఆలోచించి వీటిలో ఏది చెడో చెప్పమని అడుగుతున్నా ? భూస్వాములు, పెత్తందారులు మాత్రమే ఇవి చెడ్డవని అంటారు ఆశ్చర్యకరమైన విషయమేమంటే చాంగు కై షేక్, చాంగు చింగు, చియాంగు మరియితరులు హునాన్‌లోని రైతుల కార్యకలాపాలు నిరసించవలసినవని అభిప్రాయ పడుతున్నట్లు నాన్ చాంగునుండి వార్త పంపబడింది చాంగ్ కై షేక్, చాంగు చింగుల అభిప్రాయాన్నే హునాన్‌లోని మితవాద వర్గాల నాయకులు లయో, యుచి, మరికొందరు కలిగివున్నారు 'ఇది అరుణామయ మగుటయే' అని వాళ్లు అంటున్నారు. ఈ కాస్తంత అరుణామయము గాకుండా జాతీయ విప్లవము ఎక్కడ వుంటుంది ప్రతి రోజు జనసమూహాన్ని మేల్కొల్పాలంటూ సరిగ్గా ప్రజలు మేల్కొనిననాడు బెదిరి పోతే దానికి భూతాలయెడ 'షే' దేవుని ప్రేమకుగల తేడాయేమిటి ?

*మార్చి 1927*

# రైతుసమస్యపై పార్టీ ఇచ్చిన మూడు ప్రధాన మూల నినాదాలు

## యాన్స్కీకి కామ్రేడ్ స్టాలిన్ సమాధానం

నీ ఉత్తరం నాకు సకాలంలో అందినది. సమాధానం వ్రాయటంలో కొంత ఆలస్యం జరిగినందుకు క్షమించాలి.

1 "ప్రతి విప్లవం యొక్క ప్రధాన సమస్య రాజ్యాధికార సమస్యే" అని కామ్రేడ్ లెనిన్ చెప్పారు "ఏ వర్గం చేతిలో లేక ఏ వర్గాల చేతిలో అధికారం కేంద్రీకరించబడివుంది, ఏ వర్గాన్ని లేక ఏ వర్గాలను అధికారాన్నుండి కూలద్రోయాలి, ఏ వర్గం లేక ఏ వర్గాలు అధికారాన్ని చేపట్టాలి: ప్రతి విప్లవం యొక్క ప్రధాన సమస్య యిదే "

విప్లవం యొక్క ఒకానొక ప్రత్యేకదశకు చెందిన కాలమంతటికీ వర్తించే వ్యూహాత్మక నినాదాలను పార్టీ యిస్తుంది అయితే లెనిన్ ప్రవచించిన పై సూత్రీకరణను ఆధారం చేసుకొని పరిపూర్ణంగా అవగాహన చేసుకొనకపోతే ఆ నినాదాలను ప్రాథమిక నినాదాలని పిలవడం సరికాదు.

వర్గ శక్తులను గూర్చి మార్క్సిస్టు పరిశీలనపై ఆధారపడి యిచ్చిన నినాదాలు మాత్రమే సరియైన ప్రాథమిక మూల నినాదాలుగా పరిగణించబడతాయి వర్గ పోరాటరంగంలో విప్లవ శక్తుల్ని క్రమబద్ధంగా సమీకరించగలిగినప్పుడే, విప్లవ విజయం-

కోసం ప్రజల్ని సమాయత్తం చేయగలిగినప్పుడే, నూతన వర్గం అధికారం లాక్కొన టానికి రంగం మీదకు ప్రజల్ని తేగలిగినప్పుడే అవి సరియైన నినాదాలవుతాయి. ఈ కర్తవ్య నిర్వహణకు అవసరమైన అత్యధిక సంఖ్యాక ప్రజల్ని ఒక పెద్ద శక్తివంత మైన సైన్యంగా తయారుచేసేందుకు పార్టీకి తోడ్పడినపుడే ఆ నినాదాలు సరియైన నినాదాలవుతాయి

విప్లవం యొక్క ఏ ప్రత్యేక దశలోనైనా అపజయాలు, తిరోగమనాలూ సంభవించవచ్చు. తప్పిదాలు, ఎత్తుగడలలో పొరపాట్లూ జరిగివుండవచ్చు అంత మాత్రంచేత వ్యూహాత్మక ప్రాధమిక మూల నినాదం తప్పు అని నిర్ధారించటానికి వీలులేదు ఉదాహరణకు మన విప్లవం యొక్క మొదటి దశలో జారు చక్రవర్తికి, భూస్వాములకు వ్యతిరేకంగా బూర్జువా ప్రజాస్వామ్య విప్లవ విజయం కొరకు "బూర్జువా వర్గాన్ని తటస్థం చేయాలి. రైతాంగాన్ని మొత్తంగా కలుపుకురావాలి" అన్న నినాదాన్నిచ్చాము. 1905 విప్లవం అపజయం పొందినప్పటికి యీ నినాదం పూర్తిగా సరియైనదే

అందుచేత పార్టీ యిచ్చిన ఒక ప్రాధమిక మూల నినాదాన్ని ఒక విప్లవం యొక్క ఒకానొక దశలో వచ్చిన జయాపజయాలతో గందరగోళ పరచటానికి వీలు లేదు.

విప్లవం సాగుతున్న క్రమంలో పార్టీ యిచ్చిన ప్రాధమిక మూల నినాదాన్నందుకొని పాత వర్గము లేక వర్గాలయొక్క అధికారం కూలద్రోయబడవచ్చు కాని అదే సమయంలో ఆ నినాదంలో యిమిడివున్న అనేక ముఖ్యమైన విప్లవ కోర్కెలు సాధించబడకపోవచ్చు లేక ఈ కోర్కెల సాధన ఒక కాలమంతటిలోను సాధించి వుండవచ్చు అలాకాక వాటి పరిపూర్తి సాధనకు మరొక కొత్త విప్లవమే అవసరం కావచ్చు. అంతమాత్రంచేత పార్టీ యిచ్చిన ప్రాధమిక మూలనినాదం తప్పు అని అనగలమా ? లేదు ఉదాహరణకు 1917 ఫిబ్రవరి విప్లవం జారు చక్రవర్తిని, భూస్వాములనూ కూలద్రోసింది కాని భూస్వాముల భూమిని స్వాధీనం చేసుకోలేక పోయింది. అంతమాత్రంచేత విప్లవం యొక్క మొదటి దశకు చెందిన ప్రాధమిక మూల నినాదం తప్పు అని అర్థంకాదు.

మరొక ఉదాహరణ - అక్టోబరు విప్లవం బూర్జువా వర్గాన్ని కూలద్రోసి శ్రామిక వర్గానికి అధికారం సంక్రమింపచేసింది. కాని బూర్జువా విప్లవాన్ని వెనువెంటనే పూర్తిచేయడానికి గాని, గ్రామీణ ప్రాంతంలో కులక్కులను వెనువెంటనే వేరుచేయడం గాని పరిపూర్తిగా చేయలేకపోయింది. ఈ పని ప్రత్యేకంగా

కొంత వ్యవధిలో కాలక్రమేణా జరిగింది అంతమాత్రంచేత మన పార్టీ విప్లవం యొక్క రెండవ దశకు సంబంధించి యిచ్చిన "పట్టణ-గ్రామీణ ప్రాంతాల్లో పెట్టుబడి దారీ విధానానికి వ్యతిరేకంగా కార్మిక వర్గం అధికారంకోసం పేద రైతుల్ని కలుపుకు రావాలి. మధ్యతరగతి రైతుల్ని తటస్థం చేయాలి" అన్న మూల వినాదం తప్పని ఎంతమాత్రం అర్థం కాదు

అందుచేతనే పార్టీ యిచ్చిన మూలవినాద సమన్వయ ఆ వినాదం నుండి ఉద్భవించిన కోర్కెల సాధనకై సాగిన కాలమూ, రూపాల సమన్వయతో గందరగోళ పరచడానికి వీలులేదు

అందుచేత పార్టీ యిచ్చిన వ్యూహానికి సంబంధించిన వినాదాలను విప్లవం యొక్క ఒకానొక దశలో వచ్చిన జయాపజయాలతో గానీ, ఆ వినాదాల నుండి ఉద్భవించిన కోర్కెల సాధనకై పట్టిన కాలమూ, రూపాలతో గాని ముడిపెట్టి అంచనా కట్టడానికి వీలులేదు వ్యూహానికి సంబంధించిన వినాదాలను వర్గ శక్తులను గూర్చిన మార్క్సిస్టు పరిశీలన ప్రాతిపదికమీదనూ, విప్లవ విజయంకోసం వర్గపోరాట రంగం మీదకు వచ్చిన విప్లవ శక్తుల సరియైన స్థాయిమీదనూ, నూతన వర్గం చేతుల్లోకి వచ్చిన అధికార కేంద్రీకరణమీదనూ ఆధారపడి మాత్రమే అంచనా కట్టాల్సివుంది.

ఇంత ముఖ్యమైన విషయాన్ని ఉపేక్షించడం వల్లగానీ లేక అర్థం చేసుకో లేకపోవడం వల్లగానీ నీవీ పొరపాటు అవగాహనకు గురి అవుతున్నావు.

2 నీ ఉత్తరంలో యీక్రింది విధంగా వ్రాశావు

"మనం అక్టోబరు విప్లవం వరకూ మాత్రమే రైతాంగం మొత్తంతో మైత్రి నెరపాము అని నొక్కి చెప్పడం సరియైనదేనా ? కాదు. అలా చెప్పకూడదు. "రైతాంగం మొత్తంతో మైత్రి" అన్న మన వినాదం అక్టోబరుకు ముందూ, అక్టోబరు విప్లవ కాలంలో, అక్టోబరు తర్వాత మొదటి దశలో కూడ బూర్జువా విప్లవాన్ని పూర్తిచేయడంలో రైతాంగం మొత్తానికి ప్రయోజనమున్నది కాబట్టి అలాచేశాము".

పై విధంగా నీ ఉత్తరంలో వ్రాసిన దాన్నిబట్టి చూస్తే 1905 నుంచి 1917 ఫిబ్రవరి వరకు సాగిన విప్లవంయొక్క మొదటి దశలో "జారుయొక్క, భూస్వాముల యొక్క అధికారాన్ని కూలద్రోసి కార్మిక-కర్షక నియంతృత్వాన్ని స్థాపించాలి" అన్న మన పార్టీ వ్యూహాత్మక నినాదంగా యిచ్చిన కర్తవ్యానికీ, 1917 ఫిబ్రవరి మొదలు అక్టోబరు వరకు విప్లవంయొక్క రెండవ దశలో కర్తవ్యంగా యిచ్చిన

బూర్జువావర్గాన్ని అధికారంనుండి కూలద్రోసి కార్మికవర్గ నియంతృత్వం స్థాపించాలి" అన్న నినాదానికి ఏమీ తేడాలేదనే నిర్ణయానికి రావాలి.

దీని అర్థం ఏమిటి? బూర్జువా ప్రజాస్వామిక విప్లవానికీ, కార్మిక వర్గ సోషలిస్టు విప్లవానికీగల ప్రాథమిక తేడానే నీవు గుర్తించడంలేదన్నమాట ఈ పొరపాటు అభిప్రాయం నీలో ఎందుకు వచ్చిందీ అంటే ఒక వ్యూహాత్మక నినాదంలో వున్న సారాంశం విప్లవంయొక్క ఒకానొక ప్రత్యేకదశలో ఏ వర్గం కూలద్రోయబడి ఏ వర్గం చేతుల్లోకి అధికారం వస్తోంది అన్న సాధారణ సత్యాన్ని అర్థం చేసుకొనడానికి నిరాకరించడంవల్లనే. అందుచేత యీ విషయంలో నీవు పూర్తిగాపొరబడ్డావని స్పష్టంగా రుజువవుతోంది

అక్టోబరు విప్లవకాలంలోను, ఆటు తర్వాత కూడా "రైతాంగమంతటితోను మైత్రి" అన్న నినాదాన్ని మనమిచ్చినట్లూ, బూర్జువా విప్లవాన్ని పరిపూర్తిచేయడంలో రైతాంగమంతటి యొక్క ప్రయోజనమున్నదని పార్టీ ఉద్దేశమైనట్లు నీవు చిత్రిస్తున్నావు అయితే అసలు అక్టోబరు తిరుగుబాటు, అక్టోబరు విప్లవం బూర్జువా విప్లవం యొక్క పరిపూర్తికే పరిమితమైనవని నీకెవరు చెప్పారు? ఇదే మన ప్రధానకర్తవ్య మన్న అభిప్రాయం నీకెక్కడినుంచి వచ్చింది? బూర్జువా వర్గంయొక్క అధికారాన్ని కూలద్రోసి కార్మికవర్గం యొక్క నియంతృత్వాధికారాన్ని స్థాపించడం బూర్జువా విప్లవంయొక్క చట్ట హద్దుల్లోనే సాధ్యమవుతుందని ఎలా అనుకున్నావు? బూర్జువా విప్లవ హద్దుల్ని దాటినపుడు మాత్రమే కార్మికవర్గ నియంతృత్వం సాధ్యమన్న విషయము అర్థంకాని విషయమా?

రైతుల్లో ఒక భాగమైన కులక్కులు కూడా బూర్జువావర్గంయొక్క అధికారాన్ని కూలద్రోసి కార్మికవర్గానికి అధికారం దఖలు పరచటానికి సుముఖులుగా వుంటారని ఎలా చెప్పగలవు?

భూమిని జాతీయం చేయాలన్న డిక్రీ (శాసనం), భూమిపై స్వంత ఆస్తి హక్కును రద్దుచేయడం, భూమిపై గల క్రయవిక్రయ హక్కును తొలగించడం మొదలగు చర్యలన్నీ అవి సోషలిస్టు శాసనాలు కాకపోయినా కులక్కులకు వ్యతిరేకంగా జరిగే పోరాటాల ద్వారానే వాటిని మనం అమలుజరప గలుగుతున్నామనీ, వారితో మైత్రీ పూర్వకంగా కాదనీ నీవు సమర్థించగలవా?

రైతుల్లో కులక్కులు ఒక భాగమైనప్పటికీ మిల్లుల్నీ, ఫ్యాక్టరీలను, రైల్వేలనూ, బ్యాంకుల్నీ స్వాధీనం చేసుకోవడానికి సోషలిస్టు ప్రభుత్వం శాసనాలు

చేస్తుంటే వాటిని కులక్కులు ఆమోదిస్తారని చెప్పగలమా? సామ్రాజ్య వాద యుద్ధాన్ని అంతర్యుద్ధంగా మార్చండి అన్న కార్మికవర్గ నినాదాన్ని కులక్కులు అంగీకరించగలరా?

అక్టోబరు విప్లవంలో వున్న ప్రధానాంశం పై చర్యలుకావనీ, బూర్జువా వర్గాన్ని కూలద్రోసి కార్మికవర్గ నియంతృత్వం స్థాపించడంకాదనీ, బూర్జువా విప్లవాన్ని పూర్తిచేయడం మాత్రమేననీ ఎలా చెప్పగలవు?

అక్టోబరు విప్లవంయొక్క ప్రధాన కర్తవ్యాలలో ఒకటి బూర్జువా విప్లవాన్ని పూర్తిచేయడమన్నది నిజమే అక్టోబరు విప్లవం లేకుండా అది పూర్తికాదు అన్నదికూడా నిజమే అలాగే బూర్జువా విప్లవం పూర్తికావడం ద్వారానే అక్టోబరు విప్లవ ఫలితాలను సంఘటితం చేసుకోగల్గాము అన్న విషయం కూడా యదార్థమే అక్టోబరు విప్లవం బూర్జువా విప్లవాన్ని పూర్తిచేయగల్గినందువల్ల రైతులందరి సానుభూతినీ అది పొంది తీరిందికూడా అదంతా కాదనడానికి వీలులేదు అయితే యీ కారణాలవల్ల బూర్జువా విప్లవ పరిపూర్తి అక్టోబరు విప్లవకార్యక్రమంలో ఉద్భవించిన ఫలితం మాత్రమే కాదనీ, అక్టోబరు విప్లవంయొక్క సారాంశమూ లేక ప్రధాన ఆశయమూ అదేననీ చెప్పగలమా? నీ దృష్టి ప్రకారం అక్టోబరు విప్లవంయొక్క ప్రధానాశయమైన బూర్జువాఅధికారాన్ని కూలద్రోసి కార్మికవర్గనియంతృత్వాన్ని స్థాపించుట, సామ్రాజ్యవాద యుద్ధాన్ని అంతర్యుద్ధంగా మార్చుట, పెట్టుబడిదార్ల స్వంత ఆస్తుల్ని స్వాధీనం చేసుకొనుట మొదలైన కర్తవ్యాలు పూర్తిచేయటం ఏమైపోయింది?

ప్రతి విప్లవంయొక్క ప్రాథమిక సమస్య వ్యూహాత్మక వివాదం యొక్క ప్రధాన విషయమైనప్పుడు అంటే ఒక వర్గంనుండి మరొక వర్గానికి అధికారం మారటమైనప్పుడు ఇది మరింత స్పష్టం కావడంలేదా? బూర్జువా విప్లవాన్ని పూర్తిచేసే సమస్యతో, బూర్జువావర్గాన్ని కూలద్రోసి కార్మికవర్గ నియంతృత్వ అధికారాన్ని స్థాపించే సమస్యతో జోడించరాదని స్పష్టం కావడంలేదా?

కార్మికవర్గ నియంతృత్వం సాధించిన ఘనమైన విజయాల్లో బూర్జువా విప్లవాన్ని పూర్తిచేసి మధ్యయుగపునాటి చెత్తనంతనీ తుడిచివేయడం ఒక ముఖ్యమైన విజయం. గ్రామీణ ప్రాంతానికి అత్యంత ప్రాముఖ్యమైన విషయమిది గత శతాబ్దానికి చెందినరెండవ అర్థభాగంలో మార్క్సు మహాశయుడు చెప్పినట్లు కార్మికవర్గ విప్లవంలో రైతాంగయుద్ధాలను జోడించకపోయినట్లయితే ఈ విజయాలు వచ్చివుండేవి కావు. రైతాంగమైత్రి లేకుండా కార్మికవర్గ విప్లవం సంఘటితమై వుండేదేకాదు

అంతేకాదు, దిగువ ఉదహరించే మరొక ముఖ్యమైన అంశాన్ని కూడా

దృష్టిలో పెట్టుకోవాలి ఒకేదెబ్బతో బూర్జువా విప్లవం పరిపూర్తి కాదు. నిజానికి నీ ఉత్తరంలో ఉదహరించినట్లు 1918 సంవత్సరానికి మాత్రమే బూర్జువా విప్లవం పరిపూర్తి, పరిమితం కాలేదు 1919, 1919-20 సంవత్సరాల కాలానికి కూడా విస్తరించింది (1919లో వోల్గా-యూరల్ ప్రాంతాలకు, 1919-1920 లో యుక్రెయిన్ ప్రాంతానికి) నేను విప్లవ ప్రతిఘాతక కోల్‌చక్, డెనికిన్‌ల దాడుల్ని గురించి ఉదహరిస్తున్నాను. భూస్వాములయొక్క అధికారం మరల రైతాంగాన్ని అణచిపెట్టే ప్రమాదం ఏర్పడిన పరిస్థితి అది. బూర్జువా విప్లవాన్ని పూర్తిచేసి, విప్లవ ఫలితాన్ని అనుభవించేందుకు సోవియట్ అధికారాన్ని మొత్తం రైతాంగం అంతా కాపాడుకోవాల్సిన సమయమది ఇలాంటి చిక్కులు, వైవిధ్యాలతో కూడిన, జీవితసత్యాలతో కూడిన ఘటనలన్నింటినీ మనసులో పెట్టుకోవాలి. బూర్జువావిప్లవ పరిపూర్తికీ, కార్మిక నియంతృత్వ సోషలిస్టు కర్తవ్యాలకూవున్న చిత్రమైన పరస్పరసంబంధాన్ని అర్థంచేసుకోవాలి అప్పుడే నీవు నీ ఉత్తరంలో ఉదహరించిన లెనిన్ కొటేషన్ను యొక్క సారాన్ని సరిగ్గా అర్థం చేసుకోవడానికిగాని, పార్టీయొక్క నినాదాన్ని అమలు జరపడంలోగల విశిష్టతనుగాని అవగాహన చేసుకోగలవు.

పై చెప్పబడిన బూర్జువా విప్లవ పరిపూర్తికీ, కార్మిక నియంతృత్వ సోషలిస్టు కర్తవ్యాలకూవున్న సమ్మేళనం విప్లవంయొక్క రెండవదశలో పార్టీ యిచ్చిన నినాదం తప్పని రుజువుచేస్తుందా? యీ నినాదానికీ, విప్లవంయొక్క మొదటిదశలో యిచ్చిన నినాదానికీ తేడాలేదని అర్థమా? కాదు అలా కానేరదు అందుకు విరుద్ధంగా యీ సమ్మేళనం విప్లవం యొక్క రెండవదశలో పార్టీయిచ్చిన నినాదం సరియైనదని మాత్రమే నిరూపిస్తుంది పట్టణ, గ్రామీణప్రాంతాల్లోని పెట్టుబడిదారీ బూర్జువావర్గానికి వ్యతిరేకంగా కార్మికవర్గం అధికారం కొరకు పేదరైతాంగంతో మైత్రి అన్న నినాదం సరియైనది. ఎందుచేత? బూర్జువా విప్లవాన్ని పూర్తిచేయడానికే అక్టోబరులో ముమ్మందు బూర్జువావర్గాన్ని కూలద్రోయాల్సి వచ్చింది కార్మికవర్గ అధికారాన్ని నెలకొల్పాల్సిన అవసరంఏర్పడింది ఎందుకంటే అలాంటి అధికారమే బూర్జువా విప్లవాన్ని పూర్తిచేసే శక్తికలిగినట్టిది. అక్టోబరులో అట్టి కార్మికవర్గ అధికారాన్ని స్థాపించాలంటే అందుకవసరమైన తగినట్టి రాజకీయ సైన్యాన్ని తయారుచేసి నిర్మించాలి. అలాంటి రాజకీయ సైన్యమే బూర్జువా అధికారాన్ని కూలద్రోసి కార్మికవర్గాన్ని స్థాపించగలుగుతుంది. అలాంటి రాజకీయ సైన్యం ఒకేఒక నినాదంక్రింద తర్ఫీదు చేయబడి నిర్మించబడుతుంది. ఆ నినాదమే "బూర్జువా వర్గానికి వ్యతిరేకంగా కార్మిక వర్గ నియంతృత్వాధికారంకొరకు కార్మికవర్గం పేద రైతాంగంతో నెరపాల్సిన మైత్రి నినాదం

అలాంటి వ్యూహాత్మక నినాదం లేకుండా 1917 ఏప్రిల్, 1917 అక్టోబరుల మధ్య అందుకవసరమైన రాజకీయ సైన్యాన్ని నిర్మించగల్గే వాళ్ళం కాదు. అక్టోబరు విప్లవంలో విజయం సాధించగల్గి వుండేవాళ్ళం కాదు బూర్జువా వర్గ అధికారాన్ని కూలద్రోయగల్గివుండేవాళ్ళంకాదు ఫలితంగా బూర్జువా విప్లవాన్ని పూర్తిచేయగలిగి వుండేవాళ్ళమే కాదు.

అందుచేతనే బూర్జువా విప్లవ పరిపూర్తిని విప్లవం యొక్క రెండవదశకు సంబంధించిన కార్మికవర్గం అధికారాన్ని చేపట్టే కర్తవ్యాన్ని కృతనిశ్చయంతో సాగించాలన్న నినాదంతో పోటీ పెట్టి చూడకూడదు

ఈ 'వైరుధ్యాలనన్నింటినీ' పరిష్కరించడానికి ఒకే మార్గమున్నది విప్లవం యొక్క మొదటి దశకు సంబంధించిన వ్యూహాత్మక నినాదానికీ (బూర్జువా ప్రజాస్వామిక విప్లవం), రెండవదశకు సంబంధించిన వ్యూహాత్మక నినాదానికీ (కార్మికవర్గ విప్లవం) వున్న తేడాను గుర్తించాలి అలాగేబూర్జువా ప్రజాస్వామిక విప్లవదశలో మనం మొత్తం రైతాంగాన్ని కలుపుకునడిచామనీ, రెండవదశలో పేద రైతాంగాన్ని కలుపుకొని పెట్టుబడిదారీ అధికారానికి వ్యతిరేకంగా కార్మికవర్గ విప్లవాన్ని నడిపామనీ గుర్తించాలి

విప్లవంయొక్క రెండు దశలకు సంబంధించిన వర్గశక్తులయొక్క పరిశీలనా దృష్టి మనల్ని యీ వాస్తవాన్ని గుర్తించేలా చేస్తుంది ఇది గ్రహించకపోతే 1917 ఫిబ్రవరి విప్లవదశలో మనమిచ్చిన కార్మిక - కర్షక నియంతృత్వ నినాదంలో వున్న లోతును గూర్చిగాని, 1917 ఫిబ్రవరి తర్వాత మనం యిచ్చిన కార్మికవర్గము- పేద రైతాంగంతో కలిసి సోషలిస్టు నియంతృత్వ నినాదంలోని సారాన్నిగాని విశదీకరించి చెప్పలేము

1917 - మార్చి, ఏప్రిల్ నెలల్లో ఒకనినాదం స్థానంలో మరో నినాదాన్ని మార్చి యిచ్చిన విషయాన్ని నీ ఉత్తరంలో వెలిబుచ్చిన అవగాహన ప్రకారం వివరించడం సాధ్యంకాదన్న సంగతి నీవు అంగీకరిస్తావనుకుంటాను

ఈ రెండు వ్యూహాత్మక నినాదాలలో వున్న ప్రాథమికమైన భేదాను లెనిన్ మహనీయుడు తాను రచించిన "ప్రజాస్వామిక విప్లవంలో సోషల్‌డెమోక్రాట్ల రెండు ఎత్తుగడలు" అన్న గ్రంథంలో వివరించారు బూర్జువా ప్రజాస్వామిక విప్లవం కోసం పార్టీ యిచ్చిన నినాదాన్ని ఆయన తన గ్రంధంలో యీ క్రింది విధంగా సూత్రీకరించాడు

నిరంకుశత్వం యొక్క ప్రతిఘటనను బలవంతంగా అణచిపెట్టి ఉంచడానికి, బూర్జువావర్గంయొక్క అస్థిరత్వాన్ని అరికట్టడానికి కార్మికవర్గం రైతాంగమంతటితోను మైత్రి కలిపి ప్రజాస్వామిక విప్లవాన్ని పరిపూర్తి చేయడానికి పూనుకోవాలి

మరొక విధంగా చెప్పాలంటే – ప్రజాస్వామిక విప్లవం కొరకు బూర్జువా వర్గాన్ని తటస్థంచేసి, నిరంకుశత్వానికి వ్యతిరేకంగా రైతాంగం మొత్తాన్ని కలుపుకోవాలి.

సోషలిస్టు విప్లవంకోసం సంసిద్ధమవుతున్న సమయంలో పార్టీయొక్క విధానాన్ని అదే రచనలో కామ్రేడ్ లెనిన్ యీ క్రిందివిధంగా సూత్రీకరించాడు

‘బూర్జువా వర్గంయొక్క ప్రతిఘటనను దౌర్జన్యంతో అణచివేసి సోషలిస్టు విప్లవాన్ని జయప్రదం చేయాలంటే కార్మికవర్గం- రైతాంగంయొక్క, పెట్టీ బూర్జువా వర్గంయొక్క ఊగిసలాటను అరికట్టి ప్రజాసామాన్యంలోని అర్ధశ్రామిక శక్తినంతటినీ తనతోపాటు కలుపుకువెళ్ళాలి.’

మరోమాటలో చెప్పాలంటే సోషలిస్టు విప్లవం కొరకు - బూర్జువావర్గానికి వ్యతిరేకంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పెట్టీబూర్జువా వర్గాన్ని తటస్థం చేయాలి. పేద రైతాంగాన్ని, సాధారణ జనాభాలో అర్ధశ్రామికవర్గాన్ని కలుపుకువెళ్ళాలి

1905 లో లెనిన్ పై విధంగా చెప్పారు.

1917 ఏప్రిల్‌లో ఆనాటి రాజకీయ పరిస్థితిని అంచనా వేస్తూ కామ్రేడ్ లెనిన్ కార్మిక కర్షక విప్లవ నియంతృత్వమూ- వాస్తవంగా బూర్జువావర్గం చేతిలో వున్న అధికారమూ పెనవేసుకొని వున్న నిర్దిష్ట పరిస్థితిని వివరిస్తూ తన ఏప్రిల్ థీసిస్‌లో యిలా చెప్పాడు :

“రష్యాలోని ప్రస్తుత పరిస్థితి యొక్క ప్రత్యేక లక్షణమేమంటే- విప్లవంయొక్క మొదటి దశనుండి రెండవ దశకు మారుతున్న సమయంలో కార్మిక వర్గంయొక్క నిర్మాణము, చైతన్యము తగినస్థాయిలో లేనందువల్ల అధికారం బూర్జువావర్గం చేతుల్లో పడింది. ఆ విధంగా కార్మికవర్గము- పేదరైతాంగం చేతుల్లోకి రావలసిన అధికారం బూర్జువావర్గం చేత జిక్కింది.

1917 ఆగస్టు చివరి భాగంలో విప్లవానికి ప్రయత్నాలు మంచి ఉధృత స్థాయిలో సాగుతున్న సమయంలో ‘రైతులు-కార్మికులు’ అను శీర్షికతో వెలువడిన వ్యాసంలో కామ్రేడ్ లెనిన్ యీ విధంగా వ్రాశాడు:

“కార్మికవర్గము - రైతాంగమూ మాత్రమే రాచరికాన్ని కూలద్రోయ గలదు. ఆ నాటికి (1905 రోజుల్లో) మన వర్గ విధానాన్ననుసరించి మన మిచ్చిన ప్రాథమిక నిర్వచనమది. ఆ నిర్వచనం సరి అయినదే 1917 ఫిబ్రవరి, మార్చి నెలలు అది సరైనదేనని రుజువుచేశాయి. పేదరైతాంగానికి నాయకత్వం వహించి

నడుపుతున్న కార్మికవర్గం మాత్రమే (పేద రైతాంగమంటే మన కార్యక్రమంలో చెప్పినట్లు అర్ధ శ్రామికులు) యుద్ధాన్ని అంతంచేసి ప్రజాస్వామిక శాంతిని నెలకొల్పు తుంది. యుద్ధగాయాల నన్నిటినీ మాన్పుతుంది. సోషలిజంవైపుకు పురోగమిస్తుంది. ఈ కర్తవ్యాలు పూర్తిగావటం అత్యంత అవసరమైనదీ, వెంటనే జరగవలసిందీను. ఇదీ మన ప్రస్తుత వర్గవిధానము"

దీని అర్థం మనకిపుడు కార్మికవర్గము - పేద రైతాంగంయొక్క నియంతృత్వం ఏర్పడిందనికాదు అది ఎంతమాత్రంకాదు. కార్మికవర్గము - పేద రైతాంగం యొక్క నియంతృత్వం అన్న నినాదంతో మనం అక్టోబరు విప్లవంవైపుకు నడిచాము. అక్టోబరు నెలలో దానినమలు జరుపుటకు పూనుకున్నాము అతివాద సోషలిస్టు రివల్యూషనరీలతో కలిసి మనం ఆ నియంతృత్వంలో భాగస్వాములమయ్యాం. అదివరకే బోల్షివిక్కులమైన మనకు సోవియట్‌లలో మెజారిటీ లభించివుంది. అయితే యీ సోషలిస్టు రివల్యూషనరీలు విప్లవ ప్రతిఘాతకులతో చేరిపోవడంతో నామకఃకార్మిక-పేద రైతాంగం నియంతృత్వం అస్తిత్వంలో లేకుండాపోయింది సోషలిస్టు రివల్యూషనరీలు యీ విధంగా ద్రోహం చేయడంతో నాయకత్వం సంపూర్ణంగా మన పార్టీ చేతుల్లోకి వచ్చింది అధికారాన్ని మరొక పార్టీతో పంచుకోడానికి వీలులేనట్టి అవకాశం లేనట్టి ఒకే ఒక నాయకత్వం చేతుల్లోకి - మన పార్టీ నాయకత్వం చేతుల్లోకి వచ్చింది. దీనినే మనం కార్మికవర్గ నియంతృత్వమని పిలుస్తాము.

చిట్టచివరకు మనం సాగించిన విప్లవ పోరాట క్రమాన్ని సమీక్షిస్తూ 1918 నవంబరు నెలలో కామ్రేడ్ లెనిన్ యీ క్రిందివిధంగా వ్రాశాడు

'అవుము-రైతాంగం మొత్తాన్ని మనతోపాటు కలుపుకు వెళ్ళినంతవరకు ఆ విప్లవం బూర్జువా విప్లవమే. దీనిని మనం ఎంత స్పష్టంగా గుర్తించాలో అంత స్పష్టంగానూ గుర్తించాము 1905 నుండీ వందలాది, వేలాదిసార్లు యీ విషయాన్ని మనం చెప్తూ వచ్చాము. మనం ఎన్నడూ అవసరమైన యీ దశను కప్పదాటు వేయాలని చూడలేదు. ఈ దశను డిక్రీలద్వారా రద్దుచేయ వీలువడదనీ, అది ఒక చారిత్రక క్రమమనీ స్పష్టంచేశాము .... కాని 1917లో ఏప్రిల్ నెల *ప్రారంభం* నుండి - అక్టోబరు విప్లవానికి చాలా ముందురోజుల్లో మనం యింకా అధికారాన్ని చేబట్టక ముందు ప్రజలందరి ముందూ బహిరంగంగా యిలా ప్రకటించాము. విప్లవం యిప్పుడు యీ దశవద్దనే ఆగిపోదు. ఎందుచేతనంటే దేశం పురోగమించింది. పెట్టుబడిదారీ విధానం పురోగమించింది. విధ్వంసం, వినాశం అంతూ, దరీ లేనిస్థాయికి చేరుకున్నాయి. ఎవరికిష్టమున్నా లేకపోయినా ఈ పరిస్థితులన్నీ సోషలిజం

వైపుకు పురోగమించాలని హెచ్చరిస్తున్నాయి ఎందుచేతనంటే దేశాన్ని రక్షించాలన్నా, యుద్ధ బీభత్సానికి గురియై దారుణమైన అగచాట్లకు గురియైన పీడిత ప్రజల్ని యీ బాధలనుండి విముక్తి చేయాలన్నా సోషలిజం వైపుకు పురోగమించడంకన్నా మరో ప్రత్యామ్నాయంలేదు. పరిస్థితులు మనం చెప్పావచ్చినరీతిగానే తయారైనాయి. మన వాదన సరియైనదేనని విప్లవ పోరాట క్రమమే నిర్ధారణ చేసింది మొదట్లో రాచరికానికీ, భూస్వాములకు, మధ్య యుగాల ఆధిపత్యానికి వ్యతిరేకంగా రైతాంగం మొత్తాన్ని కలుపుకొని - అంతవరకు విప్లవం బూర్జువా ప్రజాస్వామిక విప్లవమే.

అటుతర్వాత పేద రైతాంగాన్ని, అర్థశ్రామికుల్ని, దోపిడీ చేయబడే వారందరినీ కలుపుకొని పెట్టుబడిదారీ విధానానికి వ్యతిరేకంగా గ్రామీణ ధనికులు, కులక్కులు, లాభాపేక్ష పరులతోసహా పెట్టుబడిదారీ విధానానికి వ్యతిరేకంగా సాగిన విప్లవం అది సోషలిస్టు విప్లవమే'.

బూర్జువా ప్రజాస్వామిక విప్లవానికి తయారయ్యేదశలో ఇవ్వబడిన మొదటి వ్యూహాత్మక నినాదానికీ, అక్టోబరు విప్లవానికి తయారయ్యేదశలో ఇవ్వబడిన రెండవ వ్యూహాత్మక నినాదానికీ మధ్యగల తేడాను లెనిన్ పదే-దే నొక్కి-చెప్పినట్లు మీరు చూస్తారు. 'నిరంకుశ పాలనలకు వ్యతిరేకంగా మొత్తం రైతాంగంతో కలిసి' అన్నది మొదటి నినాదం; 'బూర్జువా వర్గానికి వ్యతిరేకంగా పేద రైతాంగంతో కలిసి' అన్నది రెండవ నినాదం.

బూర్జువా విప్లవాన్ని పూర్తిచేసే కర్తవ్యం అక్టోబరు విప్లవం తర్వాత ఒక మొత్తం దశకంతా వ్యాపించివుంది బూర్జువా విప్లవాన్ని పూర్తిచేయడంలో 'మొత్తం' రైతాంగం మనయెడ సానుభూతిని కల్గివుండక తప్పలేదు. అయితే దాని పేద రైతాంగంతో కలసి మనం అక్టోబరు విప్లవానికి సాగిపోయామనీ, అక్టోబరు విప్లవంలో విజయం సాధించామనీ, రైతులే అయిన కులక్కుల ప్రతిఘటనను వ్యతిరేకిస్తూ, మధ్యతరగతి రైతులు ఊగిసలాడుతూ వగాను పేద రైతాంగంతో కలసి మనం బూర్జువా అధికారాన్ని కూలద్రోశామనీ, బూర్జువా విప్లవాన్ని పూర్తిచేయడంలో ఒకకర్తవ్యమైన శ్రామికవర్గ నియంతృత్వాన్ని స్థాపించామని నేనుఇదివరలో చెప్పిన మూలసిద్ధాంతాన్ని ఏ విధంగానూ కాదనలేదు.

ఇది స్పష్టమైనదనుకొంటాను.

3. నీ ఉత్తరంలో నీవింకా ఇట్లా వ్రాశావు.

"మధ్యతరగతి రైతాంగాన్ని తటస్థం చేసుకొంటూ గ్రామీణ పేదలతో కలిసి అన్న నినాదంతో మనం అక్టోబరుకు జేరాము" అన్న విషయం నిజమేనా? కాదు ఇది నిజంకాదు ఇందుకు కారణాలు పైనే చెప్పాను. అంతేకాదు, ఈ నినాదం "రైతాంగంలో వర్గవిభజన పరిపక్వమైన తర్వాతనే" (లెనిన్) అనగా 1918 వేసవి, శరదృతువులలో మాత్రమే ఉద్భవించగలదు అన్న లెనిన్ సూక్తులనుబట్టికూడా స్పష్టమవుతోంది."

ఈ ఉదాహరణలనుబట్టి ఏమిఅర్థమౌతుంది? మధ్య తరగతి రైతును తటస్థం చేసుకోవాలని అక్టోబరు విప్లవానికి సన్నద్ధమయ్యే కాలంలోనూ, అక్టోబరు విప్లవకాలంలోనూ పార్టీ అవలంబించిందిగాని అక్టోబరు తర్వాత కాదు ముఖ్యంగా 1918 తర్వాత కాదు, పేదరైతుల కమిటీల ఏర్పాటు తర్వాత కాదు అని. ఈ అవగాహన పూర్తిగా తప్పు

వాస్తవం అందుకు పూర్తిగా విరుద్ధం పేదరైతుల కమిటీల ఏర్పాటు తర్వాతనే- 1918 తర్వాతనే- మధ్యతరగతి రైతులను తటస్థం చేసుకొనే పాలసీ అంతమైందేగాని వాటితో అది ప్రారంభంకాలేదు. మధ్యతరగతి రైతును తటస్థం చేసుకొనే పాలసీ 1918 తర్వాత మన వాస్తవ కార్యాచరణలో రద్దు చేయబడిందిగాని ప్రారంభించబడలేదు 1918 తర్వాత, 1919 మార్చిలో మన పార్టీ 8 వ మహాసభను ప్రారంభిస్తూ లెనిన్ ఇట్లా చెప్పాడు

"వెనుకటి కాలంలో సోషలిజానికి ఉత్తమ ప్రతినిధులుగా వున్నవారు, ఇంకా విప్లవంలో నమ్మకం కలిగివుండి సిద్ధాంతరీత్యా, తాత్వికచింతనరీత్యా దానికింకా కృషిజేస్తున్నవారు రైతాంగాన్ని తటస్థం చేసుకోవాలని చెబుతూ వచ్చారు అంటే మధ్యతరగతి రైతాంగం శ్రామికవర్గ విప్లవానికి చురుకుగా సహాయం చేయకపోతేసరి- దానికి అడ్డం తగలకుండా వుండేటట్లు చేయాలని, తటస్థంగా వుండేటట్లు చేయాలని, శత్రువుతో చేరకుండా చూడాలని చెప్పుతూ వచ్చారు. ఈ సమస్యను సిద్ధాంతరీత్యా విడమర్చి చెప్పడం మనకు స్పష్టంగా అర్థమౌతూనే వుంది కాని ఇదిచాలదు (ఉత్తు గీతలు నావి-సం) మనం సోషలిస్టు నిర్మాణదశలో ప్రవేశించాము గ్రామ సీమలలో మనం చేసిన కృషివల్ల, కల్గిన అనుభవాలవల్ల నిగ్గుతేలిన మూలనిబంధనలనూ, సూచనలనూ వాస్తవికదృష్టితో వివరంగా మనం తయారుచేయాలి. మధ్యతరగతి రైతాంగంతో దృఢమైన మైత్రిని సాధించడానికి దారిచూపేటటువంటి మూలనిబంధనలు, సూచనలు వుండాలి."

నీ ఉత్తరంలో నీవు చెప్పే దానికిది పూర్తిగా వ్యతిరేకమైనదని నీవు గ్రహించగలవు. తటస్థం చేసుకునే పాలసీయొక్క అంశాన్ని నీవు ప్రారంభంగా భావించి పార్టీ వాస్తవ ఆచరణలను తల్లక్రిందులు చేస్తున్నావు.

బూర్జువావర్గాన్ని కూలద్రోస్తూవున్నకాలంలో, సోవియట్ ప్రభుత్వం ఇంకా స్థిరపడనికాలంలో మధ్యతరగతిరైతు విప్లవము-విప్లవ ప్రతిఘాతుకుల మధ్య ఊగి గోలిపి గంతులువేస్తూ వచ్చాడు అందుచే ఆ కాలంలో అతనిని తటస్థం చేసుకోవల సిన అవసరం ఏర్పడింది బూర్జువావర్గం 'పూర్తిగా'కూలద్రోయబడిందనీ, సోవియట్ ప్రభుత్వం స్థిరపడిందనీ, కులక్కుల ప్రతిఘటన ఓడించబడుతోందని,అంతర్యుద్ధంలో, పోరాటరంగాలలో రెడ్ ఆర్మీ విజయాలు సాధించుతోందనీ అతనికి నమ్మకం కల్గి నప్పుడు మధ్యతరగతి రైతు మనవైపు మొగ్గనారంభించాడు సరిగ్గా ఈ మూలమలుపు జేరిన తర్వాతనే పేదరైతులపై ఆధారపడి,మధ్యతరగతి రైతులతో దృఢమైన మైత్రిని నిర్మించి సోషలిస్టు నిర్మాణానికై సాగిపోవాలి అన్న పార్టీ మూడవ వ్యూహాత్మక నినా దాన్ని లెనిన్ పార్టీయొక్క 8వ మహాసభలో ఇవ్వటం సాధ్యపడింది

అందరికీ తెలిసిన ఈ విషయాన్ని నీవు ఎట్లా మర్చిపోగల్గావు ?

శ్రామిక విప్లవాలు కరిగిపోతున్న పరివర్తన కాలంలోనూ, ఈ విప్లవం విజయం పొందినతర్వాత తొలిదినాలలోనూ మధ్యతరగతి రైతును తటస్థం చేసుకొనే పాలసీ నవలంబించడం తప్పు అనీ, అసంగతమనీ, ఆ విధానం అనంగీకారమనీ కూడా నీ ఉత్తరంవల్ల తేలుతున్నది ఇది పూర్తిగా తప్పు. వాస్తవం ఇందుకు పూర్తిగా విరుద్ధం. బూర్జువా ప్రభుత్వం కూలద్రోయబడుతూవున్న కాలంలోనే, శ్రామికవర్గ ప్రభుత్వం ఇంకా స్థిరపడకముందు, సరిగ్గా ఇటువంటి సమయంలోనే మధ్యతరగతి రైతు ఊగిసలాడుతూ అందరికంటే ఎక్కువగా ప్రతిఘటిస్తూ వుంటాడు సరిగ్గా ఇటువంటి కాలంలోనే పేద రైతుతో మైత్రి నెరపి మధ్యతరగతి రైతును తటస్థం చేసుకోవలసిన అవసరం వున్నది.

రైతాంగ సమస్య మన దేశానికేగాక 'అక్టోబరు విప్లవానికి పూర్వం రష్యాలో వున్నటువంటి ఆర్థిక వ్యవస్థవంటి వ్యవస్థను దాదాపుగా కల్గివున్నటువంటి' ఇతర దేశాలన్నింటికీ కూడా చాలా ముఖ్యం అని చెప్పుతూనే తప్పులనింకా కొనసాగి స్తున్నావు నీ స్టేటుమెంటులోని రెండవభాగం సరైనదే అయితే కొమింటర్న్ యొక్క రెండవ మహాసభలో వ్యవసాయిక సమస్యపై తను ప్రవేశపెట్టిన సిద్ధాంత

వ్యాసంలో శ్రామికవర్గం అధికారాన్ని స్వీకరిస్తూవున్న తరుణంలో శ్రామికవర్గ పార్టీలు మధ్యతరగతి రైతు యెడల ఎటువంటి వైఖరిని తీసుకోవాలో లెనిన్ ఇట్లా చెప్పాడు: "పేదరైతులంటే-ఇంకా సరిగ్గా చెప్పాలంటే గ్రామీణ ప్రాంతాలలో కష్టజీవి, పీడిత ప్రజాబాహుళ్యం అంటే వ్యవసాయ కార్మికులు అర్ధ శ్రామికులు" ప్రభుత్వం కేటాయించిన భూములను సాగుచేసేవారు, చిన్నరైతులతో కూడిన ఒక ప్రత్యేక గ్రూపు" అని వివరించిన పిమ్మట గ్రామసీమలలో మరొక ప్రత్యేక గ్రూపుగావుండే మధ్య తరగతి రైతాంగాన్ని గూర్చి ప్రస్తావిస్తూ లెనిన్ ఇట్లా చెప్పాడు

"మధ్యతరగతి రైతులంటే ఆర్థికరీత్యా ఎవరు ? సొంత భూములుగాని, కవులు భూములుగాని కలిగి పెట్టుబడిదారీ వ్యవస్థలో జనరల్‌గా వ్యవసాయం వల్ల వారి కుటుంబాలకు సరిపడే ఆదాయమేగాకుండా అదనంగా కొంత మిగిలి, బాగా పండిన సంవత్సరాలలో దానిని పెట్టుబడిగా మార్చుటకు అవకాశం కలిగి, తరచుగా (ఉదాహరణకు రెండు మూడు కమతాలలో ఒకటి) వ్యవసాయ కూలీలను పెట్టుకొని వ్యవసాయంచేసే చిన్న వ్యవసాయదారులు.. కనీసం తక్షణభవిష్యత్తులో శ్రామికవర్గ నియంతృత్వంయొక్క తొలిదశలో ఈ తరగతిని తమవైపుకు తిప్పుకొనటము కర్తవ్యంగా విప్లవ శ్రామికవర్గం పెట్టుకొనజాలదు దీనిని తటస్థం చేసుకొనే- అనగా శ్రామికవర్గానికి, బూర్జువావర్గానికిమధ్య జరిగే పోరాటంలో దానిని తటస్థంచేసుకొనే కర్తవ్యానికి మాత్రమే అది కట్టుబడివుండాలి

ఇదంతా చెప్పిన తర్వాత మధ్యతరగతి రైతులను తటస్థం చేసుకొనే పాలసీ అవసరం మనదేశంలో 1918 వేసవి, శరదృతువులలో 'మాత్రమే' 'ఉదయించిం' అని చెప్పటం అంటే సోవియట్ ప్రభుత్వాధికారాన్ని, శ్రామికవర్గ ప్రభుత్వాన్ని స్థిరపర్చటంలో నిర్ణయాత్మకమైన విషయాలు సాధించిన తర్వాతనే 'ఉదయించింది' అని చెప్పటం ఎట్లా సాధ్యపడుతుంది ?

కాబట్టి సోషలిస్టు విప్లవానికి సాగిపోయే పరివర్తన కాలంలో శ్రామికవర్గ ప్రభుత్వాధికారాన్ని స్థిరపర్చేకాలంలో శ్రామకవర్గ పార్టీలు యిచ్చే వ్యూహాత్మక నినాదం, ఆదేవిధంగా మధ్యతరగతి రైతును తటస్థం చేసుకొనే సమస్య నీవు వూహించినంత సులభంకాదని నీవు గ్రహించాలి

4 పైన చెప్పిన దానినంతటినీ బట్టి ఒకటి స్పష్టమై వుంటుంది విప్లవం యొక్క రెండవ ఘట్టంలో పార్టీ యిచ్చిన మూల నినాదంతో లెనిన్ గ్రంధాలనుండి నీవు యిచ్చిన ఉదాహరణలను కలగాపులం చేసి గంద్రగోళ పరచరాదు. ఎందువల్ల

సంచే, ఉదాహరణలు (1) పార్టీ అక్టోబరు విప్లవానికి ముందు యిచ్చిన మూల నినాదాల్ని గూర్చిగాక అక్టోబరు విప్లవం తర్వాత బూర్జువా విప్లవాన్ని పూర్తిగావించే విషయాలకు సంబంధించినవి. (2) ఈ నినాదాల్ని కాదనటం గాక, దానిని పూర్తిగా సత్యమని రుజువుచేస్తున్నవి.

నేను యిదివరకే పైన చెప్పాను, మళ్ళీ చెపుతున్నాను. అధికారానికి సంబంధించిన సమస్యే ప్రధాన సమస్యగావున్న విప్లవపు రెండవఘట్టంలో శ్రామిక వర్గం అధికారాన్ని గుంజుకొనక ముందు పార్టీచే యివ్వబడిన మూలనినాదాన్ని శ్రామికవర్గం అధికారాన్ని స్వీకరించిన తర్వాత సాధింపబడిన బూర్జువా విప్లవాన్ని పూర్తిచేసే కర్తవ్యంతో పోటీ పెట్టరాదు

5. 1927 మార్చి 12వ 'ప్రావ్దా'లో ప్రకటింపబడిన "మనదేశంలో బూర్జువా విప్లవం" అన్న కామ్రేడ్ మాలటోవ్ వ్యాసం నీ వుత్తరాన్ని నాకు వ్రాసి, వివరణ కోరటానికి 'ప్రేరేపించింది' అని అన్నావు. నీవు వ్యాసాలను ఎట్లా చదువుతావో నాకు తెలియదు నేనూ కామ్రేడ్ మాలటోవ్ వ్యాసాన్ని చదివాను మనపార్టీ 14వ మహాసభకు నేను సమర్పించిన నివేదికలో రైతాంగాన్ని గూర్చిన మనపార్టీ నినాదాన్ని గూర్చి నేను ఏమి చెప్పానో దానికి కామ్రేడ్ మాలటోవ్ వ్యాసం ఏవిధంగానూ భిన్నంగాలేదు.

కామ్రేడ్ మాలటోవ్ తన వ్యాసంలో అక్టోబరు తర్వాత బూర్జువా విప్లవాన్ని పూర్తిచేయటం మూలకంగా పార్టీమొత్తం రైతాంగంయొక్క సానుభూతిని పొందిందని చెప్పాడేగాని అక్టోబరు కాలంలో పార్టీ యిచ్చిన మూలవిధానాన్ని గురించి మాట్లాడలేదు పేదరైతాంగంతోకలసి, మధ్యతరగతి రైతాంగాన్ని తటస్థంచేసుకొని, పట్టణ, గ్రామీణ బూర్జువావర్గానికి వ్యతిరేకంగా పోరాడి మనం బూర్జువా ప్రభుత్వాన్ని కూలద్రోశామనీ శ్రామికవర్గ నియంతృత్వాన్ని ఏర్పరిచామనీ, ఇది చేయకుండా మనం బూర్జువా విప్లవాన్ని పూర్తిచేయగల్గి వుండేవారం కాదనీ అన్న మూలసిద్ధాంత ప్రతిపాదనలోని సత్యాన్ని ఇది బలపరుస్తున్నదేగాని ఏ విధంగానూ కాదనటంలేదు

# మీరు తప్పక చదవవలసిన గ్రంథాలు

| | | |
|---|---|---|
| 1. | భారత కమ్యూనిస్టుపార్టీ (మార్క్సిస్టు) కార్యక్రమము, నిబంధనావళి, ఎత్తుగడల పంథా | రు. 3-50 |
| 2. | 11 వ మహాసభ రాజకీయ తీర్మానం | 2-00 |
| 3. | 10 వ మహాసభ రాజకీయ తీర్మానం | 1-00 |
| 4. | భారత కార్మికోద్యమ చరిత్ర | 15-00 |
| 5. | భారత కమ్యూనిస్టుపార్టీ పుట్టుక | 5-00 |
| 6. | యుద్ధం అనివార్యం కాదు | 4-00 |
| 7. | లెనినిజం - పునాదులు | 4-00 |
| 8. | ఆంధ్రప్రదేశములో సమగ్ర నీటిపథకం | 3-00 |
| 9. | భారత జాతీయోద్యమము - చరిత్రలో కొన్ని పుటలు | 3-50 |
| 10. | గ్రామ పేదలు - భూ పంపకం | 2-00 |
| 11. | భూ సంస్కరణలు | 0-10 |
| 12. | ఆంధ్ర కౌలుదారి బిల్లు పరిశీలన - సూచనలు | 0-10 |
| 13. | మార్క్స్ జీవితం - ఒక రేఖా చిత్రణ | 0-75 |
| 14. | నిరుద్యోగ సమస్య నిజస్వరూపం | 0-75 |
| 15. | వ్యవసాయ రంగంలో పార్టీ కర్తవ్యాలు | 1-50 |

ఇతర అభ్యుదయ సాహిత్యం కొరకు మాకు వ్రాయండి

ముందుగా పుస్తకముల విలువ మొత్తాన్ని పంపినవారికి

పోస్టల్ ఖర్చులు వి. పి. పి. పెట్టి పంపగలము.

ప్రతులకు

ప్రజాశక్తి బుక్ హౌస్

కారల్ మార్క్స్ రోడ్డు, విజయవాడ - 520 002